శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్ష, అంబేద్కర్ భవనంలో మూడు పర్యాయాలు 31–5–95న, 3–7–95న, 28–7–95న షార్ట్ సర్యూట్ ద్వారా అగ్ని ప్రమాదం జరిగింది· పరీక్షలకి సంబంధించి ఎ·పి·ఎలక్ట్రానిక్స్ డెవలప్‌మెంట్ కోర్పొరేషన్ ద్వారా మాత్రమే ఈ పరికరాలు కొనుగోలు చేశాము· అందులో 120 టు ఇన్ వన్ టేప్ రికార్డర్లు, 50 ఓవర్‌హెడ్ ప్రొజక్టర్లు, ఎ·పి·ఇ·ల్ మెక్ ద్వారా కొనుగోలు చేయడం జరిగింది· 20 లీటర్ల కెపాసిటీ కల ప్రెజర్ కుక్కర్స్ టి·టి·కె· ప్రజర్ కుక్కర్స్ సంస్థ ద్వారా కొనుగోలు చేయడం జరిగింది· 20 లీటర్ల కెపాసిటీ కల కుక్కర్స్‌ని ఈ ఒక్క సంస్థ మాత్రమే తయారుచేస్తుందని మనవి చేస్తున్నాను· స్కెంటిఫిక్ ఇక్విప్‌మెంట్ విషయంలో ఒక పరీక్షింగ్ కమిటీ ఉంది· అందులో డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్, డైరెక్టర్ ఎస్·సి·ఇ·ఆర్·టి· హైదరాబాద్ కలెక్టర్, పబ్లిక్ రిప్రజంటేటివ్‌గా కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్, డెప్యూటీ సెక్రెటరీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వెల్ఫేర్ ఆఫ్ రెసిడెన్షియల్ సొసైటీ స్కూల్స్ వారు ఈ 5 గురితో పరీక్షింగ్ కమిటీ ఏర్పాటు చేశాము· పరీక్షింగ్ కమిటీ నేషన్‌వైడ్‌గా టెండర్స్ ఇన్‌వైట్ చేయడం జరిగింది· 12 సంస్థలు అవి కోట్ చేసిన ధరల ఆధారంగా ల్యాబ్ ఇక్విప్‌మెంట్స్ పరీక్ష్ చేయడం కోసం ఆర్డర్స్ ప్లేస్ చేయడం జరిగింది· ఈ పరీక్షస్ అన్నీ రూల్స్ ప్రకారంగానే చేయడం జరిగింది· ఈ కేసుని 29–7–1995న అప్పటి ఎస్·హెచ్·ఓ· గాంధీనగర్‌కి అప్పజెప్పడం జరిగింది· వారు ఎంక్వైరీ చేసిన తరువాత 10·20 ఉ· 3–1–96వ తేదీన ఈ ఫైర్ యాక్సిడెంట్‌కు సంబంధించి ఎలాంటి క్లూస్ లభ్యం కాలేదని వారు కోర్టుకు సమాచారం తెలియచేయడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను·

శ్రీ గాదె వెంకట రెడ్డి:– స్పీకర్ సర్· ప్లీజ్·····

శ్రీ పి·జనార్దన్‌రెడ్డి :– సర్, ఈ క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయండి·

Mr.Deputy Speaker:- I am postponing this question.

ప్రకాశం జిల్లాలో ముత్యాల పరిశ్రమకు అప్కాబ్ రుణాన్ని మంజూరు చేయుట

75–

*7450– సర్వశ్రీ గాదె వెంకట రెడ్డి; పి·జనార్దన్‌రెడ్డి, ఎం·కోదండరెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, కె·పి·దివాకరరెడ్డి, డి·ఎల్·రవీంద్రా రెడ్డి, కె·రాంభూపాల్ రెడ్డి, (పాణ్యం) డి·నాగేంద్రర్, ఎస్·సాంబయ్య (చిలకలూరిపేట) కి·ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు) సహకార శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) రూ·1·80 లక్షలు మాత్రమే వెలువకల్గిన 5·85 ఎకరాల భూమి అదనపు పూచీపై ప్రకాశం జిల్లాలో ముత్యాల పరిశ్రమకు అప్కాబ్ రూ·3 కోట్లను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు ప్రతిపాదిత పరిశ్రమకు అంత భారీ రుణాన్ని మంజూరు చేయటకుగల కారణములేవి;

(ఇ) ఆ రుణాన్ని మంజూరు చేయుటలో నియమనిబంధనలను పాటించారా?

సహకార శాఖ మంత్రి (డా.మెట్ల సత్యనారాయణరావు) :– (అ) అవునండీ. మెసర్స్ మాస్టర్ పెరల్ లిమిటెడ్‌కు రూ.3.00 కోట్ల మొత్తాన్ని కాలికరుణంగా ఆప్‌కాబ్ మంజూరు చేసింది. ఇంతవరకు అది రూ.98.20 లక్షలను పంపిణీ చేసింది. ప్రమోటర్లు ఏలూరులో ఉన్నట్టి రూ.137.23 లక్షల విలువగల కొబ్బరి తోటలను, కాళీస్థలాన్ని సహాయక పూచీగా సమకూర్చారు. వీటికి అదనంగా ఇద్దరు వ్యక్తులనుండి వ్యక్తిగత పూచీలను తీసుకోవడమయింది.

(ఆ) ఈ ప్రాజెక్టును నాబార్డ్ ముదింపు చేసింది. రూ.2.4 కోట్లవరకు రీ–ఫైనాన్స్ చేయడానికి వారు కూడా అంగీకరించారు. తదనుసారంగా బ్యాంకు ఈ ప్రాజెక్టును కాలిక రుణాన్ని మంజూరుచేసింది.

(ఇ) అవునండి. ఆప్‌కాబ్ నిబంధనావళి ప్రకారం, రుణాలను మంజూరు చేయడానికి డైరెక్టర్లబోర్డుకు అధికారం ఉంటుంది. వడ్డీరేటు, సెక్యూరిటీ, మార్జిను మొదలయిన వాటికి సంబంధించి, రుణం యొక్క నియమ నిబంధనలను నిర్ణయించడానికి కూడి వారు అధికారం కలిగి ఉంటారు. ఈ కేసు విషయంలో బోర్డు 30 శాతాన్ని సహాయక పూచీగా, నిర్ణయించింది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, ఈ పెరల్ ఇండస్ట్రీకి సంబంధించినంత వరకు ఈ రాష్ట్రంలో ఎప్పుడైనా ఎక్కడైనా ఇటువంటి ఇండస్ట్రీకి లోన్ ఇచ్చారా? లేదా? దీనిని శాంక్షన్ చేయడంలో గల పర్పస్ ఏమిటి? ఇంత అమౌంట్ ఎందుకు ఇవ్వవలసి వచ్చింది? ప్రాజెక్టు యొక్క టోటల్ కాస్టు ఎంత? ఎంత డబ్బు డ్రా చేశారు? ఇప్పుడున్న ప్రజెంట్ సిట్యుయేషన్ ఏమిటి? బిల్డింగ్సు ఉన్నాయా, లేదా? దీని విషయం వివరంగా చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ కారణాలన్నీ చెబుతూ 30 శాతం కొలేటరల్ సెక్యూరిటీ అంటున్నారు. ఈ 30 శాతం మొత్తం కాస్టు ఆఫ్‌ది ప్రాజెక్టు మీదనా లోన్ పోర్షన్ వరకు కొలేటరల్ సెక్యూరిటీనా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా.మెట్ల సత్యనారాయణ రావు:– అధ్యక్షా, ఈ ప్రాజెక్టు కొలేటరల్ సెక్యూరిటీ 30 శాతం ఒకసారి, 15 శాతం ఒకసారి, మొత్తం 45 శాతం కొలేటరల్ సెక్యూరిటీ తీసుకోవటం జరిగింది. దాని విలువ రు.137.33 లక్షలు. అలాగే ఆదాయపు పన్ను ఎసెస్‌మెంట్ చేసి చెల్లించి, ఇతర వ్యక్తులు, ఒక్కొక్కరి నుండి రు.50 లక్షల విలువైన సెక్యూరిటీ ఒక కోటి రూపాయలకు తీసుకోవడం జరిగింది. కంపెనీ డైరెక్టర్ల నుంచి వ్యక్తిగత హామీలను తీసుకోవడం జరిగింది. ప్రమోటర్ల మూలధనం రు.157 లక్షలు, మొత్తం ప్రాజెక్టు కాస్టు రు.457 లక్షలు, దీనిలో ప్రమోటర్లు రు.157 లక్షలు పోను, రుణం రు.300 లక్షలు మనం ఇవ్వడం జరిగింది. దీనిలో నాబార్డు వారి రీఫైనాన్సు ద్వారా రు.240 లక్షలు, ఆప్కాబ్ ద్వారా రు.60 లక్షలు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో

ఇటువంటిది మొట్ట మొదటి ప్రాజెక్టు అందుకని, దీని మీద అధ్యయనం చేసి, అన్నీ పరిశీలించిన తరువాత నాబార్డు వారు రేష్నెనాన్ను ఇవ్వడం జరిగింది· వీరి యొక్క ప్రాపర్టీ వివరాలు వారు అడిగారు దాని గురించి కూడా మీ ద్వారా చెప్పడం జరిగింది· ప్రమోటర్లు వినియోగించిన సొమ్ము సుమారు రు·157 లక్షలు అది కూడా సెక్యూరిటీ క్రింద వస్తుంది· ఆ వివరాల ప్రకారం భూమి ఖరీదు రు·21 లక్షలు, భూమిని అభివృద్ధి పరచడంలో రు·7 లక్షల 87 వేలు, ట్యాంకు ఏర్పాటు చేయడానికి రు·53·64 లక్షలు, జనరేటర్లు, ఇతర సివిల్ పనులకు రు·39 లక్షలు, వాహనాల కొనుగోలుకు రు·రెండు లక్షల 60 వేలు, మార్జిన్ మనీ మొత్తం ఏలూరు ఇండియన్ బ్యాంకులా డిపాజిట్ చేసిన సొమ్ము రు·29 లక్షలు, ఇతర ఖర్చులు రు·55 వేలు, సాంకేతిక పరిజ్ఞానం కోసం రు·3·36 లక్షలు మొత్తం కలిసి రు·157 లక్షల చిల్లర ప్రమోటర్లు వినియోగించిన సొమ్ముగా అధికారులు తేసుకోవడం జరిగింది· అది ప్లస్ వారి సెక్యూరిటీ కలిపి మొత్తం ఇస్తున్న లోనుకు 30 శాతం, అదనంగా తీసుకున్న 15 శాతం మొత్తం 45 శాతం కొలేటరల్ సెక్యూరిటీకి సరిపోయిందని అధికారులు నిర్ణయించి ఆ విధంగా ఇవ్వడం జరిగింది· మొట్టమొదట రు·98·20 లక్షలు 8–12–97వ తేదీన ఆప్కాబ్ ఇచ్చింది· వారు ఇచ్చిన రుణం మరియు రు·157 లక్షలు సరిగా ఖర్చు పెట్టారా, లేదా చూసి మరల 17–7–98వ తేదీన రు·65లక్షలు ఇవ్వడం జరిగింది· ఇప్పటి వరకు రు·163 లక్షలు ఇవ్వడం జరిగింది· ఇంకా రు·136 లక్షల 80 వేలు ఇవ్వవలసి ఉందని తెలియచేస్తున్నాను·

శ్రీ ఎన్·నర్సింహారెడ్డి:– కొల్లేటరల్ సెక్యూరిటీ ఎప్పటివరకు తీసుకున్నారు? ప్రాజెక్టు ధనం దుర్వినియోగం అవుతుంది·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– స్పీకర్ సర్·····

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఒక సప్లిమెంటరీ అడగనివ్వండి·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఇచ్చాను సర్· నర్సింహారెడ్డిగారు మీరు ఎందుకు అడుగుతున్నారు? అయినా ఇది సింగిల్ సప్లిమెంటరీ·

శ్రీ ఎన్·నర్సింహారెడ్డి:– ఇది ముఖ్యమైన ది సర్· కొట్టాది రూపాయలు దుర్వినియోగం అయిపోతుంది· మూడు కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యే పరిస్థితి ఉంది·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– మంత్రిగారు క్యాటగారికల్‌గా చాలా క్లియర్‌గా చెప్పారు·

శ్రీ గాదె వెంకట రెడ్డి:– సర్, చిన్న క్లిక్సిస్టు సర్· ఒక సప్లిమెంటరీ సర్·

(అంతరాయం)

10.30 ఉ. శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, హౌస్ కమిటీకి రిఫర్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టర్ గారు, హౌస్ కమిటీకి ఒప్పుకొంటారా?

డా. మెట్టి సత్యనారాయణరావు:– దీనికి హౌస్ కమిటీ అక్కరలేదు. అన్నీ నారమ్స్ ప్రకారం దీనికి లోన్ను రిలీజ్ చేయడం జరిగింది. దానికి కొలేటర్స్ సెక్యూరిటీ కాని పర్సనల్ సెక్యూరిటీ కాని ఇవ్వడం జరిగింది. అందుచేత దీనికి వేరే హౌస్ కమిటీ అక్కర లేదు అని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు హౌస్ కమిటీకి కాదు అన్నారు కదండి. మీరు కూర్చోండి.

డా.మెట్టి సత్యనారాయణరావు:– అధ్యక్షా, దీనికి హౌస్ కమిటీ అక్కరలేదు. నారమ్స్ ప్రకారం అన్నీ పూర్తి చేయడం జరిగింది. ఆక్వా కల్చర్ మీద మాత్రం హౌస్ కమిటీ వేయడం జరిగింది. ముత్యాల పరిశ్రమకు, ఆక్వా కల్చర్‌కు సంబంధం లేదు. దీనికి హౌస్ కమిటీ అక్కర లేదు అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, ఆక్వాట్ తరుపున ఇచ్చేటటువంటి లోన్ను మీద ఒక హౌస్ కమిటీ ఉంది. దీనిని కూడా దాని పరిధిలోకి తీసుకొని రమ్మనమని అడుగుతున్నాము తప్ప కొత్త హౌస్ కమిటీ వేయమనిఅడగడం లేదు. కొంచెము కన్సిడర్ చేయండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అధ్యక్షా, రైతులకు రుణాలు కావాలంటే ఆ సెక్యూరిటీ, ఈ సెక్యూరిటీ కావాలంటారు. ముత్యాల పరిశ్రమ కోసం 3 కోట్ల రూపాయలు ఇచ్చారు. There is something fishy in that. ఎపిఎస్ఎఫ్ఈలో కొలేటర్స్ సెక్యూరిటీ 80 శాతం ఇచ్చినా లోను ఇవ్వడం లేదు. ప్రభుత్వం వారు 30, 40 శాతం సెక్యూరిటీ ఇచ్చినా లోను ఇచ్చామని చెబుతున్నారు. అందుకని వెరిఫై చేసుకోడానికి There is something fishy which we have to prove beyond doubt. Already there is a House Committe. Please refer this to the House Committee. మీకు ఉపయోగం జరుగుతుంది. We request the

Government to react. ఇది ఏమీ అన్యాయం అండి.

శ్రీ ఎన్.నరసింహారెడ్డి:– అధ్యక్షా, ముత్యాల పరిశ్రమకు అప్కాబ్ ద్వారా రుణం మంజూరు చేశారు. కొల్లేటర్స్‌లో సెక్యురిటీ 80 శాతం ఇచ్చిన తరువాతనే లోను ఇవ్వాలని నారమ్స్ ఉన్నాయి. ఈ విషయాన్ని కమీషనర్ స్పష్టంగా చెప్పడం జరిగింది. అప్కాబ్ వాళ్ళు తక్కువ సెక్యూరిటీ ఆక్సెప్ట్ చేయడం ద్వారా రికవరీ అనేది జరగడం లేదు. వారు సెక్యూరిటీ క్రింద ఒక ఎకరం పొలం చూపించారు దాని ఖరీదు 17 లక్షల రూపాయలు అని చెప్పారు అది ప్రాక్టికల్‌గా అంత విలువ చేయదు. ఇందులో కొన్ని లోపాలు జరుగుతున్నాయి. ఆక్వా కల్చర్ మీద ఒక హౌస్ కమిటీ ఉంది. ఇది దానికి యాడ్ చేయడం ద్వారా లోపాలను బయటకు తీసుకురావడానికి అవకాశం వుంది. వెయ్యి రూపాయలు కావాలన్నా రెండు వేల రూపాయలు కావాలన్నా అన్నీ ఫార్మాలిటీస్ తీసుకొంటారు. కాబట్టి దీంట్లో అవకతవకలు జరుగుతున్నాయి. మొన్న మేము హౌస్ కమిటీలో మాట్లాడినప్పుడు 80 శాతం కొల్లేటర్ సెక్యూరిటీ కావాలని కోవరేటివ్ కమీషనర్ స్పష్టంగా చెప్పారు. ఈ విషయం బయటకు రావాలంటే హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం భాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఆక్వాకల్చర్ క్రింద ప్రస్తుతం ఒక హౌస్ కమిటీ ఉంది. ముత్యాల పరిశ్రమకు తీసుకొనేటటువంటి లోనుకు పెట్టేటటువంటి భూమి విలువ లక్షా 25 వేల రూపాయలు అంటున్నారు. ఆ భూమి విలువ 25 వేల రూపాయల కంటే ఉండదు. 80 శాతం సెక్యూరిటీ ఉంటే కాని బ్యాంకు లోను ఇవ్వరు. దాంట్లో కూడా అవకతవకలు జరుగుతున్నాయి.. చైర్మన్ బంధువులే ఆ రకంగా అప్లయి చేయడం జరగింది. అప్లయి చేసినందుకు ఏమీ సెక్యూరిటీ లేకున్నా 3 కోట్ల రూపాయలు రుణం ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈ రోజు వరి పంట పండడం లేదు. ముత్యాలు ఎక్కడ పండిస్తారు. ఆక్వా కల్చర్ హౌస్ కమిటీ వుంది కాబట్టి దానికి రిఫర్ చేయమని కోరుతున్నాను.

శ్రీ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి:– అధ్యక్షా, ఆక్వాకల్చర్ హౌస్ కమిటీ ఎట్లాగు వుంది. ఈ సబ్జెక్టును కూడా దానికి రిఫర్ చేయండి.

డా మెట్ల సత్యనారాయణ రావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరినట్లుగా ఆక్వా కల్చర్ హౌస్ కమిటీకే దీనిని కూడా రిఫర్ చేయడానికి ఒప్పుకుంటున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పుడు ఉన్న హౌస్ కమిటీకి రిఫర్ చేస్తామని చెప్పారండి. Question No. 76 (7190) is postponed.

మెదక్ జిల్లా, నర్సాపూర్ మార్కెట్ కమిటీకి భూమి కేటాయింపు

77–

*7299– (జడ్)– సర్వశ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్) జి. మూదగిరి రెడ్డి (రామన్నపేట్) వి. నారాయణరావు (మంగోడు) పి. సారయ్య, (పార్కల్) వి. అబ్బయ్య, (ఎల్లందు) జి. దేముడు, (చింతపల్లి):– మార్కెటింగ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) మెదక్ జిల్లా, నర్సాపూర్ మండల ప్రధాన కేంద్రంలోని సర్వే నం.79/1లో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని మార్కెట్‌యార్డు కమిటీకి కేటాయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, రూ.6లక్షల విలువ చేసే సదరు భూమిని ఆక్రమించిన భూ ఆక్రమణదారులపై తీసుకొన్న చర్యలేది,

(ఇ) సదరు భూమిని స్వాధీన పరచుకొనుటలో ఆ మార్కెట్ కమిటీ అధికారులు విఫలం చెందిన విషయం వాస్తవమేనా, అయినచో, ఆ అధికారులపై తీసుకొన్న చర్యలేది.

మార్కెటింగ్ మరియు గిడ్డంగులు శాఖామంత్రి (శ్రీ వై. ఎల్లారెడ్డి).– (అ) ఔను. వ్యవసాయ మార్కెటు కమిటీకి 5.25 ఎకరాల భూమిని మాత్రమే కేటాయించడమయింది.

(ఆ) (ఇ) ఈభూమిని వ్యవసాయ మార్కెటు కమిటీకి 9-[illegible]-87 తేదీన అప్పగించడమయింది. కానీ శ్రీ డి లక్ష్మాగౌడ్, తదితరులు ఈ భూమిని వారి తండ్రిగారైన గతంలో అప్పగించవలసిన క్లెయిము చేస్తూ జి.ఎన్.టి. ఎనిసిసిన్ కోర్టులో వాదా. వేశారు. వారు భూమిని ఆక్రమించి, స్థలంలో కొన్ని నిర్మాణాలుకూడ చేశారు. కోర్టు 26-9-95 తేదీన వ్యవసాయ మార్కెటుకు అనుకూలంగా తీర్పును కొట్టివేసింది

ఆతరువాత, వారు మెదక్‌లోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో అప్పీలు దాఖలు చేశారు. కోర్టు 1998, మే నెలలో నిర్ణయించి, శ్రీ డి లక్ష్మాగౌడ్‌కు అనుకూలంగా పాక్షికంగా అనుమతించింది. అందువల్ల, ఆక్రమణదారులను తొలగించలేకపోవడం జరిగింది. నర్సాపూరులోని వ్యవసాయ మార్కెటు కమిటీ కార్యదర్శిలో నివేదికను దాఖలు చేస్తున్నది.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి.– గౌరవనీయులైన మంత్రిగారి సమాధానం చాలా వానికి అతి దూరంగా ఉన్నది. నర్సాపూరియులకు సర్వే నంబరు 79/1 మరియు 2 లలోని 5.25 ఎకరాల భూమిని ఎస్.ఆర్.జె పంపజేసి వ్యవసాయ మార్కెట్ కమిటీకి అప్పగించారు. ఆ 5.25 ఎకరాల భూమిని ధనికులైన లక్ష్మాగౌడ్, అంజాగౌడులు ఆక్రమించడం జరిగింది. ఆక్రమణదారులకు సహకరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. ఆక్రమణదారులు నర్సాపూర్ ఎమ్.ఎమ్.కోర్టును ఆశ్రయించారు.ఆ కోర్టు మార్కెట్ కమిటీకి అనుకూలంగా తీర్పు

చెప్పింది· ఇప్పటికి కూడా ఆ భూమి వారి అధీనంలోని ఉన్నది· మార్కెట్ అధికారులకు, అక్రమణదారులకు అవినాభావ సంబంధం ఉన్నది· వారికి సహకరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి· ఎటువంటి చర్య తీసుకోలేదు కాబట్టి సుమారు రూ·5 లక్షలు విలువచేసే ఆ భూములను ఆక్రమించటం జరిగింది·

శ్రీ వై·ఎల్ారెడ్డి:– సంబంధించిన అధికారులపైన· తప్పకుండా చర్య తీసుకుంటాము·

సిహెచ్· విఠల్‌రెడ్డి:– రూ·5 లక్షల విలువగల భూమిని అధికారుల సహాయంతోనే ఆక్రమణదారులు ఆక్రమించారు· కాబట్టి అధికారులపై ఎటువంటి చర్య తీసుకుంటారో చెప్పండి·

శ్రీ వై· ఎల్ారెడ్డి:– అధికారులపైన సరైన చర్య తీసుకుంటామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– ఏమి చర్య తీసుకుంటారు? ఎటువంటి చర్య తీసుకుంటారు? దయతో కూడిన చర్య తీసుకుంటారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– తగిన కఠినమైన చర్య తీసుకుంటామని అంటున్నారు·

ఎ ఎం· ఎ·గఫూర్:– మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని అడుగుతున్నాము· సస్పెండ్ చేస్తారో, చేయరో చెప్పండి·

శ్రీ వై·ఎల్ారెడ్డి:– అధ్యక్షా, దురాక్రమణ చేసిన భూమిని రాబట్టుకునేందుకు న్యాయపరంగా హైకోర్టుకు అప్పీలుకు పోతున్నామని మనవిచేస్తున్నాను· అధికారులపై శాఖాపరమైన విచారణచేసి అందుకు బాధ్యులైన అధికారులపై తప్పకుండా కఠినమైన చర్య తీసుకుంటామని తెలియచేస్తున్నాను·

కాంట్రాక్టు ఎంప్లాయిమెంట్

78–

*6969– సర్వశ్రీ ఎం·ఎ·గఫూర్, పొటూరు రామయ్య, నర్రా రాఘవరెడ్డి, జక్కా వెంకయ్య (అల్లూరు) ఎస్·వెంకట వీరయ్య, (పాలేరు) డి·రాజగోపాల్ సిహెచ్·రాజిరెడ్డి, (జనగామ) ఎన్· నర్సింహారెడ్డి:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపెదరా:

(అ) రిక్రూట్‌మెంటును నిలిపివేసి, కంట్రాక్టు ఎంప్లాయిమెంటు ద్వారా పనిని చేయించుటకు ప్రభుత్వం ఏదైనా విధాన నిర్ణయం తీసుకొన్నదా;

(ఆ) అయినచో, అందుకు గల కారణములేవి, ఈ విధానమును ప్రవేశపెట్టిన వివరములేవి;

(ఇ) ఆ విధానం, అర్హత కలిగిన విద్యావంతులైన యువతలో తీవ్రమైన ఆసంతృప్తికి దారి తీయదా?

ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ పి.అశోకగజపతిరాజు:– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం.ఎ.గఫూర్:– రిక్రూట్‌మెంట్ నిలిపివేసి కాంట్రాక్ట్, ఎంప్లాయిమెంట్ ద్వారా పని చేయించటానికి ప్రభుత్వం ఎవరినీ తీసుకుంటోంది? గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు పత్రికలవారితో మాట్లాడుతూ చాలా సందర్భములో ఈ విషయం చెప్పారు. టీచర్స్‌ను కూడా రిక్రూట్ చేసుకోకుండా కాంట్రాక్ట్ బేసిస్‌లో తీసుకోమని వారు చెప్పారు. ఈ విషయం వారు సభలో కూడా చెప్పారు. అంతేకాకుండా డాక్టర్స్‌ను కూడా కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకోవటానికి పర్మిషన్ ఇస్తూ కమీషన్ కూడా సభలో చెప్పారు. మున్సిపల్ వర్కర్స్‌కు సంబంధించి ఇప్పటికే చాలా పోస్టు రెగులరైజ్ చేయవలసిన పనిని కాంట్రాక్ట్ వర్కర్లచేత చేపిస్తున్నారనేది వాస్తవం. ఇదేకాక ఎలక్ట్రిసిటీ సప్లై స్వీపర్స్‌లో ప్రైవేటువారికి అవకాశం కల్పిస్తున్నారు. ఆర్ టి సి లో కూడా చీఫ్ క్లీనింగ్, మెయింటినెన్స్, కాంట్రాక్ట్ పద్ధతిలో చేపిస్తున్నారు. ఈ విషయంలో గవర్నమెంట్‌కు ఒక రిక్రూట్‌మెంట్ పాలసీ ఉందా ఉంటే ఆ పాలసీ ఏమిటి? రాష్ట్రంలో నిరుద్యోగం చాలా వేగంగా పెరిగిపోతున్నది. యువకులలో అసంతృప్తి పెరుగుతోంది. ఒకవైపు రిక్రూట్‌మెంట్ జరపమని చెబుతూనే ప్రభుత్వం రెండవ వైపు ప్రైవేటువారికి పనిని కట్టబెడుతోంది. ఈ విరుద్ధమైన పద్ధతిలో ప్రభుత్వం సభలో ఒకమాట చెప్పి, బయట ఇంకొకటి చేస్తోంది. ఎంప్లాయ్‌మెంట్ పాలసీకి సంబంధించి సభలో మీరు ఒక పాలసీనైనా ప్రకటిస్తారా?

ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌వారు ఎప్పుడు చేసే సాధారణ పనులతోపాటు ఈ మధ్య కాలంలో ఆర్.డబ్ల్యు.ఎస్ స్కీములు టేకప్ చేస్తూ, ఇరిగేషన్ వర్క్స్ కూడా చేస్తున్నారు. వర్క్‌లోడ్ ఉన్నప్పటికీ రాయలసీమ జిల్లాలో ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తూ ఈ పనులన్నీ ఎట్లా చేస్తారు? వకాన్సీస్‌ను రిక్రూట్‌మెంట్ పాలసీ ప్రకారం భర్తీ చేస్తారా లేక ఇష్టమొచ్చినట్లు చెప్పి చేపిస్తారా? అసలు ఇంతలో మీ ప్రభుత్వ పాలసీ ఏమిటో స్పష్టం చేస్తే బాగుంటుంది. గవర్నమెంట్ వర్క్‌లోడ్ పెరుగుతోంది కాబట్టి ఉన్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి రిక్రూట్‌మెంట్‌ను ఆపేస్తారా, లేదా? ఫరీదరగా వివిధ డిపార్ట్‌మెంట్లలో కాంట్రాక్ట్ పద్ధతి ఉంటుందా, ఉండదా? ఈ ప్రశ్నలకు స్పష్టంగా సమాధానాలు రావాలి

Sri P.Ashok Gajapathi Raju:- Sir, I would like to inform that for the years 1997_98 and 1998_99, approximately 47000 people are being recruited in various categories in different departments like Panchayat Raj bodies, Universitis Municipalities etc. and the recruitment process will be completed shortly. If the Hon'ble Members want to know the break-up I will read them out.

Insurance and Medical Services 247, Technical Education 446, Municipal Corporation of Hyderabad 684, Education department 1226 - Junior Lecturers 542, Lecturers 240 and School Assistants 480 -, Indian Medicine 45, Special Protection Force 1149, Panchayat Raj School Assistants 39000, M.P.D.Os 17, Animal Husbandry 401, Directorate of Prosecution 68, A.P.S.E.B. 163, Municipal Teachers 2326, Aprie Societies 34, I.G.Prisons 358, Welfare of Handicapped 76, Commercial Taxes (ACTOs) 83, General Administration Department 42 and others 560. It is very wrong to say that the Government is not recruiting anybody and we will continue this recruitment policy. We also hire the personnel where their services are required. We are also contracting the people on part-time basis and we will continue this policy.

చంద్రగిరి, తిరుపతులను దుర్భిక్ష ప్రాంతాలుగా ప్రకటించుట

79–

*7483– సర్వశ్రీ నారా రామమూర్తినాయుడు, (చంద్రగిరి) చింతల రామచంద్రారెడ్డి:– చిన్నతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా;

(అ) చంద్రగిరి, తిరుపతి గ్రామీణ మండలాలను దుర్భిక్ష ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించిన విషయం వాస్తవమేనా;

(ఆ) చిన్న రైతుల ప్రయోజనార్థం బోరులను త్రవ్వడానికి ఎ·పి·ఎస్·ఐ·డి·సి· వారు నిరాకరిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, దుర్భిక్ష ప్రాంతాల జాబితా నుండి ఆ మండలాలను తొలగించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలెవ్వి?

చిన్నతరహా సాగునీటి శాఖా మంత్రి (శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) అవునండి.

(ఇ) మెకోలెవిల్ ప్రాతిపదికమీద, భూగర్భ జల సామర్థ్యం గురించి ఆ రెండు మండలాలను తిరిగి మదింపుచేయడమయింది. మదింపు నిర్ధారణ ప్రకారం చంద్రగిరి మండలంలో అదనంగా 2848 బావులను, తిరుపతి గ్రామీణ మండలాలలో అదనంగా 168 బావులను త్రవ్వడం సాధ్యమవుతుంది.

10.50 ఉ. చింతల రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి, తిరుపతి మండలాలే కాదు చాల మండలాలను డార్క్ గ్రే ఏరియా క్రింద ప్రకటించి ఐ.డి.సి. వారు బోర్లు త్రవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. మా జిల్లాలో చాలకాలంగా రైతులు ఎపిఎస్ఐడిసికి బోర్లు వేసుకొనడానికి దరఖాస్తులు పెట్టుకున్నారు. వారు డి.ఆర్.డి.ఎ.కు ఇచ్చామని, గంగా కళ్యాణ్ క్రింద బోర్లు వేసుకోవాలని ఐ.డి.సి. క్రింద ఫండ్స్ లేవని చెబుతూ మదనపల్లిలో ఉన్నటువంటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసును కూడా ఎత్తివేశారు. ముఖ్యంగా మా జిల్లాలోని పడమటి తాలూకాలైన వాయల్పాడు, తంబళ్లపల్లి, మదనపల్లి, పిలేరు నియోజకవర్గాలలో ప్రతి సంవత్సరం కరువు తీవ్రంగా ఉంటుంది. మంత్రి గారిని మీ ద్వారా అడిగేది ఏమంటే మదనపల్లిలో మళ్లీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసు పెట్టండి. అక్కడ స్టాఫ్‌ను ఇవ్వండి. ఈ జిల్లా పూర్తిగా బోర్ల బావుల మీద ఆధారపడిన జిల్లా కాబట్టి ఐ.డి.సి.కి ఎక్కువ నిధులిచ్చి పేర్లు వేయాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి:– అధ్యక్షా, ఈ డార్క్ గ్రే ఏరియా నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసును తరలించకుండా అక్కడే పెట్టమని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. ముఖ్యంగా ఈ డార్క్ గ్రే ఏరియా గురించి మీకు తెలుసు. వర్షపాతం, వాటర్‌షెడ్ మానేజిమెంటు వాటిని బట్టి ప్రకటించడం జరుగుతుంది. ఫీజిబిలిటీని బట్టి తిరుపతిలో 168 బోర్లకు, చంద్రగిరిలో 2048 బోర్లకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. పర్మిషన్ ఇచ్చినంత మాత్రాన ఐ.డి.సి. వారే బోర్లు వేస్తారని కాదు. ఇండివిడ్యువల్ బోర్లు వేయడానికి బ్యాంకు లోన్స్ కొరకు వెళ్లినప్పుడు నాబార్డు వారు ఈ ఫిజిబిలిటీ సర్టిఫికెట్ అడుగుతారు కాబట్టి ఈ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. ఐడిసి వారు బోర్లు వేయడానికి గాని, డి.ఆర్.డి.ఎ. ఫండ్స్ ఇవ్వడానికి గాని, బోర్లను డ్రిల్ చేయడానికి గాని వారి ఆర్థిక పరిస్థితిని బట్టి పోతారు. మొత్తం బోర్లన్నీ ఐ.డి.సి. వారే వేసే పరిస్థితి లేదు.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా అడిగేదేమంటే రెండు, మూడు సంవత్సరాలుగా చిత్తూరు జిల్లాలోని ముఖ్యంగా పడమటి తాలూకాలలో పరిస్థితి దారుణంగా ఉంది. బ్యాంకు వారు బోర్లకు డబ్బు శాంక్షన్ చేయమని అంటున్నారు.

ప్రభుత్వం ఐ·డి·సి లో ఫండ్స్ లేవు, డ్రి ఆర్·డి ఎ లో గంగా కళ్యాణ్ క్రింద ఇచ్చామని చేతులు దులుపుకుంటున్నారు అటువంటి పరిస్థితులో రైతులు ఎవరి దగ్గరకు వెళ్ళాలి? రెండు మూడు సంవత్సరాల క్రితం ఐ·డి·సి· సన్నకారు, చిన్నకారు రైతులకు బోర్లు వేసుకోడానికి ఏవిధంగా సహాయం చేసిందో ఇప్పుడ కూడా ఫండ్స్ ఎలాట్ చేసి బోర్లు వేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను

శ్రీ బి·గోపాలకృష్ణారెడ్డి:– అధ్యక్ష, క్వశ్చన్ వేసింది గ్రౌండ్‌వాటర్ పైన భీజిబిలిటి గురించి· ఐ·డి·సి·కి గంగా కళ్యాణ్‌కు లింకప్ చేసి అడుగుతున్నారు· దాని గురించి గౌరవ సభ్యులు సెపరేట్‌గా క్వశ్చన్ వేస్తే బాగుంటుంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సభ్యుణ్ణి పిలిపించి ఆ విషయం గురించి చెప్పండి·

వైద్య విజ్ఞాన విశ్వవిద్యాలయ లెక్కల ఆడిట్

*6197– సర్వశ్రీ శేతం శెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం) వై·శ్రీనివాసులు రెడ్డి, (రాపూర్) డి·విజయరామారావు, ఎం వెంకట సుబ్బయ్య (రేపల్లె) డి·ఎల్· రవీంద్రారెడ్డి, పి·జనార్ధనరెడ్డి, ఎం·కోదండరెడ్డి, గాదె వెంకటరెడ్డి, జె·సి· దివాకర్‌రెడ్డి, కె·ఆర్·సురేష్‌రెడ్డి (బాలకొండ) కన్నా లక్ష్మినారాయణ, డి·ఎస్· రెడ్యా నాయక్, (డోర్నకల్) ఇ·ప్రతాపరెడ్డి, డి·నాగేందర్:– వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వైద్య విజ్ఞాన విశ్వవిద్యాలయం అది ఏర్పడిన 1986 నుండి తన లెక్కలను ఆడిట్ కొరకు ఇంకనూ సమర్పించలేదా;

(ఆ) ప్రభుత్వం నుండి గ్రాంట్ల రూపంలో అందుకొన్న రూ·43·52 కోట్లలో రూ·23·33 కోట్లు దుర్వినియోగమైనట్లు 1986 నుండి మొదటి ఐదు సంవత్సరాల లెక్కలను పరిశీలించిన ఆడిటర్ కనుగొన్నారా

(ఇ) ఉంటే, అందుపై తీసుకున్న చర్యఏది?

డా·ఎన్·జనార్ధనరెడ్డి:– (అ) లేదండి· ఆరోగ్య విజ్ఞాన శాస్త్రాల విశ్వవిద్యాలయం 1–11–1986 తేదీన ఏర్పాటై అప్పటినుండి పనిచేస్తున్నది· 1986–87 నుండి 1995–96 వరకు గల ఆరోగ్య విజ్ఞాన శాస్త్రాల విశ్వవిద్యాలయం వార్షిక అకౌంట్లను లోకల్‌ఫండు ఆడిటుకు పంపడం జరిగింది· -

(ఆ) లేదండి. ఏ విధమైన మొత్తాన్ని దుర్వినియోగం చేయడం జరగలేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ శేతంశెట్టి వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ అకౌంట్స్ సుమారుగా 9 సంవత్సరాల పాటు ఎల్.ఎఫ్.ఆడిట్‌కు పంపించకపోవడానికి కారణాలేమిటి? పంపించామని అంటున్నారుఉ. 9 సంత్సరాల పాటు పంపకపోవడానికి కారణమేమిటి? ఒకవేళ పంపిస్తే ఎప్పుడు పంపించారు? ఆడిట్ రిపోర్టు వచ్చిందా. లేదా? మొత్తం 5 సంవత్సరాల ఆడిట్ జరిపినప్పుడు సుమారుఉ 465 ఆడిట్ అభ్యంతరములు కనుగొనిన విషయం వాస్తవమేనా? ఈ యూనివర్సిటికి ప్రభుత్వం నుండి గ్రాంట్ల రూపంలో రు.43.53 కోట్లు వచ్చిన మాట వాస్తవమా? ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా జాతీయం చేయబడని బ్యాంకుల్లో సొమ్ము డిపాజిట్ చేయబడి నందువల్ల రు.13 లక్షల నష్టం వచ్చిన మాట వాస్తవమా? దయచేసి మంత్రి గారిని తెలుపవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ ఎన్.జనార్దన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ రు.23,33,57,097.39లపై 1986–87 నుండి 1990–91 వరకు ఆడిట్ అబ్జెక్షన్స్ ఉన్నాయి. ఈ ఆడిట్ అబ్జెక్షన్స్ అన్నింటి మీద ఎంక్వయిరీ చేసిన తరువాత మళ్లీ డిఫరెంట్ ఆడిట్ అబ్జెక్షన్స్ మీద ఈ హెల్త్ యూనివర్సిటీ వారు లోకల్‌ఫండ్ ఆడిట్ కన్సిడరేషన్‌కు పంపడం జరిగింది. 1987–88లో హాస్పిటల్స్ గాని, కాలేజీలు గాని వైద్యవిధాన పరిషత్తు క్రింద ఇవ్వడం జరిగింది. అప్పుడు రు.21.99 కోట్ల బడ్జెట్ దానికి ఇవ్వడం జరిగింది. కొన్ని ఆడిట్ అబ్జెక్షన్స్ ఆ వైద్యవిధాన పరిషత్తుకు సంబంధించినవి కూడా ఉన్నాయి. మొత్తము రు.23.33 కోట్ల ఆడిట్ అబ్జెక్షన్స్ మీద డిటెయిల్డ్‌గా రిప్లయీస్ లోకల్‌ఫండ్‌కు పంపడం జరిగింది.

పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్ నెం.36 (7302– (Post poned from 21-7-1998)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– స్పీకర్ సర్, ఈ హైదరాబాదు పాతబస్తీ వెనుకబడిన ప్రాంతమని, అక్కడున్నవారు బలహీన వర్గాల వారని, అక్కడ అక్షరాస్యత తక్కువగా ఉందని ప్రభుత్వం గుర్తించి అక్కడ ఖులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా ఒక పాలిటెక్నిక్ కాలేజిని గతంలో ప్రభుత్వం ఇచ్చిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రం మొత్తంలో ఇ24 ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతినిచ్చారు. అందులో 20 కాలేజీల వరకు ప్రారంభించడం జరిగింది. అయితే ప్రతి రెవిన్యూ డివిజన్‌లో ఒక్క కాలేజీనే పెట్టాలనేపరిమితి విధించడంతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. హైదరాబాదు పాతబస్తీలో చాలమంది నివసిస్తున్నారు. అక్కడ ఉన్న జనసంఖ్యను బట్టి మీరు మరొక కాలేజీ ఇవ్వడానికి అవకాశముంది. కాబట్టి పాతబస్తీలో మరొక ఇంజనీరింగ్ కాలేజీ పెట్టడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా అని అడుగుతున్నాను. గతంలో మీరు హామీ ఇవ్వడం వల్ల మరొక ఇంజనీరింగ్ కాలేజీకి అనుమతి నివ్వాలని కోరుతున్నాను.శ

11.00 ఉ. పాతనగరంలో గవర్నమెంట్ ఇంజినీరింగ్ కాలేజిని ఏర్పాటు చేస్తామని మీరు హామీ యిచ్చారు. రెవెన్యూ డివిజనులో ఒకటి కంటె ఎక్కువ ఇంజినీరింగ్ కాలేజీలు యివ్వమని మీరు అంటున్నారు. హైదరాబాదు జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజనులున్నాయి. హైదరాబాదు జిల్లాలో సుమారు 50 లక్షల మంది జనాభా వున్నారు. పాతనగరంలోనే 20 లక్షల దాకా జనాభా వుంది. కాబట్టి ఇక్కడ ఇంజినీరింగ్ కాలేజిని ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది. ఎప్పటిలోగా ఇక్కడ ఇంజినీరింగ్ కాలేజిని ఏర్పాటు చేస్తారో దయచేసి మంత్రిగారు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

డాక్టర్ పి.వి.రత్నయ్య:– అధ్యక్షా, గౌరవసభ్యులు పాతబస్తీలో గవర్నమెంట్ ఇంజినీరింగ్ కాలేజి ఏర్పాటు విషయం గురించి మాట్లాడారు. 1984 ఆగస్టు నెలలో కార్మిక ఉపాధి, న్యూట్రిషన్ మరియు సాంకేతిక విద్యకు చెందిన అధికారులు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత 10–8–85నాడు జి.ఓ.ఎం.ఎస్.నెం.255ను జారీ చేస్తూ ఒక తీర్మానం చేయడం జరిగింది. ఆ తీర్మానం ప్రకారం పాతనగరంలో ఒక పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింది. పాతనగరంలో నివాసం వుండి, కామన్ ఎంట్రెన్స్ పరీక్షలో పాసయినట్లయితే అందులో అడ్మిషన్ యివ్వడం జరుగుతుందని స్పష్టం చేయడం జరిగింది. దీనికి సంబంధించి జి.ఓ.ఎం.ఎస్.నె.382 తేదీ.4–10–85ను జారీ చేశారు. ఆనాడు వున్నటువంటి పరిస్థితులను పరిగణలోకి తీసుకొని అవిధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈనాడు ఎక్కడైనా ఇంజినీరింగ్ కాలేజీని ఏర్పాటు చేయాలంటే ఎ.ఐ.సి.టి.ఇ. వారి అనుమతి కావాలి. ప్రభుత్వమే స్వంతంగా ఏర్పాటు చేయడానికి వీలు కాదు. ఎక్కడైనా ఇంజినీరింగ్ కాలేజిని ఏర్పాటు చేయాలంటే ఎ.ఐ.సి.టి.ఇ. వారి అప్రూవల్ కచ్చితంగా వుండాలి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– గవర్నమెంట్ ఇంజినీరింగ్ కాలేజీ కావాలంటే ఎ.ఐ.సి.టి.ఇ. వారితో పనేముంది? మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పడం లేదు.

డాక్టర్ పి.వి.రత్నయ్య:– ఇప్పటివరకు ఎక్కడైనా గవర్నమెంట్ ఇంజినీరింగ్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగిందా? అటువంటి దాఖలాలు ఎక్కడా లేవు. ఒకవేళ వుంటే దయచేసి గౌరవసభ్యులు తెలియజేయగలరు. ఎ.ఐ.సి.టి.ఇ. అప్రూవల్ లేకుండా ఇప్పటి పరిస్థితుల్లో ఇంజినీరింగ్ కాలేజిని ఏర్పాటు చేయడం సాధ్యం కాదు. ప్రత్యేకంగా గవర్నమెంట్ ఇంజినీరింగ్ కాలేజీని ఏర్పాటు చేయాలంటే మన విధాన నిర్ణయాలలో మార్పులు తేవలసివస్తుంది. గౌరవసభ్యులు బాల్‌రెడ్డిగారు చెప్పిన విషయం గురించి ఆలోచిస్తే కచ్చితంగా కన్సిడరేషన్ ఇస్తామని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పి.నర్సారెడ్డి – సార్, దీన్ని గురించి పూర్తిగా చర్చ చేయాలనే ఉద్దేశ్యంతో ఆనాడు వాయిదా వేయడం జరిగింది. అటువంటపుడు ఈ క్వశ్చన్‌పై చర్చించకుంటే ఎలా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఈ విషయంపై అందరూ అడగాలనే ఉద్దేశ్యంతో ఆరోజు ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. ఇంపార్టెంట్ క్వశ్చన్ కాబట్టి దాన్ని ఈరోజుకు పోస్ట్ చేయమని అడిగాం.

శ్రీ కె·సుబ్బరాజు:– సార్, సింగిల్ సబ్జెక్టమెంటరీకి మాత్రమే అనుమతి యిచ్చారు, చర్చ జరుగలేదు· కాబట్టి ఈవిషయంపై కొంత చర్చ జరుగవలసిన అవసరం వుంది·

Sri Asaduddin Owisi:- As it is a very important question, Sir, I request you to kindly allow the discussion.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– ఇది చాలా యింపార్టెంట్ క్వశ్చన్ సార్, పాతబస్తీలో గవర్నమెంట్ ఇంజినీరింగ్ కాలేజీను ఏర్పాటు చేస్తామని ఆరోజు హోమీ కూడా యిచ్చారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు ఇందాక సమాధానం యిచ్చారు కదా. దయచేసి కూర్చోండి·

శ్రీ పి·జనార్దన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇక్కడ ఒక విషయాన్ని మీదృష్టికి తీసుకవస్తున్నాను ఖమ్మం జిల్లా, పాల్వంచలో మైనారిటీస్ పేరున ఒక ఇంజనీరింగ్ కాలేజీను తీసుకున్నారు· అయితే వేరే వాళ్లు దాన్ని నడిపిస్తున్నారు· పి·నాగేశ్వరరావు, జాషువా, పీటర్, కృష్ణయ్య తదితర సభ్యులలో ఒక సభ్యుడు మాత్రమే మైనారిటీకి చెందిన వాడు· మైనారిటీ వారిపేరు మీద ఇంజినీరింగ్ కాలేజీను తీసుకొని, మెజారిటీ వాళ్లు (అంటే వేరే వర్గాల వారు) దాన్ని నడిపిస్తున్నారు· ఈవిషయంపై మంత్రిగారు ఏమి చర్య తీసుకున్నారు? గవర్నమెంట్ పాలసీని తమకు ఎలా అవసరముంటే అవిధంగా మలుచుకుంటున్నారు· ఒక్కొక్క రెవెన్యూ డివిజనులో ఒక ఇంజినీరింగ్ కాలేజీ మాత్రమే యిస్తామని అంటున్నారు· యిప్పటివరకు ఎన్ని యిచ్చారు? ఏదయినా రెవెన్యూ డివిజనులో ఒకదానికంటే ఎక్కువ కాలేజీలను యిచ్చారా? ఇస్తే ఎందుకు అవిధంగా యిచ్చారు? లంచాలు తీసుకొని యిచ్చారా? వివరాలు చెప్పండి·

శ్రీ కె·సుబ్బరాజు:– ఇప్పుడు గౌరవమంత్రివర్యులు మాట్లాడుతూ "ఒక రెవెన్యూ డివిజనుకు ఒక ఇంజినీరింగ్ కాలేజి" అనే ప్రాతిపదికపైన యిచ్చామని అంటున్నారు· ఇచ్చినటువంటి రెవెన్యూ డివిజనులోనే మళ్లీ కోర్టు కేసుల వల్ల గాని వేరేవిధంగా గాని అదనంగా ఇంజినీరింగ్ కాలేజీలను యిచ్చారా? ఇప్పటివరకు ఎన్ని రెవిన్యూ డివిజన్లు కవరయ్యాయి? ఇంకా ఎన్నిరెవెన్యూ డివిజన్లలో ఇంజినీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేస్తారు? ఎ·ఐ·సి·టి·ఇ· అమోదించి యింకా పెండింగ్‌లో వున్న కాలేజీలెన్ని? దయచేసి తెలుపగలరు··

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– స్పీకర్ సార్, ఇది చాలా ఇంపార్టెంట్ విషయం· కులీకుతుబ్‌షా అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ క్రింద ఒక పాలిటెక్నికల్ కాలేజి నడుస్తోంది· అయితే దీని క్రిందే ఒక గవర్నమెంట్ ఇంజినీరింగ్ కాలేజీ కావాలని అడిగితే అనాడు ప్రభుత్వం హోమీ కూడా యిచ్చింది· పాతబస్తీలో పబ్లిక్ అప్‌లిఫ్‌మెంట్ చేయాలని, ఇల్లిటరసిను రూపుమాపాలని, అభివృద్ధి చేయాలని ఇంజినీరింగ్ కాలేజీను అడిగాం· రెవెన్యూ

డివిజనులో ఒక్క ఇంజినీరింగ్ కాలేజీ మాత్రమే యిస్తామని అంటున్నారు. అది జనరల్ పాలసీ· అయితే కొన్ని రెవిన్యూ డివిజన్లలో రెండు కాలేజీలు కూడా యిచ్చారు· మాకు కూడా ఒక కాలేజీని యివ్వడానికి అభ్యంతరం ఏమిటి? కులీకుతుబ్‌షా అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ క్రింద రన్ చేయడానికి ఒక గవర్నమెంట్ ఇంజినీరింగ్ కాలేజీని పెట్టండి·

11·10 ఉ· **Sri Asaduddin Owaisi:-** The students of the Old City are being denied admission into this politechnic college which is being run by the Quli Qutub Shah authorities. Apropos establishment of engineering colleges, the Hon'ble Minister replied that these engineering colleges are being established only in uncovered revenue divisions. Speaker Sir, I would like to know how many engineering colleges are being run in Hyderabad City which is having 50 lakh population. As the necessary infrastructural facilities are made available in Hyderabad, I request the Government to approach the AICTE and get approval to more college.

శ్రీమతి ఎన్·లక్ష్మిపార్వతి:- అధ్యక్షా, ప్రభుత్వం ఇప్పటికి ఇచ్చినటువంటి ఇంజినీరింగ్ కాలేజీలలో ఇంకా చాలా దరఖాస్తులు రావలసి వుంది· ఇంకా అదనంగా మూడు కాలేజీలు ప్రకటించడం జరిగింది· మరి ఈ కాలేజీలలో అడ్మిషన్స్ ఏవిధంగా చేస్తారు? డొనేషన్స్ రూపంలో ప్రయివేటు సంస్థలు ఎక్కువ డబ్బు వసూలు చేస్తున్నట్లుగా ఫిర్యాదులు వున్నాయి· మరి అలాంటి వాటి మీద ప్రభుత్వం ఏమి యాక్షను తీసుకుంటుందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను·

Sri Basheeruddin Babu Khan:- Mr.Speaker Sir, the said polytechnic college is established in Old City about 15 years ago under the 15 point programme of the Central Government and this college is meant only for Old City people. But the fact is that the local people are being denied admissions and other than local people are being given preference thereby causing suffering and inconvenience to the local people. More over the minority students are being given very least preference in this college. City like Hyderabad which is having more than 50 lakh population is being treated as only one Revenue Division. In view of the burgeoning population, the Hyderabad city is supposed to have more than one Revenue Division. I request the Government to look into the matter. Besides, the demand for an Engineering College in Old City is a genuine demand and in this regard, I also request the Government to consider this demand by upgrading the present

polytechnic college into an engineering college. Lastly Sir, I also request the Government to consult the All India Council for Technical Education and see that approval be taken to establish many more engineering colleges in our State. Thank you.

శ్రీ ఎన్·నర్సింహారెడ్డి:– అధ్యక్ష, ఇప్పుడు పాత బస్తీని అప్ లిఫ్ట్ చేయడం కోసం, అక్కడ ఒక పాలిటెక్నిక్ ఏర్పాటు చేయడం జరిగింది· అక్కడ బి-టెక్ వరకు కూడా ఇన్ఫ్రాస్ట్రక్చర్ వుంది· మరి ప్రభుత్వం ఏవిధంగా అక్కడ విద్యావకాశాలను యింకా మెరుగుచేయాలనుకుంటున్నది? అక్కడ క్యు· క్యు ఇంజనీరింగు కాలేజీ పెట్టారు, అదేవిధంగా ఎన్ని ఇంజనీరింగు కాలేజీలు రాష్ట్రంలో పెడుతున్నారు· మహిళల కోసం ఈ ప్రభుత్వం అధ్వర్యంలో మహిళా కాలేజ్ ఏర్పాటు చేస్తున్నారా? ఎప్పుడు చేస్తారని తమ ద్వారా అడుగుతున్నాను·

శ్రీ మల్లారెడ్డి రంగారెడ్డి:– అధ్యక్ష, పాతబస్తీ చాలా ప్రాధాన్యత కలిగివుది· ఆంధ్ర రాష్ట్రంలో అన్ని రెవిన్యూ డివిజన్లలోనూ ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేయాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది· అయితే ఒక్క వికారాబాద్ గమనించినట్లయితే అక్కడి జనాభా నాలుగు రెవిన్యూ డివిజన్లకు మించి వుంటుంది· కనుక అక్కడ ప్రత్యేకంగా 4 ఇంజనీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది· మొత్తం రాష్ట్రంలో రెవిన్యూ డివిజనుకు ఒక ఇంజనీరింగు కాలేజీని ఏర్పాటు చేస్తామంటున్నారు కనుక ఇక్కడ కూడా జనాభా ప్రాతిపదికన్ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· ఇక్కడ మైనారిటీలు వున్న ప్రాంతం కనుక మైనారిటీలకు ప్రత్యేకంగా ఒక ఇంజనీరింగు కాలేజీని యివ్వవలసిందిగా కోరుతున్నాను·

డా·వి·వి·రత్నయ్య:– అధ్యక్ష, పాత బస్తీలో ఇంజనీరింగు కాలేజీలను పెట్టే విషయంలో సభ్యులందరూ ప్రశ్నలు వేయడం జరిగింది· అన్ని పార్టీలకు చందించిన వారు, ఫ్లోర్ లీడర్స్ పాత బస్తీలో ఇంజనీరింగు కాలేజీలు పెట్టాలని అడుగుతున్నారు· అయితే మీరంతా కూడా ఈ విషయమై గవర్నమెంటుకు సూచించినట్లయితే తప్పకుండా క్యాబినెట్‌లో చర్చించి తగు చర్య తీసుకుంటామని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాము·

(అంతరాయం)

Mr.Deputy Speaker:- Now short Notice Qestions.

డా·వి·వి·రత్నయ్య:– నేను చెపుతున్నది వీన్న తరువాత మాట్లాడండి· కళాశాల విషయంలోనూ, అప్లికేషన్స్ తీసుకోవడంలోనూ, మైనారిటీలకు సౌకర్యాలు కల్పించడంలోనూ మేము అందరికీ న్యాయం చేయడానికి వున్నాము· ఈ ప్రభుత్వం మైనారిటీలకు న్యాయం

చేయడానికి సిద్ధంగా వుంది. కనుక సభ్యులందరు చెప్పిన విషయం తప్పకుండా ఆలోచించడం జరుగుతుంది. అయితే ఇప్పటి వరకు హైదరాబాదులో మైనారిటీలకు 2 ఇంజనీరింగ్ కాలేజీలు యివ్వడం జరిగింది. దక్కన్ ఇంజనీరింగ్ కాలేజ్ మరియు ముకరంజా ఇంజనీరింగ్ కాలేజ్ అన్నవి. అలాగే పోయిన సారి ఇచ్చిన వాటిలో భద్రాచలంలో ఒకటి, మార్కాపూర్‌లో ఒకటి మైనారిటీ కాలేజీలు వున్నాయి. అయితే మార్కాపూర్‌లో మైనారిటీలను తీసుకోలేదని తెలిసింది. ఈసారి స్టాటిస్టికల్‌గా మైనారిటీలకు ఎక్కువ సీట్లు యివ్వడానికి తగు చర్యలు తీసుకోవడానికి కృషిచేస్తున్నాము ఇక పాలిటెక్నిక్ కళాశాలలు రెవిన్యూ డివిజన్స్‌లో ఎక్కడైనా కావాలంటే, తగు డిమాండు వుంది అంటే తప్పకుండా సభ్యుల రిక్వెస్టు మేరకు ప్రభుత్వం దానిని క్యాబినెట్‌లో పెట్టి, డిస్కషన్ చేసి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

సభ్యులు అడిగినట్లుగా రెవిన్యూ డివిజన్స్‌లో విద్యా అభివృద్ధికి గాను ఇప్పటివరకు 34 రెవిన్యూ డివిజన్స్ కవర్ చేయడం జరిగింది. ఇంకా 34 రెవిన్యూ డివిజన్స్‌ను కవర్ చేయవలసిన అవసరం వుంది. ఈ సంవత్సరం 165 అప్లికేషన్స్ మాకు వచ్చాయి. ఆ అప్లికేషన్స్‌లో 65 అప్లికేషన్స్‌ను గవర్నమెంటుకు రెకమెండ్ చేసి పంపించడం జరిగింది. 30 కాలేజీలను ఈనాడు ఎ.ఐ.సి.టి.ఇ. వారు పరిశీలించడం జరిగింది. అందులో 26 కాలేజీలకు అప్రూవల్ యిచ్చి వారు స్టేట్ గవర్నమెంటుకు పంపారు. రాబోయే క్యాబినెట్‌లో వీటిని ఎక్కడెక్కడ యివ్వాలన్న విషయమ్మై డెసిషన్ తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఇందులో మైనారిటీ అప్లికేషన్స్ వున్నట్లయితే తప్పకుండా వాటిని పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని, మైనారిటీ సీట్లను పెంచడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– ఖమ్మం జిల్లాలో పాల్వంచలో మైనారిటీ కాలేజీని యిచ్చారు. అందులో ఒక్క మైనారిటీ విద్యార్థి కూడా లేదు. ఆ కాలేజీలో సీట్లను అమ్ముకుంటున్నారు.

(అంతరాయం)

11.20 ఉ- శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– టెన్త్ పేపర్లు అమ్ముకొంటున్నారు.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి (సూర్యాపేట):– ఎస్.సి. కేండిడేట్ ఒక్కరూ లేరు అందులో, ఫ్రూవ్ చేస్తాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– షార్ట్ నోటీస్ క్వశ్చన్ 80–ఎ, మినిస్టర్ ఫర్ మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్ష, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ...

(అంతరాయం)

శ్రీ ఆర్. వెంకటరెడ్డి:– ఎస్.సి. కేండిడేట్స్ లేరు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కన్వర్షన్ సర్టిఫికేట్లు వున్నాయి కదా?

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– సీట్లు అమ్ముకొంటున్నారు. మైనారిటీస్‌కు ఇవ్వడంలేదు, మోసం చేస్తున్నారు....

(ఈ సందర్భంలో శ్రీ ఆర్.వెంకటరెడ్డి పోడియం వద్దకు వచ్చారు)

శ్రీ ఆర్.వెంకటరెడ్డి:– అధ్యక్ష, నా దగ్గర వివరాలు వున్నాయి, చూడండి, ఇదంతా బోగస్, హౌస్ కమిటీ వేయమని చెప్పండి.

(ఈ సందర్భంలో శ్రీ డి.నాగేందర్, శ్రీ ఎస్.వరదరాజులు రెడ్డి, శ్రీ టి.జీవన్‌రెడ్డి మొదలైన కొంత మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వెల్ లోకి వచ్చారు)।

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్ష, మంత్రిగారు జవాబు ఇవ్వడంలేదు, మైనారిటీల పేరు మీద మోసం చేస్తున్నారు...

శ్రీ ఆర్. వెంకటరెడ్డి:– అందులో కన్వర్షన్ క్విష్చియన్స్ కూడా లేరు....

శ్రీ టి.జీవన్‌రెడ్డి:– తెలంగాణా వెనుకబడిన ప్రాంతం, డివిజన్‌కు ఒకటి ఇస్తామంటున్నారు కాని ఇవ్వడంలేదు...

శ్రీ డి.నాగేందర్:– తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారు....

శ్రీ ఆర్.వెంకటరెడ్డి:– హౌజ్ కమిటీని వేయమనండి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రతి దానికి హౌజ్ కమిటీ ఏమిటి? కన్వర్షన్ సర్టిఫికేట్ తీసుకొన్నారు, దానికి వారిని ఏం చేయమంటారు? నో హౌజ్ కమిటీ, ఐ వాంట్ సజెష్షన్...

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి:– అధ్యక్ష, ఆయనను (మంత్రిగారిని) చెప్పమనండి, మీరెందుకు చెపుతారు?

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:– మెజారిటీస్ వున్నారో లేదో చెప్పమనండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్రిష్టియన్స్ కూడా మెజారిటీనే, కేవలం మున్తమ్స్ కాదు·

శ్రీ డి·నాగేందర్:– క్రిష్టియన్ మెజారిటీస్ కూడా లేరు ఇందుల్నో ····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కన్వర్షన్ అయిన వారు లేరంటారా? వివేకానందరెడ్డిగారు ఈజ్ మెజారిటీ, కన్వర్టీ కాదా?

(ఈ సందర్భంలో శ్రీమతి కె·జ్యోతి దేవి కూడా వెల్‌లోకి వచ్చారు)

శ్రీ ఎన్· వరదరాజులు రెడ్డి (వొంటిమిట్ట):– ఆనాడు తెలుగుదేశం పార్టీవారు కాంగ్రెస్ పార్టీవారినీ విమర్శించారు, నీళ్ళు అమ్ముకొంటున్నారని విమర్శించారు· ఈరోజు వీళ్ళు అమ్ముకొంటున్నారు·

శ్రీ డి·నాగేందర్:– మీరు మా రెస్పాన్స్‌కు రావాలి···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కూర్చోండి, మంత్రిగారు చెపుతారు····

డా·పి·వి·రత్నయ్య:– గౌరవ సభ్యులు జనార్ధన్‌రెడ్డిగారు ప్రతి డివిజన్‌లో ఒకటి, రెండు ఇచ్చారా అని అంటున్నారు· మీకు తెలుసు, పోయినసారి మొట్టమొదటిసారిగా 11 కాలేజీలు వచ్చాయి· వాటిల్లో కేవలం 6, 7 కాలేజీలు మాత్రమే ఆనీకవర్డ్ డివిజన్‌లో రావడం జరిగింది·····

(అంతరాయం)

ముందు నన్ను చెప్పనివ్వండి, తరువాత మీరు ఏది అడిగినా చెప్పడానికి సిద్ధంగా వున్నాను· ఆల్ పార్టీ మీటింగ్ కూడా పెట్టడం జరిగింది· స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాల తరువాత మన రాష్ట్రంలో వున్నవి కేవలం 35 ఇంజనీరింగ్ కాలేజీలు మాత్రమే, కేవలం 9,999 సీట్లు మాత్రమే వున్నాయి· ఇతర రాష్ట్రాలలో మహారాష్ట్రలోగాని, కర్నాటకలోగాని, తమిళనాడులోగాని ఈవేళ జనాభా ప్రాతిపదికన మానినట్లయితే మహారాష్ట్రలో 8 కోట్ల జనాభా వుంటే 98 కాలేజీలు ఉన్నాయి, తమిళనాడులో దాదాపు 5 కోట్ల పైచిలుకు జనాభా వుంటే 77 ఇంజనీరింగ్ కాలేజీలు వున్నాయి, కర్నాటకలో గత సంవత్సరం వరిస్థితి మేరకు 50 ఇంజనీరింగ్ కాలేజీలు వున్నాయి, 18 వేల పైచిలుకు, ఇంచుమించు 19 వేల దాకా సీట్లు వున్నాయి· కాని మన రాష్ట్రంలో 7 కోట్ల 30 లక్షల జనాభా వుంటే 50 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం తరువాత మనకు వున్నవి 9 వేల సీట్లు మాత్రమే

(అంతరాయం)

తప్పకుండా మీరు అడిగినదానికి సమాధానము ఇస్తాను.

ఆ పరిస్థితులలో అల్ పార్టీస్‌ను పిలవడం జరిగింది. ఎన్ని కాలేజీలక్కావాలి ఎ.ఐ.సి.టి.ఇ. అప్రూవల్ వచ్చిందో అన్ని పార్టీస్ ఒప్పుకొన్న తరువాత అన్‌కవర్డ్ రీజియన్స్‌లో వాటిని ఏర్పాటుచేయడానికి అనుమతివ్వడం జరిగింది. వేరే పద్ధతిలో అలొచించే ప్రస్తక్తి లేదు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది. మీరంతా ఆమోదిస్తేనే తప్ప ఈ ప్రభుత్వం ఏ స్టెప్ తీసుకోదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇక వారు పాల్వంచ కాలేజీ విషయం అడిగారు. పాల్వంచ కాలేజీకి ఎ.ఐ.సి.టి.ఇ. నుంచి అప్రూవల్ రావడం మాత్రం జరిగింది. దానిగురించి కేబినెట్‌లో డిస్కస్ చేయడం జరుగుతుంది. కేబినెట్‌లో డిస్కస్ చేసిన తరువాతే సాంక్షన్ ఇవ్వాలా లేదా అనేది నిర్ణయించడం జరుగుతుంది. ఇప్పటివరకు ఆ కాలేజీకి సాంక్షన్ ఇవ్వలేదని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

11.30 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్యాబినెట్ పర్మిషన్ ఇవ్వలేదన్నారు. పర్మిషన్ ఇవ్వాలి. జనార్ధన్‌రెడ్డిగారు ప్లీజ్ ఒక మాట. ఫ్లోర్ లీడర్స్‌ని పిలిపించి మాట్లాడమని మీరు అన్నారు కదా. నేను పిలిచి మాట్లాడమని చెబుతాను.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– నేను చెప్పలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఫ్లోర్ లీడర్స్‌ని పిలవమన్నారు. మీరు మాట్లాడతాను అంటే నేను మీటింగ్ పెట్టిస్తాను. మీటింగ్‌కు పిలవమని చెబుతాను.

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– ఖమ్మం జిల్లాలో పాలవంచలో ఇంజనీరింగ్ కాలేజీకి పర్మిషన్ ఇచ్చారు. మైనారిటీ పేరు మీద కాలేజీ ఇచ్చారు. మేనేజింగ్ కమిటీలో మైనారిటీలు లేరు. ఒ.సి మెంబర్లు ఉన్నారు. ఒక్క ఎస్.సి లేరు. మైనారిటీ లేరు. అలాంటప్పుడు మీరు కాలేజీకి పర్మిషన్ ఎలా ఇచ్చారు? గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ప్రకారం మైనారిటీ కాలేజీలో మైనారిటీ సభ్యులు మేనేజింగ్ కమిటీలో లేరు. కనుక ఆ కాలేజీని క్యాన్సిల్ చేస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కన్వర్షన్ సర్టిఫికేట్స్ ఉంటాయి కదా.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– మంత్రిగారిని చెప్పమనండి. ఒక్కరు కూడా లేరు. మేము ప్రూవ్ చేస్తాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్యాబినెట్ డిసిషన్ తీసుకోకుండా ఎలా చెబుతారు? డెసిషన్ తీసుకోలేదని చెప్పారు. క్యాబినెట్ పర్మిషన్ తీసుకోవాలన్నారు.

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి :– మైనారిటీ పేరు మీద కాలేజీ తీసుకున్నారు. ఆ కాలేజీని క్యాన్సిల్ చేయమని చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేనెలా చెబుతాను?

(అంతరాయం).

శ్రీ ఆర్.వెంకటరెడ్డి:– హౌస్ కమిటీ వేయమనండి. నేను ప్రూవ్ చేస్తాను. లేకపోతే నేను వదిలిపెట్టేది లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్యాబినెట్ డెసిషన్ తీసుకోలేదంటున్నారు.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– మైనారిటీలకు అన్యాయం చేస్తున్నారు. మైనారిటీ పేరు మీద ఇచ్చారు. మైనారిటీలు లేరు. కాలేజీ క్యాన్సిల్ చేయమనండి.

(అంతరాయం)

డాక్టర్ పి.వి.రత్నయ్య:– ఈ కాలేజీకి ఎ.ఐ.సి.టి. అప్రూవల్ ఇవ్వడం జరిగింది. దీనిని క్యాబినెట్‌లో పెట్టిన తరువాత మాత్రమే పర్మిషన్ ఇవ్వాలి.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– మైనారిటీస్ పేరు మీద ఇచ్చినప్పుడు అందులో మైనారిటీస్ ఉన్నారా; లేదా? చెప్పాలి కదా? ఒక్క ఎస్.సి. లేరు ఒక్క మైనారిటీ సభ్యుడు లేరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కన్వర్షన్ సర్టిఫికేట్స్ ఉంటాయి కదా? మీకు ఎలా తెలుస్తుంది?

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– లేరు.

(అంతరాయం)

శ్రీ టి.జీవన్‌రెడ్డి:– హౌస్ కమిటీ వేయండి సర్. ముఖ్యమంత్రిగారు కోట్లాది రూపాయలు ముడుపులు తీసుకున్నారు. మేము ప్రూవ్ చేస్తాము.

(అంతరాయం)

శ్రీ టి.జీవన్‌రెడ్డి:– శ్రీ ఎమ్. విజయశిఖామణి, శ్రీ డి.నాగేందర్; శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డి, శ్రీ ఆర్.వెంకటరెడ్డి:– తమ తమ సీట్లను వదిలి ముందుకు వచ్చి హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేయసాగారు)

జీవన్‌రెడ్డిగారు మాట్లాడేది ఏదీ రికార్డులలోకి పోదు· దయచేసి మీరంతా మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి·

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఏది నోటికి వస్తే అది మాట్లాడడమేనా సర్? అలా మాట్లాడడం మంచిది కాదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నథింగ్ గో ఆన్ రికార్డ్· మీరు అడిగిన ప్రశ్న ఏమిటి? ఇప్పుడు చేస్తున్నది ఏమిటి? షార్ట్ నోటీస్ క్వశ్చన్· మినిస్టర్ ఫర్ మీడియం అండ్ మేజర్ ఇరిగేషన్· (కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి) మీరు మీ మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఇందులో ఉన్న పరిస్థితి కాని,· ఉన్న పద్ధతిలో కాని, ఉన్న రూల్స్ ప్రకారం ఇమ్మనండి·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జీవన్‌రెడ్డి గారు వెళ్లి కూర్చోండి· ఎస్·ఎన్·క్యు తీసుకుందాము·

(అంతరాయం)

ఏమీ అక్రమం జరగలేదు· కూర్చోండి· ఉట్టి ఎలిగేషన్స్ చేస్తున్నారు· నథింగ్ గో ఆన్ రికార్డ్· ఈ ఇస్యూ మీద ఇక వద్దు· కూర్చోండి· వ్లీజ్ వెంకటీరెడ్డిగారు వెళ్లి కూర్చోండి పర్మిషన్ ఇవ్వలేదని చెప్పారు· కదా· నాగేందర్ గారు కూర్చోండి· అప్లయ్ చేసుకోవడానికి ఎవరికయినా అధికారం ఉంది·

(అంతరాయం)

శ్రీ ఆర్·చంద్రశేఖరరెడ్డి:– అధ్యక్షా, ·····

శ్రీ టి·జీవన్‌రెడ్డి:– మాకు మైకు ఇవ్వరు· వారికి ఇస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను ఎవరికీ మైకు ఇవ్వలేదు· ఇందాక జనార్ధనరెడ్డి గారికి ఇచ్చాను· వారు మాట్లాడారు·

(అంతరాయం)

మీటింగ్ మిస్ గో అన్ రికార్డ్ ఎవరు మాట్లాడినా రికార్డులలోకి పోదు· వెళ్లి కూర్చోండి·

శ్రీ ఆర్· వందశేఖర్‌రెడ్డి:– సర్· క్వశ్చన్ కులీకుతుబ్‌షా ·ఆర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పాలిటెక్నికల్ కాలేజీకి సంబంధించిన సమస్య· వారు ఖమ్మం జిల్లా, వేరే రాష్ట్రాల గురించి మాట్లాడుతున్నారు· మంత్రి గారు ఆన్సర్ చేశారు· సబ్జెక్టు కాదు· మన పిలువ్నెన కాలం వృధా అవుతోంది· ఎన్నో క్వశ్చన్స్ ఉన్నాయి· మీరు సభను ఆర్డర్‌లో పెట్టండి· క్వశ్చన్ కులీకుతుబ్‌షా· అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పాలిటెక్నిక్ కాలేజీ ఓల్డ్ సిటీ3 సంబంధించి ఉంది· వేర్ విల్ వి ఎండ్ సర్? యు మస్ట్ కంట్రోల్ దిస్ హౌస్· క్వశ్చన్ కి కనక్షన్ కావాలని చెప్పండి·

(అంతరాయం)

బయట మన పెన కార్టూన్స్ వేస్తున్నారు· వాటిని చూసుకోమనండి· క్వశ్చన్ ఏముంది? ఏమి అడుగుతున్నారు?

(శ్రీ బి జీవన్‌రెడ్డి నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఐ యామ్ అపీలింగ్ టు యు టు కేక్ యువర్ సీట్స్· అరవింద్ ఐ విల్ నేమ్ యు· కోదండ రెడ్డి గారు వారిని కూర్చోబెట్టండి· వారేమి మాట్లాడినా రికార్డులలోకి పోదు· మంత్రి గారు లేదని చెబుతున్నారు· కూర్చోండి·

(అంతరాయం)

డాక్టర్ పి·జి· రత్నయ్య:– అధ్యక్ష, మీ ద్వారా సభ్యులకు తెలియజేశాను· పాల్వంచ కాలేజీకి ఎ·ఐ·సి·టి· అప్రూవల్ ఇవ్వడం జరిగింది· కాని ఇంతవరకు ఆ కాలేజీని మంజూరు చేయడం జరగలేదని చెప్పాను· గౌరవ సభ్యులు ముడుపులు అదీ, ఇది అంటున్నారు· అలాంటివి ఈ గవర్నమెంట్‌కు అలవాటు లేదు· ఎవరు అమ్ముకుంటున్నారో, ఎవరు ముడుపులు తీసుకున్నారో యావత్ రాష్ట్రానికి తెలుసు· పాల్వంచలో కాలేజీ పెట్టలేదు· అన్‌కవర్డ్ రెవిన్యూ డివిజన్స్ ఎక్కడ్నైతే ఉన్నాయో అక్కడ మీరు కూడా అప్లయ్ చేసుకోండి· మీకు కూడా తప్పక ఇస్తాము· మీరు ఎక్కడయినా అన్‌కవర్డ్ రెవిన్యూ డివిజన్స్ ఉంటే అక్కడ పెట్టినట్లయితే ఈ సభ దృష్టికి తీసుకురండి మేము ఇస్తాము· ఇవ్వకపోతే అడగండి· ఫ్లోర్ లీడర్స్‌తో కలుపుకుని అన్ని రూల్స్, రెగ్యులేషన్స్ ఈనాడు అందరికీ తెలిసే విధంగా ప్రతి ఒక్కటీ కూడా ఏ రోజుకారోజు

పేపర్లతో వస్తున్నాయి. అన్‌కవర్డ్ రెవిన్యూ డివిజన్స్‌లో ఇవ్వడానికి మేము సిద్ధంగా
11.40 ఉన్నాము. ఈ క్వశ్చన్ కేవలం పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించి అడిగారు.
ఉ. నేను చెప్పాను. ఏదయినా ఉంటే ఇంకోసారి అడగండి. నేను జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

(అంతరాయం)

శ్రీ పి.రామస్వామి (మహారాజ్‌గంజ్):– మైనారిటీ కాలేజీలో మైనారిటీస్ ఉన్నారా, లేరా అంటే దానికి సమాధానం చెప్పలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రామస్వామి గారు మీరు కూర్చోండి.

(కాంగ్రెస్ శాసన సభ్యులు తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– మంత్రిగారు పరిశీలన ఇవ్వలేదన్నారు. ఎ.ఐ.సి.టి రికమెండ్ చేయాలంటే గవర్నమెంట్ రికమెండ్ చేయాలి. గవర్నమెంట్ రికమెండ్ చేసింది. మీద్వారా మనవి చేస్తున్నాను. ఈ ఇంజనీరింగ్ కాలేజీలేవయితే ఇచ్చారో దానికి తప్పకుండా ముడుపులు అందాయి. మేము ప్రూవ్ చేస్తాము.

(మైక్ తీసి వేయబడినది)

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి:– అది మీ అలవాటు.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– మైకు ఎందుకు కట్ చేశారు సర్? ఒక్కో రెవిన్యూ డివిజన్‌కు ఒక్కో కాలేజీ ఇస్తామని ఇవ్వకుండా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరేమి మాట్లాడినా రికార్డులోకి పోదు. మీరు కరప్షన్ గురించి మాట్లాడుతున్నారు. సజెషన్ ఇస్తారని మీకు మైక్ ఇస్తే మళ్లీ మొదలు పెట్టారు.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– సర్. ఫ్లోర్ లీడర్స్‌ని పిలవమనండి.

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– సర్, ఇక్కడ సమస్య చాలా క్లియర్‌గా ఉంది. ఎ.ఐ.సి.టి.ఇ. రికమెండ్ చేసింది. ప్రభుత్వం ఇంకా ఫైనల్‌గా డెసిషన్ తీసుకోలేదు.

మీ ద్వారా గవర్నమెంట్‌కి నా సబ్మిషన్· ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచి దీనికి సంబంధించి ఫైల్ మూవ్ చేస్తే క్లియర్ అవుతుంది· ప్రభుత్వం ఇంకా ఫైనల్‌గా డెసిషన్ తీసుకోలేదు· ఈ అనవసరమైన వర్క్ దేనికి? టైం వేస్ట్ కాకుండా చూడండి·

శ్రీ పాతూరు రామయ్య:– క్లియర్‌గా మంత్రిగారు చెబుతున్నారు· గవర్నమెంట్ ఇంకా నిర్ణయించలేదు· డెసిషన్ ఇవ్వలేదు· కాలేజీకి పర్మిషన్ ఇవ్వలేదని అంటున్నారు· ఇక్కడేమో ఫైల్స్‌లో ఉందని అందోళన చెందుతున్నారు· తమరి సమక్షంలో మంత్రిగారు ఫ్లోర్ లీడర్స్‌ని పిలిపించి ఆ కాగితాలు చూపిస్తే సరిపోతుంది· ఇంతటితో విరమిస్తే మంచిది· తరువాత సభ జరుగుతుంది·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మా సూచన సర్· గవర్నమెంట్ రికమెండ్ చేస్తేనే ఆల్ ఇండియా కౌన్సిల్ ఫేర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు పర్మిషన్ ఇస్తారు· రికమెండ్ చేయకుండా ఇవ్వడం లేదు· ఈ మధ్యకాలంలో ఒక ఎడ్యుకేషన్ సొసైటీకి గవర్నమెంట్ రికమెండ్ చేసింది· కోర్టు ఆర్డర్ వచ్చింది· ఎ·ఐ·సి·టి·ఇ·లో పర్మిషన్ దొరకలేదు· వారు ఎ·ఐ·సి·టి·ఇ· పర్మిషన్ గవర్నమెంట్ రికమెండ్ చేయకుండా ఇచ్చిందా? అది చెప్పాలి· ఇవన్నీ తెలియాలంటే చూపిస్తే తెలుస్తుంది· గవర్నమెంట్ ఇవ్వలేదన్నారు· సభ్యులు అడుగుతున్నారు· మైనారిటీస్ లేకుండా ఆదర్ క్యాస్ట్ వారికి కాలేజీ నడుపుకునే దానికి ఇచ్చారన్నారు· నిజం తెలియాలంటే ఫైల్స్ మా ముందు పెట్టాలి· ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశం ఏర్పాటు చేయమనండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గ్రామాలలో అప్పర్ క్యాస్ట్ వారు ఉండరా? మైనారిటీల పేర్లు కూడా అప్పర్ క్యాస్ట్‌కి సంబంధించి ఉండవచ్చు· గ్రామాలలో చర్చిలున్నాయి· వారు చర్చ్‌కు వెళతారు· టెంపుల్‌కి వెళతారు· అప్పర్ క్యాస్ట్ పేర్లున్నాయి· దానికేమి సమాధానం చెబుతారు? పేర్లను బట్టి క్యాస్ట్ తెలుస్తుందా? వారిని చర్చ్‌కి పోకూడదనవచ్చా? అప్పర్ క్యాస్ట్ వారు కన్వర్ట్ అయిన వారు చాలా మంది ఉన్నారు· టెంపుల్, చర్చ్ రెండిటికీ వెళతారు· మీరు చెప్పండి సొల్యూషన్·

شری محمد امان اللہ خان:۔ مجھے وقت دیجیئے۔ میں سمجھاؤنگا۔

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నాకు సమాధానం చెప్పండి· జనార్ధన్‌రెడ్డిగారు నేను పేర్లు ఇస్తాను· వారే క్యాస్ట్ క్రిందకు వస్తారో చెబుతారా? నేను లీస్ట్ ఇస్తాను· మీరు వాస్తవం చెప్పగలరా?

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– ఖమ్మం జిల్లా, పాల్వంచలో అప్పయ్య చేసిన వారు మైనారిటీలున్నారా, లేదా? తరువాత మైనారిటీ పేరు మీద ఇస్తే ఎ·ఐ·టి·ఇ· రికమెండ్ చేశారా? తరువాత మేనేజ్‌మెంట్ మారిందా? మారితే మీరు రికమెండ్ చేసిన దానికి కట్టుబడి ఉంటారా? లేకపోతే క్యాన్సిల్ చేస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అమానుల్లాఖాన్ గారు చెప్పినట్లు మైనారిటీ కాలేజీలో వేరే పేర్లు ఉంటే తీసి వేస్తారా? ఎవరిని తీసుకుంటారు? మైనారిటీ కాలేజీలో ముస్లిమ్స్ తప్పించి వేరే వారుంటే వారిని తీసి వేసి వేరే వారికి ఇస్తారా?

11.50 ఘ. Sri Asaduddin Owaisi:– Is the Hon'ble Minister kind enough to say that according to A.P. Education Act from 1992 onwards, whether there is any definition for minority? As far as my knowledge goes there is no such definition for minority. You are relying on the judgement given by the Supreme Court in a case pertaining to Kerala that the definition is open to various abuses. Kindly indicate definition. If you do not indicate definition anamolies will come up and abuses will come up. Let the Minister answer. It is open to everybody. People other than minorities are establishing governing councils and running colleges.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, కన్వర్టెడ్ క్రిష్టియన్స్ లేకపోతే కన్వర్టెడ్ మైనారిటీస్‌ను ఆ కమిటీలో చేర్చుతామని అంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఈ రోజు మైనారిటీస్ పేరు మీద వాళ్లు కాలేజీ శాంక్షన్ కోరుకోవడం జరిగింది. గవర్నమెంట్ యివ్వలేదని అంటున్నది. ఆ కమిటీలో అన్ని ఓ.సి. పేర్లు వున్నాయని ప్రతిపక్ష నాయకులు అంటున్నారు. అసలు మైనారిటీస్‌కు సంబంధించిన కాలేజీలు గవర్నమెంట్ ఈ విధంగా శాంక్షన్ చేయడం పద్ధతేనా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– శాంక్షన్ యివ్వలేదని చెప్పారు అమ్మా గవర్నమెంట్‌లో పెట్టామని అన్నారు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, కమిటీలో మార్చడానికి ప్రధాన ప్రతిపక్షం ఆలోచిస్తున్నప్పుడు ఒకసారి ఫ్లోర్ లీడర్స్‌కు హెల్ప్ చూపించమనండి.

శ్రీ సి.కృష్ణయాదవ్:– అధ్యక్షా, ప్రశ్న పాతపట్నంలోని , పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించి. అదే సందర్భంలో ఇంజనీరింగ్ కళాశాలను ప్రవేశ పెడతారా అనేది ప్రశ్న. ప్రశ్న ఎక్కడికో వెళ్లిపోతున్నది. జవాబు మంత్రిగారు చెప్పారు. పాల్వంచలో వున్న మైనారిటీ కాలేజ్ పేరు మీద మైనారిటీలు ఎవ్వరు లేరని ప్రతిపక్ష నాయకులు అంటున్నారు. ఆ కాలేజీకి ఎలా అనుమతి ఇచ్చారు? అనుమతి ఇచ్చారా, లేదా అని అడుగుతున్నారు. ఇంతవరకు మైనారిటీల పేరు మీద ఇంజనీరింగ్ కాలేజీలు కానీ, ప్రయివేట్ కాలేజీలు ఇచ్చిన సందర్భంలో రెండు పేర్లు అక్కడ వున్నాయి. ఇక్కడ ఓవైసీగారు అన్నట్లు డెఫినేషియన్ ఏమీ లేదు. ఆ మైనారిటీ సంస్థలు మనం

శ్రీమతి కె. జ్యోతిదేవి:- అధ్యక్షా, నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఇన్నోసెంట్ బోయీని చంపారు.

(ఇంటరప్షన్స్)

Sri Gade Venkat Reddy:- Sir, we have given you notice. I want to submit to you Sir...

Sri P.Ashok Gajapathi Raju:- Is it under Zero Hour or what? If he cannot mention in the Zero Hour, let him go.

Chairman:- He wants to mention something..

Sri P.Ashok Gajapathi Raju:- Is he making a submission to the Chair?

Sri Gade Venkat Reddy:- Not submission. We have already given a notice of Privilege motion in the morning. Sir, the Chief Minister, by misleading the House, has made a breach of privilege of the House. The Chief Minister has made a statement on the Floor of the House on 23-7-1998 with regard to free treatment to the white card holders. While addressing a press conference outside he stated that the Government was due to pay an amount of Rs.3.5 crores for the last two years to NIMS, while in fact the same was Rs.10.5 crores. He made a statement on the Floor of the House on that day that he has released about Rs.3.5 crores, whereas immediately on the same day the Director, NIMS has given a statement that nothing was released so far and that the amount due was Rs.10.5 crores. This is the privilege notice I have given. Already a notice was given. We request you to get this matter taken up, Sir. It comes under breach of privilege. According to Rule 148, "A member may, with the consent of the Speaker, raise a question involving a breach of privilege either of a member or of the House or of a Committee thereof." I have raised the issue under Rule 148, Sir.

Chairman:- Let the Speaker decide it. You have given a notice. Unless and until Speaker permits, you cannot speak. Let the Speaker decide.

12.20 మ. | Let the Speaker decide. మేటర్ రిఫర్ చేయడానికి స్పీకరు గారు పర్మిషను యిచ్చారా?

Sri Gade Venakta Reddy:- Sir, I had already given notice. It is deemed to have been given permission.

ఛైర్మన్:- స్పీకరు గారి దృష్టికి తీసుకువస్తాను.

Sri Gade Venkata Reddy:- Sir, Please permit me to raise the matter.

ఛైర్మన్:- స్పీకరు గారి డెసిషన్ తీసుకోనీయండి. సెక్రటరీ గారితో ఫైండవుట్ చేసుకోనివ్వండి. Let us go to the Zero Hour. ఈ మేటర్ ఎప్పడైనా రెయిజ్ చేసుకోవచ్చు. దానికి ప్రత్యేకమైన టైమంటూ లేదు. Speaker take a decision.

శ్రీ పి.జనార్దన్‌రెడ్డి: సి.ఎం.గారు చెప్పింది కరెక్టో డైరెక్టరు గారు చెప్పింది కరెక్టో తెలియాలి.

ఛైర్మన్:- సబ్జెక్టులోకి పోవడం లేదు. స్పీకరుగారి పర్మిషనుతో రెయిజ్ చేయమంటున్నాను.

Gade Venkata Reddy:- Sir, we have already given Notice and we have already spoken with the Hon'ble Speaker. Sir, it is upto the discrimination of the Speaker.

ఛైర్మన్:- స్పీకరు గారితో మాట్లాడాలండి. స్పీకరు గారి డెసిషన్ తీసుకుందాం అంటున్నాను. ప్రాబ్లం ఏమిటి?

Gade Venkata Reddy:- Sir, already we have given a notice. మేమేదో తమాషాకి యివ్వడం కాదు. Substance is there.

Chairman:- This will be decided by the Speaker.

Sri Gade Venkata Reddy:- Sir, Hon'ble Speaker has given us assurance. Kindly allow me to raise the issue.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి:- నేను ఒక ప్రివిలేజ్ మోషను యిచ్చాను. అధ్యక్ష్.

ఛైర్మన్:- వెంకటరెడ్డిగారిదానితో, బాటు మీది కూడా రెయిజ్ చేయవచ్చు.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి:- అది వేరు, యిది వేరు సార్.

ఛైర్మన్:- దానికి ట్రిమంటూ లేదు. స్పీకరు దృష్టికి తెస్తాను. తర్వాత రెయిజ్ చేయవచ్చు I will bring it to the notice of the Speaker.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- అధ్యక్ష్, ఇది శాంతి భద్రతలకు సంబంధించిన విషయం.

శ్రీమతి కె.జ్యోతీదేవి (మెట్‌పల్లి):- అధ్యక్ష్, నా నియోజకవర్గంలో...

శ్రీ ఎం.కోదండరెడ్డి:- అధ్యక్ష్, ఇది హోం మినిస్టరు గారు దయచేసి వినాలి. ఇది శాంతిభద్రతలకు సంబంధించిన విషయం.

(శ్రీమతి కె.జ్యోతీదేవి తమ స్థానం నుండి ముందుకు వచ్చి మాట్లాడటానికి ప్రయత్నించారు)

శ్రీమతి కె.జ్యోతీదేవి:- నా నియోజకవర్గంలో ఒక ఇన్సిడెంట్ బాయ్ ని.... ఏ

(అంతరాయం)

(శ్రీమతి కె.జ్యోతీదేవి తమ స్థానం నుంచి ముందుకు వచ్చి వెల్‌లో కూర్చున్నారు)

ఛైర్మన్:- కోదండరెడ్డి గారూ మీరు చెప్పండి వారికి.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, what is this? why the time of the House is being wasted like this? Please direct the House to be in order.

ఛైర్మన్:- వారిని వారి స్థానంలో కూర్చోమని చెప్పండి.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, I do not understand as to why the Floor Leaders are unable to control their Members. Everybody is wasting the time of this august House. Sir, they are creating problems with their indiscipline.

శ్రీమతి కె.జ్యోతిదేవి:- నా నియోజకవర్గంలో బుట్టకపు ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి.

(శ్రీ గాదె వెంకటరెడ్డి, డా.పి.వి.రంగారావు వెల్‌లోనికి వచ్చి శ్రీమతి కె.జ్యోతిదేవిని తమ స్థానంలోకి వెళ్ళి కూర్చోవలసిందిగా విజ్ఞప్తి చేశారు).

(అంతరాయం)

12.30 మ. ఛైర్మన్:- వారిని సీట్లో కూర్చోబెట్టండి.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి:- మైక్ ఇవ్వండి. మేము చెబుతాము.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సరెండర్ అయినవారిని ఎన్‌కౌంటర్లో చంపుతున్నారు. ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలేదు.

ఛైర్మన్:- జనార్ధన రెడ్డిగారూ వినండి. జీరో అవర్లో రెయిజ్ చేయడానికి మాత్రమే ఛాన్స్ ఉంటుంది. Sorry, I will not permit.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- మైక్ ఇవ్వండి సార్.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి:- మైక్ ఇవ్వండి.

ఛైర్మన్:- జనార్ధన్‌రెడ్డిగారూ.... ప్లీజ్ ... వినండి. ఒక అవకాశం ఇస్తాను. జీరో అవర్లో కోదండరెడ్డిగారికి బదులు ఆమెను మాట్లాడిస్తాను. జీరోఅవర్లో ఆమెను మెన్షన్ చేయమనండి. Instead of Kondanda Reddy Garu, she may be given an opportunity to raise her point. What I mean to say is, I will only allow one person to speak.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, as decided you are allowing only one person from one party to raise the matter the Zero Hour. Let us not waste time of the House. Let them qurrel among themselves and decided as to who will speak. Then only you will give them an opportunity to speak. In the meanwhile, you please ask the otHer party Members to speak.

(Interruptions)

(వెల్ వద్ద కూర్చున్న శ్రీమతి కె.జ్యోతిదేవిని శ్రీ ఎం.కోదండరెడ్డి, శ్రీ పి.వి.రంగారావు సముదాయించి తిరిగి ఆమె స్థానంలో కూర్చుండజేశారు)

శ్రీ పి.జనార్దన్‌రెడ్డి:- ముందు ఆమెను మెన్షన్ చేయనివ్వండి సార్.

శ్రీమతి కె జ్యోతిదేవి:- అధ్యక్షా, నా కాన్‌స్టిట్యుయెన్సీలోని విప్పపల్లిలో అమాయకుడైన ఒక యువకుడు భూమారాజు యాదవ్ అనే అతనిని దాచిపెట్టి సాయంత్రం అయిన తరువాత బూటకపు ఎన్‌కౌంటర్లో చంపారు. మొన్న ఈ ఇస్యూ వచ్చినప్పుడు మంత్రిగారు పేపర్ ఏదో చదివి వినిపించారు అతను మిలిటెంట్, నక్సలైట్ అని చెప్పారు. ఎక్స్‌గ్రేషియా ప్రకటించలేదు. దీనికి బాధ్యులయిన అధికారులను సస్పెండ్ చేయలేదు. అక్కడ గ్రామాలలో ఒక్క మనిషి కూడా ఉండలేని పరిస్థితి ఉంది. ఈ మారణహోమం పోవాలి. ఈ విషయం తప్పకుండా చర్చ జరగాలి. అక్కడ అమాయకులైన ప్రజలు బలవుతున్నారు. పోలీసుల చేతుల్లో ప్రతిఒక్కరు బలవుతున్నారు. గ్రామాలలో ఇది పెద్ద చర్చగా తయారయింది. ఈ విషయం చర్చించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడమే కాకుండా సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. అక్కడ మారణహోమం జరుగుతుంటే ఇక్కడ ఎ.సి.రూములలో కుంటూ మాట్లాడితే సరిపోదు. ఈ విషయంలో తప్పకుండా న్యాయం చేయాలి.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అధ్యక్షా, భూమిరాజు విషయానికి వస్తే ఈ విషయం ఒక మూడు నాలుగురోజుల క్రితమే శాసనసభలో లేవనెత్తడం జరిగింది. దానిమీద స్టేట్‌మెంట్ ఇచ్చాను వారు క్లారిఫికేషన్ అడిగితే కూడా చెప్పడం జరిగింది. ఆయన నక్సలైట్‌గా పనిచేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రిగారు వెళ్లినప్పుడు మందుపాతర పెట్టినవారిలో అతను కూడా ఒకడు. ఆ సమాచారం పోలీసులకు వచ్చింది. మిగిలినవాళ్లు తప్పించుకొన్నారు. అతను ఎన్‌కౌంటర్లో చనిపోవడం జరిగింది. ఆ వివరాలు చెప్పాను. వివరంగా చెప్పిన తరువాత క్లారిఫికేషన్ చేయవలసిన అవసరం లేదు. దీనిమీద చర్య తీసుకోవాల్సిన అవసరం లేదని తెలియజేస్తున్నాను.

شری اسد الدین اویسی:۔ پولیس غیر ضروری این کونٹر (encounter) کر رہی ہے۔

శ్రీ పి.జనార్దన్‌రెడ్డి:- సరెండర్ చేసిన తరువాత అమాయకుడిని తీసుకొని వెళ్లి చంపడం జరిగింది. అతనికి ముసలి తల్లిదండ్రులు ఉన్నారు. సరెండర్ చేసిన తరువాత చంపారు సార్.

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి:- ఎంక్వయిరీ చేయమనండి సార్.

(ఈ విషయంలో సరైన న్యాయం జరగలేదంటూ శ్రీమతి కె.జ్యోతీదేవి మరల వెల్ వద్దకు వచ్చి బైఠాయించారు)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సరెండర్ చేసిన తరువాత చంపారు. ఎక్స్‌గ్రేషియా ఇవ్వమనండి.

ఛైర్మన్:- గవర్నమెంట్ డెసిషన్ చెప్పారు.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- గవర్నమెంట్ ఒకసారి ఆన్సర్ చేయడం జరిగింది. రెండవసారి రెయిజ్ చేస్తున్నారు. అతను సరెండర్ కాలేదు. కావాలంటే ఎవరు సరెండర్ అయ్యారు అనే వివరాలు చెబుతాను. నేను క్లారిఫికేషన్ ఇచ్చిన తరువాత కూడా దీనిద్వారా లిక్ పొందాలని వారు చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- ఎంక్వయిరీ చేయమనండి. వారివద్ద సమాచారం ఉందని అంటున్నారు కదా. తెలుస్తుంది. దీనిమీద ఎంక్వయిరీ చేయమనండి.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, raising the issues repeatedly and sending Members to the Podium, stalling the proceedings and ultimately throwing the House into disorder is not a good thing. Sir, what is this. Sir, This tnis is nothing but irresponsible behaviour. Sir, if you want to suspend the Lady Member then tell me I will certainly move a resolution for that.

(గౌ.డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ మెంబర్‌ను ముందు సీట్లో కూర్చోబెట్టండి.

(కాంగ్రెస్ ఐ గౌరవసభ్యుడు శ్రీ ఎం.కోదండ రెడ్డి తమస్థానం నుండి లేచివచ్చి శ్రీమతి కె.జ్యోతీదేవి తమస్థానంలోకి వెళ్ళి కూర్చునేందుకు ప్రయత్నం చేసారు)

జ్యోతీదేవిగారూ లేవండమ్మా ప్లీజ్ కోదండరెడ్డిగారూ, ప్లీజ్ చివరిసారిగా మీకు అపీల్ చేస్తున్నాను.

శ్రీ శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ఆమె ఆవేదనను అర్థం చేసుకోండి సార్.

శ్రీ డి.నాగేందర్:– ఆమె ఆవేదనన్ను అర్థం చేసుకోండి. ఆ తరువాత మీరు యాక్ట్ తీసుకోండి.

12.40 మ.

(అంతరాయం)

శ్రీ పి.అశోకగజపతిరాజు:– అక్కడ వారు నవ్వుతూ తమ మెంబర్స్‌ని ఆమె దగ్గరికి పంపిస్తూ ఉంటే ఎలా?

(అంతరాయం)

శ్రీ కె.రామకృష్ణ (అనంతపూర్):– హౌస్ ఆర్డర్‌లో ఉంటే మాట్లాడతాను... ఆవిడ కొత్త మెంబర్. ప్రోసీజర్ తెలిసి ఉండదు. వారు చెప్పినా వినడం లేదు.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి:– ఎక్స్‌గ్రేషియా ఇప్పించమనండి. ఒక మహిళా శాసనసభ్యురాలు ఆవేదనతో అడుగుతూ ఉంటే ఇవ్వడంలేదేంటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నాగేందర్‌గారూ మీరు కూర్చోండి....

శ్రీ కె.రామకృష్ణ:– ఇది అత్యంత ప్రధానమయిన సమస్య....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు ఆలోచిస్తామని అన్నారు. పరిశీలిస్తామని అన్నారు. జీరో అవర్ కానివ్వండి.

శ్రీ పి.జనార్థన్‌రెడ్డి:– లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇప్పించమనండి.

(అంతరాయం)

శ్రీ ఎ.మాధవరెడ్డి:– నేను మొదలే చెప్పాను. మొన్ననే డిస్కస్ చేశాము. ఈ కాంగ్రెస్ పార్టీవారిని చూస్తూఉంటే ఒక సామెత గుర్తుకు వస్తుంది. ఒక పబ్లిక్‌కి 12 అరకలుంటే ఆరయినా నడుస్తాయట, లేదా మూడయినా నడుస్తాయిట. 26 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు ఉన్నారు. ఇక్కడకు వచ్చింది 13 మంది. ఎడేనిమిది మందిలో సమన్వయం లేదు. ఇక శాంతిభద్రతల గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి ఎక్కడిది?

శ్రీ కె.రామకృష్ణ:– అధ్యక్షా, ఇది రాష్ట్రంలోని 50,000 మంది ఎయిడెడ్ ఎంప్లాయీస్‌కి సంబంధించిన సమస్య. 20,000 మంది ఎయిడెడ్ ఎంప్లాయీస్ ఛలో అసెంబ్లీ పేరుతో రాజధానికి వచ్చారు.

(అంతరాయం)

అధ్యక్షా, వారు మధ్యలో మాట్లాడుతున్నారు.... ప్రజా సమస్యలు మాట్లాడుతూఉంటే...

(శ్రీమతి కె.జ్యోతీదేవి 'వెల్' నుండి పోడియంవద్దకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ పి.అశోక్ గజపతిరాజు:- ఇంతవరకూ నమ్యలాటగా జనార్ధన్‌రెడ్డిగారు తీసుకుపచ్చారు. చూడండి. వారు ప్రతి అంశం మీద ట్రిమ్ వేస్ చేస్తూ ఉన్నారు.

Mr.P.Janardhan Reddy is personally engineering all this unparliamentary behaviour. ఈ హౌస్ బిజినెస్ ట్రాన్‌జాక్షన్స్ చేయకూడదని ప్రతీ అంశం మీద ఇలా చేస్తూ ఉన్నారు. ఇది ఏమిటి? Is this the way to behave in the House? If he cannot control his party Members...

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధనరెడ్డిగారూ, ఆమెను సీటోకి కూర్చోమనండి.

(కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ డి.నాగేందర్ పోడియం వద్దకు వచ్చారు)

శ్రీ పి.అశోక గజపతిరాజు:- ఆయన చేతకాకపోతే చెప్పమనండి. మేము ఆవిడను సస్పెండ్ చేస్తాము. మా మెంబర్ రౌడీలా బిహేవ్ చేస్తుందని వారిని చెప్పమనండి. నేను సస్పెండ్ చేస్తాను. ఇది ఏమిటి. అర్ధం, పర్ధం ఉండాలి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అశోక గజపతిరాజుగారు మూవ్ ఎ మోషన్ టు సస్పెండ్ హిర్.

Sri P.Ashok Gajapathi Raju:- There are other Members who are not in their seats. Shall I move motion for them also? All the Congress Party Members are not in their seats. Shall I move motion on all of them, కౌల్ అండ్ షక్ధర్‌లో ట్రిమ్ ఎలా వేస్ చేయాలో చదివి వినిపించమంటే ఎలా? is be going to ask his party Member to resume her seat or not? You are a leader. You decide it.

శ్రీ డి.నాగేందర్:- అన్‌పార్లమెంటరీ బిహేవియర్ అని అంటున్నారు. ఒక స్త్రీ ఆవేదనను అర్ధం చేసుకోవడం లేదు.

Sri P.Ashok Gajapathi Raju:- This is nothing but an unparliamentary behaviour. Let the leader say that he cannot control his Members then I will move motion for suspension on the Congress Party Members who are not is the seats. This is not the way to run the House.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కంట్రోల్ చేయండి. జనార్ధన్‌రెడ్డిగారు ఆమెను సీట్లోకు కూర్చోమనండి.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- వారికి మైక్ ఇస్తారు. మాకు మైక్ ఇప్పించరా? ఈ ముఖ్యమంత్రి హోమ్ మినిస్టరు అన్యాయంగా.....

(అంతరాయం)

శ్రీ ఎ.మాధవరెడ్డి:- నేను క్లియర్‌గా వారికి సమాధానం చెప్పాను వారు ఉన్నది ఎడెనిమిది మంది. డిల్లాలో మీటింగ్ అయితే తన్నుకు వచ్చారు. లాఠీఛార్జ్ అయింది. గాంధీభవన్‌ని తగులబెట్టుకున్నారు. ఇక్కడ కూడా ఎడెనిమిది మంది తగులబడితే మేము ఏమి సమాధానం చెబుతాము. ఇక వారు లా అండ్ ఆర్డర్ గురించి ఏమి మాట్లాడతారు. వారు నలుగురు కలిస్తే తగాదా పెరుగుతుంది. వారిది వారికే అవుతుంది. వారిని వారు కంట్రోల్ చేసుకొనివారు ఇక లా అండ్ ఆర్డర్ గురించి ఏమి మాట్లాడతారు? వారి మెంబర్‌ని వారు కంట్రోల్ చేసుకోరు. ఎక్కడ సమావేశం జరిగినా లాఠీఛార్జ్ తప్పదు. పోలీస్‌వారు...

(అంతరాయం)

హాస్పిటల్‌పాలవుతున్నారు. అది కాంగ్రెస్‌వారి సంస్కృతి. మొదలు వారి మెంబర్‌ని కంట్రోల్ చేసుకోమనండి.

(అంతరాయం)

వారు అడిగే ప్రశ్నలన్నింటికి సమాధానం చెబుతాను. దేనికి వెనుకకకు పోను. ఈ ప్రభుత్వం భయపడదూ? భయపడవలసిన అవసరంమూ లేదు. ప్రతీదానికి సమాధానం చెబుతాము. వెనుకకు పోయే పరిస్థితి లేదు.

(అంతరాయం)

(కాంగ్రెస్ శాసనసభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడినాగారు)

Sri P.Ashok Gajapathi Raju:- If the Floor Leaders are really interested in running this august House, Iam willing to suspend all Congress PartyMemberswho are not in their seats. This is not the way to run the House.

(కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ డి.నాగేందర్, శ్రీ ఎస్.సాంబయ్య, శ్రీ ఎన్.వరదరాజులురెడ్డి, శ్రీ ఎం.శిఖామణి, శ్రీ ఆర్.వెంకటరెడ్డి వోడియంవద్ద కూచ్చున్నారు)

శ్రీ ఎ.మాధవరెడ్డి:- నక్సల్స్‌ట్లు చనిపోతే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలనే సంస్కృతికి వారు వస్తే ఇక నేను ఏమి చేస్తాను. నక్సల్స్‌లే చనిపోతే ఎక్స్‌గ్రేషియా ఇవ్వమంటున్నారా? వారి ఆ మాటలకు ప్రజలెవరూ క్షమించరు.

(అంతరాయం)

Mr.Deputy Speaker:- Please take your seats..I have to run the House.

Sri P.Ashok Gajapathi Raju:- I have made my intention very clear. I am willing to suspend the whole Congress Legislature Party Members who are indulging and consistently indulging in filibustering and seeing that this House does not run. I am willing to move a resolution.

12.50 ప్ర. | శ్రీ డి.నాగేందర్ శ్రీ ఎస్.సాంబయ్య, శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డి, శ్రీ ఎం.శిఖామణి, శ్రీ ఆర్. వెంకటరెడ్డి తిరిగి స్థానాలకు వెళ్ళారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభ్యులు తమ తమ స్థానాల్లోకి వెళ్ళి కూర్చోండి. జ్యోతి దేవి గారు మీరు కూడా మీ స్థానంలోకి వెళ్ళి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, మాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. ఒక నిమిషము...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కూర్చోండి.

ప్రభుత్వ ప్రతిపాదన::
శ్రీమతి కె.జ్యోతిదేవి సస్పెన్షన్ గురించి

Sri P.Ashok Gajapathi Raju:- Sir, I beg to move: "That under Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, Smt K.Jyothi Devi be suspended from the service of the House for the day."

Mr.Deputy Speaker:- Motion moved. The question is: "That under Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, Smt K.Jyothi Devi be suspended from the service of the House for the day.

(Pause)

The motion was adopted and Smt K.Jyothi Devi was suspended from the service of the House. I am appealing her to leave the House.

(At this junoture, women marshalls entered the House)

శ్రీ కె.సి.దివాకర్‌రెడ్డి:- అధ్యక్షా, ఏమిటిది? ఈ మార్షల్స్ ఎందుకు?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను హౌస్‌ని నడిపించాలి. ఉన్న సమయం అంతా మీకే (కాంగ్రెస్) సరిపోతోంది. నేను అనేక పర్యాయాలు మీవారందరికీ అప్పీల్ చేశాను. అశోకగజపతిరాజు గారు మోషన్ మూవ్ చేసిన తరువాత కూడా నేను అప్పీల్ చేశాను.

(అంతరాయం)

శ్రీ కె.సి.దివాకర్‌రెడ్డి:- ఈ పద్ధతి మంచిది కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి అందరూ కూర్చోండి. హౌస్ నడిపించాల్సి ఉంది.

(అంతరాయం)

శ్రీమతి ఎన్·లక్ష్మీపార్వతి:– ఒక మహిళను సస్పెన్షన్ చేస్తున్నారు· ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పకుండా ఆమెను సస్పెండ్ చెయడమేమిటి· ఎక్స్‌ప్లెయిన్ ఇవ్వకపోతే ఇవ్వకపోయారు యింక్రిమెంట్ అయినా పెండింగ్‌లో

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి· హౌస్ రూల్స్ సభ్యుని సస్పెండ్ చేసిన తరువాత ఎవరూ కామెంట్ చేయరాదు·

(అంతరాయం)

శ్రీ పి·జనార్దన్‌రెడ్డి – మేము వ్యాలిస్ట్ ఇవ్వాలనుకుంటున్నాము

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు వ్రాతపూర్వకంగా లేక ఒరల్‌గా ఇవ్వాలనుకుంటున్నారా

(అంతరాయం)

(శ్రీమతి లక్ష్మీపార్వతి గారు శ్రీమతి జ్యోతిదేవి గురించి మాట్లాడి, తీసుకువెళ్ళకుండా అడ్డుకున్నారు)

Sri D.Nagender:- He is talking about the Home Guards

(Interruptions)

Sri P.Ashok Gajapathi Raju - Is what the Jawan we to be used? what is this. This is not the way to run the House. They are misusing the mike.

శ్రీ పి·జనార్దన్‌రెడ్డి:– సెక్రటరీ, కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ కొంత శ్రీమతి కె జ్యోతిదేవి గారు ఎస్కలేషన్ అడిగారు. ఇది అవేలబుల్ అన్నారు. కొంతమంది ఎంపీలకు ఇస్తే ఇతరులకు ఇవ్వరా అని అడిగారు. రాష్ట్ర పోలీసు కానిస్టేబుల్ గారు ఎన్నికలకు కూడా ఈ రేషియో పాటించారు. ఇది ఇవ్వాలంటే ప్రభుత్వానికి చెప్పగలిగితే ఇవ్వాలని అని కోరారు. అయినప్పటికీ ఇవ్వలేదు. ప్రభుత్వం లేదు ప్రతిపక్షాలు అన్న వివక్షత లేకుండా ఎవరు కోరినా ఇవ్వాలని మేము చెప్పాము. అధికారులతో మాట్లాడి ఇప్పిస్తాము.

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్:– అధ్యక్షా, అశోకగజపతి రాజు గారు ఫ్లోర్ బిహేవియర్ మంచిది కాదని చెప్పారు. ఆయన క్షమాపణ చెప్పాలి.

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నాకు మైక్ ఇవ్వండి.

Sri P.Ashok Gajapathi Raju:- What is his protest? How can you give the mike to him. Should the whole House listen to him? This is not the way to run the House.

Mr.Deputy Speaker:- I am appealing to the suspended Member to withdraw from the House.

(Interruptions)

Let the marshalls take her out

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు:– రూల్స్ ప్రకారంగా సస్పెండ్ అయిన సభ్యుడు,సభ్యురాలు హౌస్‌లో ఉండకూడదు.

1.00 మ.

(అంతరాయం)

ఎన్నిసార్లు చెపుతారు? ప్రతిరోజు ప్రొటెస్ట్ చేస్తాము అంటారు. వాకౌట్ చేస్తామంటారు. ఆమెను సస్పెండు చేయడం జరిగింది. తరువాత కూడా ఎందుకు అడ్డుకుంటున్నారు? ఆమెను పోనీయండి.

(అంతరాయం)

సస్పెండు అయిన వారు హౌస్‌లో వుండకూడదు. ఆమెను అడ్డుకోవడం సబబుకాదు. ఆల్‌రెడీ సస్పెండు చేయడం జరిగింది. Don't provoke them.

(Interruptions)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నిన్న కన్నా లక్ష్మీనారాయణగారు మీరు హౌస్‌ను సరిగా నడపడంలేదని అంటే దాని మీద మీరు ఆ మాటలను విత్‌డ్రా చేసుకోవాలని అన్నారు. ఈ రోజు అశోక గజపతిగారు ఫెయిర్ బిహేవియర్ బాగలేదని అన్నారు. దాని మీద అశోక గజపతిగారిని ఆ మాటలు విత్‌డ్రా చేసుకోమనండి. ఈ విధంగా వారు అనడం బాగాలేదు. ఆ మాటలు సిగ్గుచేటు. కనుక ఆ మాటలను విత్‌డ్రా చేసుకుని తమకు క్షమార్పణ చెప్పాలి. జ్యోతక్క ఏవిషయమ్మెతే రైజ్ చేశారో ఆవిషయం గురించి వాళ్ల దగ్గర సరెండర్ చేసిన తరువాత ఎన్‌కౌంటర్ పేరు పెట్టి మర్డర్ చేయడం జరిగిందని. అందుగూర్చి ఆమె స్టేట్‌మెంట్ చేస్తే, ఈ విధంగా మీరు మీకు మందబలం వుందికదాని, బలవంతంగా బయటకు పంపడం ప్రజలు చూస్తూనే వున్నారు. ముఖ్యమంత్రిగారన్నట్లుగా ప్రజలు మాస్తున్నారు. ప్రజలు వాళ్లకు బుద్ధి చెపుతారు. శాంతిభద్రతల విషయంలో, అవినీతిని అరికట్టే విషయంలోనూ, ఈ ప్రభుత్వమే అవినీతి పనులు చేస్తున్నది. ఒక మహిళను అనవసరంగా, అన్యాయంగా హౌస్ నుండి సస్పెండు చేసి బయటకు పంపడాన్ని గూర్చి మేము స్టేటెస్టు చేస్తూ, వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులందరూ సభనుండి వాకౌట్ చేశారు).

(అంతరాయం)

శ్రీ పి.అశోక గజపతి రాజు:– తమరు చాలా విశాల హృదయం కలవారు. ఈ సభ టైమును వృథాచేస్తున్నది మొత్తం కాంగ్రెసు పార్టీవారేనని తమరికి తెలియనిదికాదు, ఈ సభకు తెలియనది కాదు. అయినా కూడా మీరు విశాల హృదయంతో వూరుకుంటున్నారు. నేను కూడా నా ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తూ వారందరిని సస్పెండు చేసినా అంగీకరిస్తానని తమకు మనవి చేస్తున్నాను. తమరికి విశాల హృదయం కనుక ఒక్కరిని సస్పెండు చేశారు. కానీ వారు మీ విశాల హృదయాన్ని ఏవిధంగా స్వీకరించారో చూశారు కదా? There is an old faying in urdu " జూతోంకా దేవతా బాతోంసే నై మాన్తా అని అంటే తప్ప వారు చెప్పేది ఏమీ లేదు. ప్రతి నిమిషం టైమును వేస్ట్ చేస్తున్నారు. దయచేసి తమరు ఈ సత్యాన్ని గమనించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి:– అధ్యక్షా, భూమారాజు ఎన్‌కౌంటర్ విషయంలో నేను మొన్ననే వారు రైజ్ చేయగానే విషయాలన్నిటినీ వివరంగా చెప్పడం జరిగింది. అయిన ఎన్ కౌంటర్‌లో చనిపోయాడని చెప్పడం జరిగింది. అంతేకాకుండా 5, 6 రోజులుగా లా అండ్ ఆర్డర్ మీద డిస్కస్ చేయాలని, కాంగ్రెసువారిని,, ఇతర ప్రతిపక్షాల శాసన సభ్యులనుండి వారి సలహాలు అడిగి తెలుసుకుని రాష్ట్రంలోని శాంతిభద్రతలను ఏవిధంగా కాపాడాలన్న ఆలోచనలోవున్నాను. అయితే నేను దీని మీద డిస్కషను పెడితే, వాళ్లు కేవలం తమ

రాజకీయ లబ్ధిని పొందాలన్న ఉద్దేశ్యంతో వున్నారు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన వారికి నష్టపరిహారం యివ్వమనడం విచారకరమైన విషయం. అసలది అడిగే విషయమేనా? ఈ కాంగ్రెసు పార్టీవారు కేవలం తమ రాజకీయ లబ్ధి కోసమే, ఈ విషయాన్ని యిక్కడ రైజ్ చేసి వాకౌట్ చేయడం జరిగింది. వాళ్ల సంస్కృతి అంతా ఇందులో కనపడుతోంది. ఎందుకంటే శాంతిభద్రతల గురించి మాట్లాడితే వాళ్ల బండారం బయట పడుతుందని ఇలా చేస్తున్నారు. ఎందుకంటే ఎక్కడ సమావేశం జరిగినా, లాఠీ చార్జీలకు గురయ్యేది, హాస్పటల్స్ పాలు అయ్యేది కాంగ్రెసు వారే. వాళ్లలో వాళ్లే తన్నుకుంటారు. మొన్న గాంధీ భవనం తగలబడింది. ఇక్కడ అసెంబ్లీలో కూడా చూస్తే, వున్న 7, 8 మందికే ఏకాభిప్రాయంలేదు.

జీరో అవర్

శ్రీ కె.రామ కృష్ణ:– అధ్యక్షా, చివరికి ఇప్పటికైనా అవకాశం వచ్చింది. అధ్యక్షా, ఈ రోజు హైదరాబాదు నగరంలో యాక్షన్ కమిటీ ఆఫ్ ఎయిడెడ్ ఎంప్లాయీస్ అసోసియేషన్స్ ఆధ్వర్యాన దాదాపు 20 వేల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్స్, ఇతర ఎయిడెడ్ ఎంప్లాయీస్ అందరూ కూడా యిక్కడికి రావడం జరిగింది. వాళ్లు జూన్ 30వ తారీకు నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్స్ కార్యాలయాల ముందు ధర్నాచేస్తున్నారు. వారు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం నిమిత్తం ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వంపైన వివిధ రకాలైన ఒత్తిడులను తెస్తున్నారుఅందులో ముఖ్యంగా 1997 డిసెంబరు నుంచి అనేక వేల మంది టీచర్స్‌కు ఇప్పటికి కూడా జీతాలు యివ్వలేదు. మంత్రిగారికి కూడా ఈ విషయాలు తెలుసు. ఇతర ఉద్యోగులకు ఎలాగైతే విద్యాసంస్థలలో ఏవిధంగా వేతనాలు చెల్లిస్తున్నారో అదే విధంగా వీరికి కూడా ఓపెన్ బడ్జెట్‌లో వేతనాలు యివ్వవలసిందిగా వారు కోరుతున్నారు. అదే విధంగా దాదాపు 100 కోట్ల రూపాయలు అనేక సంవత్సరాలుగా పేరుకుపోయిన ఎరియర్స్ యివ్వాల్సి వుంది. అవి కూడా వారికి యివ్వాలని కోరుతున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను తీర్చనలసిందిగా వారు కోరుతున్నారు. ప్రభుత్వ కాలేజీలలో, స్కూల్స్‌లో ఏవిధంగా మెడికల్ రీఎంబర్స్ మెంట్ వుందో అలాగే వీరికి కూడా దానిని వర్తింప చేయవలసిందిగా వారు కోరుతున్నారు. మెడికల్ ఇన్‌వాలిడేటీని గూర్చి కూడా వారు కావాలని అడుగుతున్నారు. ఆ స్కీమును కూడా వారికి వర్తింపచేయాలి. అలాగే టీచర్స్ పి.ఎఫ్. అన్నది, జి.పి.ఎఫ్‌గా మార్చి వారికి యివ్వలసిందిగా కూడా కోరుతున్నారు. ప్రభుత్వ కళాశాలలకు, విద్యా సంస్థలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించబడుతున్నాయో అలాంటి సౌకర్యాలన్నీ కూడా వీరికి కల్పించవలసిందిగా వారు కోరుతున్నారు. ఎందుకంటే వారు నిర్వహించే విధులనే వీరు కూడా నిర్వహిస్తున్నారు. 2ని వేల మంది తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ హైదరాబాదుకు రావడం జరిగింది. ముఖ్యమంత్రిగారు వారి న్యాయమైన కోర్కెలకు స్పందించి, తగు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె.ఇ.ప్రభాకర్:- అధ్యక్షా, ఈ మధ్యనే ఎయిడెడ్ ఉపాధ్యాయులకు బ్యాజరీ ద్వారా నెల, నెల జీతాలు ఇవ్వాలని క్యాబినెట్ సబ్ కమిటీ రికమెండు చేసింది. ఈ విషయాన్ని 3 నెలల లోపల సమగ్రంగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోగలమని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, విచారణ అవసరం లేదు. వారికి నెల నెల జీతాలు ఇవ్వమనండి.

(అంతరాయం)

శ్రీ కె.ఇ.ప్రభాకర్:- అధ్యక్షా, క్యాబినెట్ సబ్ కమిటి వీళ్ళకు జీతాలు బ్యాజరీ ద్వారా ఇవ్వడానికి రికమెండ్ చేసింది. అయితే 1, 2 నెలలు టైము అడుగుతున్నాము. గౌరవ సభ్యులు ఇది పరిగణనీలోకి తీసుకోవాలని జీతాలు అందేటట్లు ఏర్పాటు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు మళ్ళీ ఏమైనా చెబుతారా?

శ్రీ కె.ఇ.ప్రభాకర్:- అధ్యక్షా, బ్యాజరీ ద్వారా వీళ్ళకు జీతాలు ఇస్తే వీళ్ళు అడిగిన డిమాండ్లు అన్నీ చాలా వరకు పరిష్కారం కావడానికి అవకాశం వుంది అని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్.వెంకట వీరయ్య:- అధ్యక్షా, ఈ సంవత్సరం ఇంటర్‌మీడియట్ బోర్డు పరీక్షా ఫలితాలు వచ్చిన దగ్గర నుంచి విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్రమైన ఆందోళనతో ఉన్నారు. గత సంవత్సరం పేపరు లీక్ కావడం ఈ సంవత్సరం పరీక్షా పత్రాల్లో మెమొరాండంలో కూడా చాలా తప్పులు రావడం కూడా జరిగింది. ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన వ్యాల్యుయేషన్ విధానం వల్ల కూడా విద్యార్థులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. జంబ్లింగ్ విధానంలో కూడా విద్యార్థులకు పరీక్ష నెంబర్లు ఎక్కడ ఉన్నాయో నెంబర్లు ఎక్కడ ఉన్నాయో తెలియక పోవడం ఇబ్బంది పడడం కూడా జరిగింది. ఈ విధానాన్ని మొదట సప్లిమెంటరీ పరీక్షలో ప్రవేశపెట్టి తరువాత పబ్లిక్ పరీక్షలో ప్రవేశపెట్టినట్లయితే బాగుండేది. ఆరకంగా చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా అసౌకర్యానికి గురికావడం జరిగింది. ప్రతి సంవత్సరం మెమోలు తయారు చేస్తున్న సంస్థకు కాకుండా ఈ సంవత్సరం అవగాహనలేని సి.ఎం.సి. అనే ఒక సంస్థకు అప్పగించడంవలన వాళ్ళు కంప్యూటర్‌కి వర్కు లోడు ఎక్కువ ఉందని చెప్పి వారు వేరే సాఫ్ట్‌వేర్‌కు సబ్ లీజ్‌కు ఇవ్వడంవల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. గత

సంవత్సరం 20 వ్యాల్యుయేషన్ సెంటర్స్‌కు ఇస్తే ఈ సంవత్సరం 10 సెంటర్సుకే ఇవ్వడం వలన కొంత తప్పు రావడానికి అస్కారం ఏర్పడింది. ప్రతి సంవత్సరం రోజుకు 30 పేపర్లు దిద్దితే ఈ సంవత్సరం 60 నుంచి 100 పేపర్లు దిద్దడం వలన కొంత ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చింది. ఈ నాడు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్‌మీడియట్ బోర్డులో జరిగిన అవకతవకలపైన పూర్తి న్యాయ విచారణ జరపాలని చెప్పి డిమాండు చేస్తున్నారు. కంప్యూటర్లు తప్పులవలన కూడా తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు. గత సంవత్సరం ఇంటర్‌మీడియట్ బోర్డులో మొదటి సంవత్సరం విద్యార్థికి ఒక సబ్జెక్టులో 95 మార్కులు వస్తే ఈ సంవత్సరం కంప్యూటర్లో 5 మార్కులు రావడం జరిగింది. తిరిగి పాత మెమోలను అదే రకంగా పంపిస్తున్నారు. అందుకని రివాల్యూయేన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నాను. అదే విధంగా రికౌంటింగ్ అప్లయి చేసుకొన్న వారికి కూడా ఈ విద్యా సంవత్సరం నష్టం పోకుండా వెంటనే తగు చర్య తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మళ్ళీ బడికి కార్యక్రమంలో ఉన్న విద్యార్థులకు సక్రమంగా లేక ఇబ్బంది పడుతున్నారు. సీట్లు పెంచాలని దానికి ప్రభుత్వం ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. 6, 7 తరగతుల వారికి హాస్టల్ ప్రవేశంలో అసౌకర్యం కల్పించడంవల్ల ఇబ్బంది జరుగుతుంది, 3,4 తరగతుల విద్యార్థులకు కూడా ప్రవేశం సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా గౌరవ సభ్యులు మూడు డిపార్ట్‌మెంట్లును కలవి ప్రశ్న అడిగినారు. బోర్డు ఆఫ్ ఇంటర్‌మీడియట్ ఎగ్జామినేషన్సులో నిర్వహించే విధానంలోని లోపాలు గురించి ప్రస్తావించారు. వాటి అన్నిటిని రి ఎగ్జామిన్ చేస్తున్నాము. We are once again re-examining the jumbling system since there are some complaints from certain sections of the society. ఇవి అన్నీ కూడా పూర్తిగా పరిశీలించిన తరువాతనే కంటిన్యూ చేయాలని ఆలోచనచేస్తున్నాము రివాల్యుయేషన్ సంబంధించి కాని మెమోరాండం ఆఫ్ మార్కుల సంబంధించి కాని స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సు ఉన్నట్లయితేన తప్పకుండా వాటిని ఎగ్జామిన్ చేసేదానికి అవకాశం ఉంటుందని చెప్పి తమరి ద్వారా మనవిచేస్తున్నాను. ఇంటర్‌మీడియట్ బోర్డును రిఆర్గనైజ్ చేస్తున్నాము. గతంలో జరిగిన చేదు అనుభవాలను దృష్టి పెట్టుకొని ఇకముందు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా జాగ్రత్తలు తీసుకొనబడుతున్నాయని చెప్పి తమరి ద్వారా తెలియచేస్తున్నాను. దాదాపు లక్షా 5 వేల మంది బాలబాలికలు మళ్ళీ బడికి కార్యక్రమంలో చేర్పించారు. వాళ్లకి ఇంటెన్సివ్ కోచింగ్ ఇవ్వడం జరిగింది. వాళ్ల అందరికి పాఠశాలలో అవకాశం కల్పించమని అడుగుతున్నారు. ఈ సందర్భంగా ఒక విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు విద్యార్థి సంఘాలకు తెలియచేస్తున్నాను. బయట కొన్ని విద్యార్థి సంఘాలు ప్రభుత్వం నిర్ణయం తీసుకోకముందే నిర్ణయాలు తీసుకొన్నట్లు భావించి అందోళన చేస్తున్నారు. అది సరైన విధానం కాదని మీ ద్వారా గౌరవ సభ్యులకు

తెలియచేస్తున్నాను. హాస్టల్సును రద్దు చేయడం లేదు. రిగ్యూపింగు చేయడం లేదు కొత్త రెసిడెన్షియల్ పాఠశాలలను మాత్రమే మేము ప్రారంభిస్తామని ఈ సభలో ముఖ్యమంత్రిగారు ఎప్పుడో తెలియచేశారు. ఇప్పుడు కొన్ని విద్యార్థి సంఘాలు సాంఘిక సంక్షేమ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్సును రద్దు చేస్తునట్లుగా అంధోళన చేస్తున్నారు. వారు మేకు అనుబంధ సంఘాలుగా పనిచేస్తున్నాయి వారిని గ్రైదు చేయవలసిందిగా కోరుతున్నాను. హాస్టల్సును రద్దు చేసే ప్రసక్తి లేదని, హాస్టల్సులో అడ్మిషన్సుకు ఎలాంటి రిష్ట్రిక్షన్ పెట్టలేదు. 6, 8 తరగతుల వాళ్లకి మాత్రమే ప్రియారిటీ ఇవ్వమని అన్నాము. మళ్లీ బడికి కార్యక్రమంలో పిల్లలు ఎవరైతే వచ్చారో వాళ్ల అందరికి హాస్టల్సులో అడ్మిషన్సు కల్పించడంలో ప్రియారిటీ ఇవ్వమన్నము తప్ప అడ్మిషన్సు రిజక్టు చేయమని చెప్పలేదు. అంతేకాకుండా మళ్లీ బడికి వచ్చే విద్యార్థులు అందరికి హాస్టల్‌లో అడ్మిషన్ చేసుకొనే విషయం ఆలోచనలో ఉన్నది. ఈ విద్యా సంవత్సరం నుంచి 30 వేల అదనపు సీట్లు హాస్టల్సులో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

1.20 మ. | శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– స్పీకర్ సార్, మన హైదరాబాదు నగరానికి సమీపంలో చారిత్రాత్మకమైన గోల్కొండ కోట వుంది. అది ఒకపుడు మతసామరస్యానికి ప్రతీక అనే విషయాన్ని మనం తెలుసుకోవాలి. ఆనాడు గొల్కొండ కోట వుండి.

గొల్కొండ తానాషా దగ్గర అక్కన్నమాదన్నలు సేనాధిపతి పదియు మంత్రిగా పని చేయడం జరిగింది. వారి కాలంలో మసీదులకు గాని, హిందువుల దేవాలయాలకు గాని రక్షణ కల్పించారు. అయితే ఈమధ్యన పాతనగరంలో జరిగిన అల్లర్లలో అక్కన్నమాదన్నల మందిరాన్ని ధ్వంసం చేశారు. ఈవిషయంపై స్పందించి మేము ప్రభుత్వానికి కూడా తెలియజేశాం. పాతనగరంలో మతసంఘర్షణలు కొనసాగించడానికి కొన్ని సంఘవిద్రోహ శక్తులు, విచ్ఛిన్నకరశక్తులు ప్రయత్నాలు చేస్తూనే వున్నాయి. గోల్కొండ నాసియోజకవర్గం క్రిందకు వస్తుంది. అక్కడ మతసామరస్యాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో మేము ప్రయత్నం చేస్తుంటే, ఏదోవిధంగా మతసంఘర్షణలను రెచ్చగొట్టి అగ్గిపెడుతున్నారు కొంతమంది విద్రోహ శక్తులు. 8-6-98నాడు గోల్కొండ పైన గల జగదాంబ దేవాలయంలోని కాళీమాత విగ్రహాన్ని కొంతమంది దుష్కర్మలు దగ్ధం చేయడం జరిగింది. ఈ విషయం పోలీసాధికారులకు కూడా తెలుసు. దేవాలయాన్ని ధ్వంసం చేసి అక్కడ వున్న వస్తువులను కూడా అపహరించుకొనిపోయారు. ఈవిధంగా జరిగినప్పటికీ మతసామరస్యాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో మేమంతా శాంతం పాటిస్తున్నాం. ఈవిషయం గురించి ఉన్నతాధికారులకు చెప్పినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అయితే 27-7-98 నాడు మళ్లీ రెండవసారి అదే దేవాలయంపై రాడిచేసి అక్కడ వున్నటువంటి విగ్రహాలను ధ్వంసం చేశారు. విచ్ఛిన్నకరం శక్తులు చేస్తున్నటువంటి ఈ పనులను గురించి పోలీసులకు తెలియజేసినా వారు స్పందించలేదు, ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారు. ఈ విషయాన్ని స్ప్రెడ్ చేస్తే, యింకా నగరంలో అల్లర్లు ఎక్కువ కావచ్చని ఉద్దేశ్యంతో మేము శాంతంగా వున్నాము. ఈవిధంగా చేస్తున్నటువంటి దుష్కర్మలు, మరియు విచ్ఛిన్నకర శక్తుల వెనుక ఎవరున్నారో మాకు తెలుసు. చెన్న బోవయ్య విషయం మజ్లిస్ పార్టీ సపోర్టు వుందని తెలియజేసిన విషయం మనకందరికీ తెలుసు. మజ్లిస్ పార్టీ కావాలని ఈవిధంగా సంఘవిద్రోహక శక్తులను రెచ్చగొడుతోంది. వారిని ప్రోత్సహిస్తోంది. నగరంలో ఐ.ఎస్.ఐ. కుట్రదారుల స్థావరాలను మజ్లిస్‌పార్టీ

కాపాడుకుంటూ వస్తోంది. నగరంలో స్థావరాలను ఏర్పాటు చేసుకోవడంలో మజ్లిస్ పార్టీ ఐ.ఎస్.ఐ వారికి ప్రోత్సాహం కల్పిస్తోంది. వారికి సహాయం చేస్తున్నారు. నగరంలో ఈవిధంగా జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఏవిధమయిన చర్యలు తీసుకోవడం లేదు. ఐ.ఎస్ ఐ.కుట్రదారులను అరెస్టు చేయలేకపోతున్నారు. రోజురోజుకు సంఘవిద్రోహక శక్తుల ప్రాబల్యం పెరిగిపోతోంది. పోలీసు డిపార్ట్‌మెంట్‌వారు హోం మినిస్టర్‌కు చెప్పినా, హోం మినిస్టర్ ముఖ్యమంత్రిగారికి చెప్పినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎంతో పవిత్రమైన ఆ దేవాలయాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనపైన వుంది. చారిత్రాత్మకమైన ఆదేవాలయానికి కంచె ఏర్పాటుచేయమని ఆర్కియాలాజికల్ డిపార్ట్‌మెంట్‌వారికి చెప్పినా వారు కూడా పట్టించుకోవడం లేదు, మన ప్రభుత్వం అంతకన్నా పట్టించుకోవడం లేదు. చేతకాని దద్దమ్మలాగా ప్రభుత్వం ప్రవర్తిస్తోంది. హిస్టారికల్ ప్లేస్ అయినటువంటి గోల్కొండను, అక్కడ వున్నటువంటి టెంపుల్స్‌ను కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైనా వున్నది. నగరంలో శాంతిభద్రతలను విచ్ఛిన్నం చేయడానికి ఐ.ఎస్.ఐ.ఏజెంట్లు ప్రయత్నం చేస్తున్నారు. మజ్లిస్ పార్టీ ఈవిధంగా సంఘవిద్రోహక చర్యలకు పాల్పడుతున్నటువంటి ముష్కరులకు, దుండగులకు చేయూతనిస్తోందేమోననే అనుమానం కలుగుతోంది. ఇంతవరకు ఎవ్వరీ మీద చర్యలు తీసుకోకపోవడం వల్ల వారు ఈవిధంగా తమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. నగరంలో శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందా, లేదా? అని అడుగుతున్నాను. ముష్కరులను పట్టుకొని శిక్షించండి, పవిత్రమైన దేవాలయాన్ని ధ్వంసం చేయడానికి మూడుసార్లు ప్రయత్నించారు. రెవెన్యూ మినిస్టర్ గారిని అడుగుతున్నాను. అక్కడ వున్నటువంటి అటారా సీటీలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతుంటే వాటిని ఎందుకు కూలగొట్టలేకపోతున్నారు? చేతగాని దాద్దమ్మలాగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. చేస్తున్నటువంటి దుశ్చర్యలను అరికట్టి, బాధ్యులైన వ్యక్తుల మీద, పార్టీల మీద కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను

శ్రీ ఎ.మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు గోల్కొండ కోట విషయం గురించి చెప్పారు, నేను ఆల్‌రెడీ దాన్ని నోట్ చేసుకున్నాను. పోలీసులు ఏమీ చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం అవాస్తవం. ఈమధ్య జరిగిన సంఘటలను చూస్తే, ఐ.ఎస్.ఐ కు చెందిన వ్యక్తులను గుర్తించాం, అరెస్టు చేశాం, వాళ్ల దగ్గర వున్న ఆయుధ సామగ్రిని కూడా సీజ్ చేయడం జరిగిందని ఈసభాముఖంగా తెలియజేస్తున్నాను. మొన్న జరిగిన పాతనగరంలోని సంఘటనలకు బాధ్యులైన వ్యక్తులను కూడా అరెస్టు చేశాం. దొంగతనాలు జరిగితే వెంటనే స్పందించి దొంగలను కూడా పట్టుకోవడం జరిగింది. ఎప్పటికపుడు రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడానికి చర్యలు తీసుకొంటున్నాము. నిందితులను ఐడెండిఫై చేసి, చట్టపరంగా ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నాం, కేవలం గోల్కొండలో జరిగిన విషయాన్ని మాత్రమే దృష్టిలో వుంచుకోని పోలీసులు పట్టించుకోవడం లేదని చెప్పడం మంచిది కాదు. మేము తీసుకున్న చర్యలను, పనులను చూసి అప్రిషియేట్ చేయండి, నిందితులు ఏ పార్టీకి చెందిన వారైనా, ఎవ్వరిని విడిచి పెట్టే ప్రసక్తే లేదు.

మీరు చెప్పిన విషయానికి సంబంధించి తప్పకుండా నిందితులను ఐడెంటిఫై చేయడం జరుగుతుంది. కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– గోల్కొండ హిస్టారికల్ హెరిటేజ్ సార్ అది. ఆఫీసర్ సిటీలో అక్రమ నిర్మాణాలు లేస్తున్నాయి, ఫెన్సింగ్ లేదు, ఎవ్వరూ పట్టించుకోవడంలేదు. దేవాలయంపై మూడు సార్లు దాడిచేసి ధ్వంసం చేశారు.

శ్రీ ఎ.మాధవరెడ్డి:– అధ్యక్షా, డిపార్ట్‌మెంట్ పరంగా ఏవిధంగా చర్యలు తీసుకోవాలో అవిధంగా చర్యలు తీసుకుంటున్నాం, ఇటీవల జరిగిన సంఘటన విషయంలో కూడా మేము ఎవ్వరినీ వదలిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మూడు సార్లు దేవాలయాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే, కనీసం ఒక్కరిన్నైనా పట్టుకున్నారా? శిక్షించారా?

శ్రీ పి.రామస్వామి:– మన దేవాలయాలను మనం కాపాడుకోవడానికి హక్కు లేదా? రెండు మూడు సార్లు ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీదా లేదా? ఈనాటివరకు మీరు ఏ చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.

శ్రీ ఎ.మాధవరెడ్డి:– ప్రభుత్వపరంగా, డిపార్ట్‌మెంట్ పరంగాగానీ, ఎ.ఎస్.ఐ. వాళ్లను ఐడెంటిఫై చేసే విషయంలోగాని, లేదా మొన్న జరిగిన అల్లర్ల విషయంలోగాని ఏవిధంగా మేము చర్యలు తీసుకున్నామో మీకందరికీ తెలుసు. గోల్కొండ దేవాలయం విషయం ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినది. అక్కడ కాంపౌండ్ వాల్ కూలిపోయింది. ఇష్టం వచ్చినట్లు దేవాలయాలు, మసీదులు కట్టి వాటికి రక్షణ కల్పించడం లేదంటే ఎలా? మీరు దేవాలయాలకు కాపాలా పెట్టవలసిన అవసరం వుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, హోం మినిష్టర్‌గారు ఈవిధంగా మాట్లాడడం మంచిది కాదు. ఇష్టం వచ్చినట్లు ఎక్కడ కట్టాము సార్? వారే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. మూడుసార్లు దేవాలయాన్ని ధ్వంసం చేశారు, మంత్రిగారు ఏమీ చెప్పలేకపోతున్నారు, యింతవరకు ఎవరిని అరెస్ట్ చేశారు?

శ్రీ ఎ.మాధవరెడ్డి:– అక్కడ కాంపౌండ్ వాల్ కూలిపోయిందే. అది ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన విషయం, వాళ్లు మనుకోవాలి. పెన్సింగ్ చేయవలసిన బాధ్యత వారిమీద వుంది. దేవాలయాలకు కాపలా పెట్టుకోవాలి. వాళ్లందరూ కలసి ఆ పని చేయాలి. మేము నిందితులను ఐడెంటిఫై చేశాం.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఐడెంటిఫై చేసినా ఎవ్వరినీ అరెస్ట్ చేయలేదు. ఎందుకు చేయడం లేదు?

1.30 | శ్రీ ఎ.మాధవరెడ్డి:– అరెస్ట్ చేయలేకపోతున్నామనేది అసత్యం, ఎమ్.ఎల్.ఎ.లనే
మ. | అరెస్ట్ చేసి లోపల వేశాము. లా అండ్ ఆర్డర్‌కు అంతరాయం కలిగించేవారిని ఎవర్నైనా వదిలేయము.

శ్రీ పి.రామస్వామి:– ఒకసారి కాదు, మూడుసార్లు ఆ సంఘటనలు జరిగినప్పుడు కూడా ఏమీ చేయలేకపోయారు. ఏమి చేస్తున్నది హోం డిపార్ట్‌మెంట్? ఎందుకు భయపడుతుంది ప్రభుత్వం?

శ్రీ ఎ. మాధవరెడ్డి:–ఎవరికి భయపడం, ప్రభుత్వానికి ఎవరికో భయపడాల్సిన అవసరం లేదు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– సర్, ఇది ఇన్ఫర్‌మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ మంత్రిగారికి సంబంధించినది. నిజామాబాద్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కి.సురేందర్‌రెడ్డి గత ఆరు సంవత్సరాలుగా అక్కడ పనిచేస్తున్నాడు. అయన ఉర్దూ రిపోర్టర్స్‌ను, ఎడిటర్స్‌ను నిర్లక్ష్యం చేస్తున్నాడు, వారికి ఎటువంటి ఇన్ఫర్మేషన్ పంపించటంలేదు. గవర్నమెంట్ డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ ఉంటే వారికి సమాచారం అందచేయటంలేదు, గవర్నమెంట్ ఫంక్షన్స్‌కు వారిని పిలవటంలేదు. ఈ విషయాల గురించి కలెక్టర్‌కు కంప్లైంట్ ఇస్తే వారి ఎక్రిడిటేషన్ కేన్సిల్ చేస్తామని భయపెడుతున్నాడు. ఇప్పటివరకు 200 ఎక్రిడిటేషన్ కార్డ్స్ నిజామాబాద్ జిల్లాలో ఇవ్వగా అందులో 30 కార్డ్స్ మాత్రమే ఉర్దూ వారికి ఇచ్చారు. కొందరు అప్లై చేస్తే మీకు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తున్నాడు. అంతేకాక ఉర్దూ పేపర్స్ ఎవరు చదువుతారు, ఉర్దూ ఎవరికి వస్తుందని అంటున్నాడు. ప్రభుత్వమేమో 8 జిల్లాలలో ఉర్దూ సెకండ్ లాంగ్వేజ్‌గా గుర్తించామని చెబుతున్నారు అయితే ప్రభుత్వోద్యోగులేమో మమ్మల్ని ఈవిధంగా కించపరిచేట్లు మాట్లాడుతున్నారు. 6 సంవత్సరాలనుండి ట్రాన్స్‌ఫర్ కాకుండా ఒక స్థలంలో ఉన్నాడు కాబట్టి వెంటనే అతనిని ట్రాన్స్‌ఫర్ చేయాలి, అంతేకాక నిజామాబాద్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎక్రిడిటేషన్ కార్డ్స్ కూడా అందరికీ ఇవ్వాలి.

శ్రీ తమ్మినేని సీతారాం:– అధ్యక్షా, నిన్న సాయంకాలం ముస్లిం ప్రెస్ పేపులు ఒక డెలిగేషన్‌గా వచ్చి నా ఇంటి వద్ద కలిసి నాకు ఒక రిప్రజంటేషన్ సమర్పించారు. బషీరుద్దీన్ బాబూఖాన్‌గారి వద్దకు వారు వస్తే వారు ఫోన్ చేసి నా వద్దకు పంపారు, ఆ విషయాన్ని మీరు కూడా ఇప్పుడు సభలో రెయిజ్ చేశారు. ఎలిజిబులిటీ ఉన్నవారికి కూడా ఎక్రిడిటేషన్ ఇవ్వటంలేదని, మరియు డి.పి.ఆర్.ఓ. తమను ప్రెస్ మీటింగ్స్‌కు కూడా పిలవటంలేదని వారిచ్చిన రిప్రజంటేషన్‌లో ఉంది. ఈ విషయంలో యాక్షన్ తీసుకోమని నేను కమిషనర్‌గారిని కోరటం కూడా జరిగింది. పబ్లిసిటీ యాడ్స్ ఇవ్వటంలో కూడా సర్కార్

ప్రాతినిధ్యం తమకు ఇవ్వటంలేదని చెప్పారు, ఆ విషయంలో కూడా చర్యలు తీసుకుంటాము. మూడు, నాలుగు రోజులలో పూర్తి సమాచారం తెప్పించుకొని అవసరమైతే డి.పి.ఆర్.ఓ. మీద కూడా చర్య తీసుకోమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- సర్, మీరు న్యాయం చేస్తామని చెబుతున్నారు. మీ ద్వారా మినిస్టర్‌గారికి ధన్యవాదాలు. ఆయన హైలీ ఇన్‌ఫ్లుయెన్స్ [illegible] కలెక్టర్ ఆఫీసులో పనిచేసే డి.ఆర్.ఓ. ఆయన బంధువు. అందువల్ల [illegible] సాధారణంగా మూడు సంవత్సరాలకే ట్రాన్స్‌ఫర్ కావలసిన ఉద్యోగి 6 సంవత్సరాలైనా ట్రాన్స్‌ఫర్ కాలేదు. కనుక అతనిని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ తమ్మినేని సీతారాం:- నేను ఇన్వర్మేషన్ తెప్పించుకొని తప్పనిసరిగా చర్య తీసుకుంటాను. అతను లాంగ్ స్టాండింగ్, అయితే పరిపాలనాపరంగా మనకు బదిలీలపై బ్యాన్ ఉంది కాబట్టి ఇన్వర్మేషన్ వచ్చిన తరువాత చర్య తీసుకుంటాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- 6 సంవత్సరాలు దాటింది సర్.

శ్రీ తమ్మినేని సీతారాం, అధ్యక్షా, వారు నిన్న వచ్చి రిప్రజంటేషన్ ఇచ్చారు. ఎక్కడేటేషన్ ఎవరెవరికి ఇవ్వలేదో, ఎవరెవరికి రెన్యువల్ చేయలేదో చెప్పి రివైవ్ చేయమని కోరారు పబ్లిసిటీ యాడ్స్ కూడా ఇమ్మీడియట్‌గా ఫ్రీజ్ చేయమని కోరారు. అంతేకాక తమను ప్రెస్ మీట్‌కు పిలవటంలేదని అన్నారు. ఇది చాలా సీరియస్‌గా పరిగణించాల్సిన విషయం, మినిష్టర్స్ మొదలైన వారు వచ్చినప్పుడు జరిగే ప్రెస్ మీట్‌లకు అందరినీ పిలవవలసిన అవసరం ఉన్నది. ఈ విషయాలన్నింటిపై నేను 3, 4 రోజులలో సమాచారం తెప్పించుకొని విచారించి చర్య తీసుకుంటాను. ఆరు సంత్సరాలు కాదు ఒక జిల్లాకు ట్రాన్స్‌ఫర్ సంవత్సర కాలం మాత్రమే అయినప్పటికీ ఇటువంటి చర్యలు ఎవరైనా చేసినట్లయితే వారిని ఉపేక్షించవలసిన అవసరం లేదు. సమాచారం అందగానే తప్పనిసరిగా చర్య తీసుకుంటాను.

Sri Asad[illegible]in Owaisi:- Just now some wild and baseless allegations were made against the party. I request you to examine it and I want to submit to you Sir that a person having an I.Q. level of 7 would not make such baseless allegations. I do not want to go further into the psychological and mental state of that Member. Sir, the issue here is that in Ranga Reddy District, during the last D.D.R.C, Meeting, all the M.L.As. cutting across the party lines requested the Government to declare it as a drought affected area. In the last before D.D.R.C. Meeting, the Hon'ble Minister for Revenue and the Hon'ble Minister for Sports were there. I requested that in my Constituency, a particular place called Hasan Nagar which has a population

of over 40,000 people has only six bore wells. Consequently, the Hon'ble Ministers forSports directed the concerned Water Works Officials to make an estimate. Inspite of my saying that RS.25 lakhs would be given from my constiuency devolpment fund, after the estimate is prepared, till to date, not even a single estimate has been made. Sir, despite this being the rainy season, the people of Hasan Nagar are not getting safe drinking water. A pipe line from Singur is apssing through Hasan Nagar and the people of that locality are using the unfiltered water. If the Government cannot provide safe drinking water to the people, what is the purpose of continuing in the power? I request the Hon'ble Minister for Revenue to direct the Hyderabad Metro Water works officials to make the estimate and I will give Rs.25 lakhs from the M.L.A's Budget., Sir this problem has to be solved immediately.

Sri T.Devender Goud:- What the Hon'ble Member says is genuine. Definitely, I will take up the issue with the concerned officials.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- సర్, ఈ విషయంపై మాట్లాడటానికి నేను అన్ని హక్కులు పొంది ఉన్నాను. హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి గౌరవనీయులైన మంత్రిగారి మీద ఒక అభియోగం వచ్చినందున నేను ముందుగా స్పీకర్‌గారికి నోటీసు పంపించటం జరిగింది. స్పీకర్‌గారు దానిని ఎలవ్ చేశారు. మంత్రిగారికి కూడా నోటీసు అందింది. సావకాశంగా దీనిని వివరించటానికి ప్రయత్నిస్తాను. ఇది హెల్త్, మెడికల్ మరియు వుమెన్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన విషయం. నిజంగా చెప్పాలంటే

1.40 | అక్కడ ఇంకొక గవర్నమెంట్ నడుస్తోంది. కొద్దికాలం క్రితం అక్కడ
మ. | డైరెక్టర్‌గా అసాయింట్ అయిన వ్యక్తి గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఎ.సి.బి.ఎంక్వైరీ చేసి అతన్ని పదవిలోంచి తీసేయడం జరిగింది. ఇతనితోబాటు మరో డెప్యూటీ డైరెక్టర్, సీనియర్ అసిస్టెంట్ ఈ ముగ్గురు కలసి, ఈ హెల్త్ డిపార్ట్‌మెంట్‌ను చేతిలో పెట్టుకొని ఫ్లెక్సీలకు సంబంధించి రెండు క్యూలు ఏర్పాటు చేశారు. డబ్బులు చువ్వలేగ్గొవాళ్లకు ఒక క్యూ, డబ్బులు చెల్లించే వారికి మరొక క్యూను ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీ క్లియరెన్స్‌ను ఈ విధంగా చేస్తున్నారు. రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు తీసుకొని ఫ్లెక్సీలు క్లియర్ చేస్తున్నారు. రూ.10 నుంచి 20 వేల వరకు ముడుపులు ఎల్బీనగర్ కార్పొరేషన్‌కు వారు కోరుకున్న హాస్పిటల్‌గాని, లేదా జిల్లాకు

గాని ట్రాన్స్‌ఫర్ చేయడంలో ముఖ్యపాత్ర వహిస్తున్నారు. డైరెక్టర్ రామారావుగారు యిటీవల అపాయింట్ అయ్యారు. వారు వచ్చిన దగ్గర నుంచి డిపార్ట్‌మెంట్‌లో అవినీతి పూర్తిగా పేరుకొనిపోయింది. అనేకమంది డైరెక్టర్‌గారి మీద ఎంక్వైరీ చేయమని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. లోకాయుక్తకు కూడా అప్పీలు చేసుకున్నారు. మందులను సరఫరా చేసే సంస్థలు కూడా వీరి అవినీతిని నిరూపిస్తాం, చర్యలు తీసుకోండని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈవిధంగా మొరపెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం ఆ విషయాన్ని గుర్తించకపోవడం దురదృష్టకరం. వారికి స్వయంగా మంత్రిగారి అండదండలున్నాయని, మంత్రిగారు సపోర్టు వుండబట్టి అవిధంగా చేస్తున్నామని వారు అంటున్నారు. ఈవిషయాన్ని రుజువు చేయడానికి మేము సిద్ధంగా వున్నాం. డాక్టర్ పి.రామారావుగారు డైరెక్టర్‌గా అపాయింట్ అయిన తర్వాత [illegible] పాల్పడుతూ దాదాపు 1029 మంది డాక్టర్ల దగ్గర [illegible] లంచం క్రింద కలెక్ట్ చేయడం జరిగింది.

డెప్యూటీ డైరెక్టర్ పని చేసని వ్యక్తి అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారని, ఆవ్యక్తి అదే డిపార్ట్‌మెంట్‌లో పనిచేయకూడదని ఇంతకుముందు ఎంక్వైరీ సమయంలో స్పష్టం చేసినప్పటికీ అదేవ్యక్తిని రెండవసారి అదే డిపార్ట్‌మెంట్‌లో అపాయింట్ చేయడం జరిగింది. అతని సహాయంతో డబ్బులు వసూలు చేసే కార్యక్రమం, ఫ్లెక్సీ క్లియరెన్స్ కార్యక్రమం అక్కడ జరుగుతోంది. ఫైలు నెం. సి.2/19902/963 తేదీ 19-10-96 ద్వారా అతని మీద ఆరోపణలు రుజువుకాగా, వేరే శాఖకు బదిలీ చేయడం జరిగింది. అయితే రామారావుగారు డైరెక్టర్‌గా వచ్చిన తర్వాత అతను డెప్యూటీ డైరెక్టర్‌గా మళ్ళీ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో చేరడం జరిగింది.

ఇ.సెక్షన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గపని చేస్తున్నవంటి యోగేశ్వరరెడ్డి మీద కూడా ఎసిబి ఎంక్వైరీ చేసి ఆరోపణలను రుజువు చేయడం జరిగింది. ఇళ్ళు కట్టుకోవడం కోసం ప్రభుత్వ రుణాన్ని పొంది, యిళ్ళు కట్టుకోకుండా వడ్డీ వ్యాపారం చేశాడు. ఈవిషయాన్ని ఎంక్వైరీ చేస్తే వాస్తవమని తేలింది. ఒక సంవత్సరం పదవిలో లేకుండా గ్రేచ్యూటీరు అయిన విషయాన్ని మీదృష్టికి తీసుకవస్తున్నాను. ఇంటిదగ్గర డబ్బులు వసూలు చేసే కార్యక్రమం పెట్టాడు, పగలు ఆఫీసులో పని చేసినా, ఇంటిదగ్గర డబ్బులు వసూలు చేసే పనిని అమలు చేస్తున్నాడు. ఈముగ్గురు కలసి డిపార్ట్‌మెంట్‌ను అవినీతిపరం చేశారు. ఫైల్ నెం.39129/కె.2/97 మరియు 17-10-737/కె.2 అనే రెండు కేసులను యోగేశ్వరరెడ్డి మీద పెట్టడం జరిగింది. ఎ.పి.ఎస్.ఎస్.ఇ.కు చెందిన ఫార్మాసిటికల్ మ్యానుఫాక్చరర్స్ యిచ్చిన లెటర్స్‌ను కూడా మీకు చూపిస్తాను. మందులను కొనుగోలు చేసే విషయంలో మూడు నెలలకు కలసి రూ.2.75 కోట్లను ప్రభుత్వం డిపార్ట్‌మెంట్‌కు కేటాయిస్తే, ఒక్క నెలలోనే రూ.1.70 కోట్ల మందులను కొనుగోలు చేయడం జరిగింది. కొనవలసిన మేరకు మందులను కొనమంటే ఒక నెలలోనే రూ.1.70 కోట్ల మందులను కొనుగోలు చేశారు.

శ్రీ ఎ.మాధవరెడ్డి:– సార్, జీరో అవర్‌లో ఇంత సమయం యిస్తే ఎలా? మీరు ఎంత సమయం యిచ్చినా మొన్న మీమీద అమే ఆరోపణలు చేశారు.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– గవర్నమెంట్ పద్ధతి ప్రకారం మూడు నెలల్లో ఆరుకోట్ల మందులు కొనమంటే, ఒకేసారి ఆరుకోట్ల రూపాయల మందులను కోనుగోలు చేశారు. ఈ విషయంపై ఎంక్వైరీ వేయమని అడిగాము. మందుల కొనుగోలు విషయంలో చాలా అవినీతి చోటు చేసుకుంటోంది. మందులను కొనుగోలు చేసే విషయంలో ప్రమాణాలను పాటించడం లేదు. 47మందులకు సంబంధించి నిర్దిష్ట ప్రమాణాలను పాటించలేదు. దీనిమీద ఎంక్వైరీ వేయవలసిన అవసరం వుంది.

(అడ్రస్‌లేని. మరొక వ్యక్తి వున్నారు. ఇతనిపేరు శాస్త్రి. ఎం.ఎల్.ఏ.క్వార్టర్స్ నెం.147లో ఇతను వుంటున్నాడు. ఎక్కడా అడ్రసులేని వ్యక్తి ఆ ఆఫీసులో ఎందుకు పని చేస్తున్నట్లు? ఈ విషయాలలో ఎంక్వైరీ చేయడానికి ప్రభుత్వం ధైర్యంగా వుందా? డైరెక్ట్‌గా మంత్రిగారి మీదే అభాండాలు వేస్తున్నారు. వారి అండదండలతోటే చేస్తున్నామని చెబుతున్నారు, డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ వారు యిచ్చిన ఈ పేపర్ ప్రకటన చూడండి.

(తన చేతిలోని పత్రాన్ని డెప్యూటీ స్పీకర్‌ను చూపించారు)

(అంతరాయం)

శ్రీ ఎన్.జనార్దనరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ కొన్ని ఆరోపణలు చేయడం జరిగింది. అవి అవాస్తవం, నిరాధారమైనవి. వారు చెప్పినటువంటి స్పెసిఫిక్ కేసులకు సంబంధించి సమాచారం వుంటే వ్రాసి యివ్వమనండి, కచ్చితంగా యాక్షన్ తీసుకొంటాం. డైరెక్టర్స్ అయినా, ఎవరైనా, ఏ స్థాయిలో వున్నా వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. మీకు ఎవరు సమాచారం యిస్తున్నారోగాని, వారు సరిగా యివ్వలేదు. గతంలో కూడా ఆవిధంగా అలిగేషన్స్ చేశారు. మీరు ఏమి ఆశించి ఈవిధంగా వేస్తున్నారో అర్థం కావడం లేదు. ఒక డాక్టర్‌గా నల్గొండ జిల్లాలో ప్రజలకు ఏవిధంగా సేవ చేశానో ఒకసారి తెలుసుకోండి. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో నేను రాజకీయాలలోకి వచ్చానే తప్ప డబ్బుకోసం మాత్రం రాలేదు. ఎవరికోసమో నేను రాజకీయాలలోకి రాలేదు. ఈవిషయాన్ని గమనించవలసిందిగా గౌరవసభ్యులకి మనవి చేస్తున్నాను.

మందుల విషయంలో కొన్ని ఆరోపణలు చేశారు. గవర్నమెంట్ హాస్పిటల్స్‌కు తగిన మేరకు మందులు యిస్తున్నాము. పూర్తిగా పూల్‌ప్రూఫ్‌గా ఎక్కడా అవినీతి జరుగకుండా ఒక సిస్టంను పెట్టి ప్రతి మెడిసిన్ మీద, ట్యాబ్లెట్ మీద "లోగా" వుండే విధంగా చర్యలు తీసుకున్నాం. యాంటిబయోటిక్ చెందిన మందుల విషయంలో రేట్లను తగ్గించడం జరిగింది. ఆక్షన్‌లో లోఎస్ట్ రేటును కోట్ చేసిన వారికి మాత్రమే ఆర్డర్స్ ప్లేస్ చేయడం జరిగింది. ఇంచాక ఆరుకోట్ల రూపాయల మందులు కొన్నారని అన్నారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు రూ. 3.2.కోట్ల మందులు కొనాలి. రూ.1.5కోట్ల మందులు కొనడం

జరిగింది. రూ.20 లక్షలపెట్టి యితర సామగ్రిని కొన్నాం. ఆసుపత్రిలో రోగులు యిబ్బంది పడకుండా రేటు కాంట్రాక్ట్ సిస్టంను పెట్టి, మందుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాము. దయచేసి వాస్తవాలు మాట్లాడండమ్మా. డైరెక్టర్‌గారిని యిపుడే నా రూముకు పిలిపిస్తాను. గౌరవసభ్యురాలిని కూడా రమ్మనండి, అన్ని విషయాలు చర్చించి వెంటనే చర్యలు తీసుకొంటాను. మీకు ఈ తప్పుడు సమాచారాన్ని ఎవరు అందిస్తున్నారో, మీరు ఎన్ని డబ్బులు తీసుకున్నారో, మీవెనుక ఎవరున్నారో కూడా మాకు తెలుసు. ఎవ్వరినీ వదలి పెట్టను. ఆమె మీద విజిలెన్స్ పెట్టి, ఎంక్వైరీ చేయిస్తాను. డబ్బులు తీసుకొని ఏవేవో పనులు చేస్తున్నారు, మీరు ఈవిధంగా జీరోఅవర్ వృధా చేయడం మంచిది కాదు.

(అధికార పక్షసభ్యులు 'షేమ్, షేమ్.... అని అన్నారు)

1.50 మ. | శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– నాకు మైక్ ఇవ్వండి, కంప్లీట్ చేయాలి.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బేస్‌లెస్ ఎలిగేషన్స్ ఎందుకు చేస్తారమ్మా?....

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– నన్ను అడగనివ్వండి. ఈ విధంగా జీరో అవర్‌లో వ్యక్తిగత ఆరోపణలు చేయవచ్చా?...

డా. ఎన్.జనార్దన్‌రెడ్డి:– ఏమి ప్రూఫ్ వుందని వ్యక్తిగతంగా నా మీద ఆరోపణ చేశారు? మీకు ఒకటి చెపుతున్నా, నేను డబ్బు సంపాదించుకోవడానికి రాలేదు. తుఫాను వచ్చినప్పుడు స్వచ్ఛందంగా వెళ్లి కృషిచేసాను కూడా చేశాను. నేను రాజకీయాలలోకి డబ్బు కోసం రాలేదమ్మా....

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– నన్ను కంప్లీట్ చేయనివ్వండి. మైక్ ఇవ్వండి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు కూర్చోండి, ఇస్తాను...

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– ఇది అన్యాయం, నన్ను మాట్లాడనివ్వండి. నాకు ఒక్క రూపాయి ఇచ్చినట్టు ప్రూవ్ చేయమనండి. బయటగాని, ఈ హౌజ్‌లోగాని ఒక్కరు ఒక్క రూపాయి నాకు ఇచ్చినట్టయితే ఐ యామ్ రెడీ టు రిజైన్ యాజ్ ఎం.ఎల్.ఎ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అనవసరం, మీరు కూర్చోండి.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– ఇది చాలా అన్యాయం, రాజేశ్వరరావుగారూ నేను డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవినీతి గురించి చెపితే మైక్‌లు మీరంతా మూస్తా కూర్చుంటారా?

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ):- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా తీవ్ర కరువు పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొనడానికి ప్రభుత్వం ఎంతో ఉదారంగా పెక్కారుకు వెయ్యి రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించడం జరిగింది. అనంతపురం జిల్లాకు ఇప్పటికి దాదాపు 30 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. అయితే పంపిణీలో జిల్లా యంత్రాంగం గుర్తించింది ఏమిటంటే ఇంకా చాలా మంది రైతులకు నష్ట పరిహారం చెల్లించవలసిన అవసరం ఉంది. కాబట్టి ప్రభుత్వంవారిని మరో 5 కోట్ల రూపాయలు విడుదల చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను....

శ్రీ పి.రామస్వామి:- మంత్రిగారు ఆమె మీద వ్యక్తిగత ఆరోపణ చేశారు. ఆమెను చెప్పనివ్వండి....

- -

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామస్వామిగారూ, మీరు కూడా వారి మీద అభియోగం చేయవచ్చా? ఇచ్చిన సమయాన్ని దుర్వినియోగం చేశారు....

శ్రీ పి.రామస్వామి:- మంత్రిగారు ఆమె చేసిన ఎలిగేషన్స్‌కు సమాధానం చెప్పాలి కాని ఇట్లా ఆమె మీద ఎలిగేషన్స్ చేయవద్దు. మీ అనుమతి లేకుండా ఎలిగేషన్స్ చేయవద్దు...

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు:- అధ్యక్షా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాజేశ్వరరావుగారూ, వ్యక్తి గత ఆరోపణ వారు కూడా చేశారు కాబట్టి మంత్రిగారు వారి ఆవేదనను తెలియజేశారు....

శ్రీ పి.కేశవ్:- మేము అధికార పక్షంలో వున్నాం, అసలే అవకాశాలు చాలా తక్కువగా వస్తున్నాయి. వాటిన్నైనా సద్వినియోగం చేసుకొనివ్వండి...

డా.డి.శివరాం (కందుకూరు):- అధ్యక్షా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి. మీరెందుకు లేస్తారు ఊరికే...

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు:- అధ్యక్షా, మీ సమయాన్ని తీసుకోవడం కాదు కాని ఇదివరకే మనవిచేశాను. గౌరవ ఆరోగ్య శాఖమాత్యులు, ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానం చెపుతూ సభ్యుకుల్లను ఆకర్షించే బదులు ఒక సభ్యురాలికి గురిపెట్టి వేడిగా మాట్లాడడం, ఆ కోపంలో వ్యక్తిగత అభిప్రాయాలు కూడా వెలిబుచ్చారు. అందువల్ల గౌరవ సభ్యురాలికి పర్సనల్‌గా సమాధానం చెప్పుకొనడానికి అవకాశం ఇవ్వండి. అంతేకాని ఎక్కువ ఏమీలేదు. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ కోసం మిమ్మల్ని రిక్వెస్ట్ చేసినప్పుడు మీరు పరిమితంగానైనా సమయం ఇవ్వండి. కాని మొత్తానికి ఇవ్వకపోతే కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాజేశ్వరరావుగారూ, వారు మినిస్టరు మీద పర్సనల్ ఎలిగేషన్ చేశారు కాబట్టి మినిస్టరుగారు కూడా చేశారు.

డాక్టర్ ఎన్.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్ష, మాకూ మనసు ఉంది. మాకు డాక్టర్‌గా ప్రజలలో పలుకుబడి వుంది. ఈవేళ మా గౌరవానికి భంగం కలిగించే విధంగా మాట్లాడితే ఎట్లా? ఒకవేళ వారికి బాధ కలిగి వుండవచ్చు. బాధ పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. నా మీద ఎలిగేషన్స్ చేయడం, అదీ ఏ ఆధారం లేకుండా చేయడం మంచిది కాదు. ఆధారం వుంటే చూపించమనండి. డిపార్ట్‌మెంట్‌లో తప్పులు జరిగితే నా దృష్టికి తీసుకురమ్మనండి. యాక్షన్ తీసుకొంటాను. వినకపోతే అప్పుడు మీరు అభియోగాలు మోపే వాస్తవం అనుకోవచ్చు కాని ఇలా అనవసరంగా బాధ్యతారహితంగా సభ్యురాలు ప్రసంగించడం మంచిది కాదు. ఆమెకు బాధ కలిగించి వుంటే....

శ్రీ పి.అశోక్ గజపతి రాజు:- అధ్యక్ష, తమరి అసిడివ్మెడెడ్ ఎటన్షన్ అవసరం. జీరో అవర్ మెన్షన్ చేయడమే వుంటుంది. గౌరవ సభ్యులు ఒక విషయాన్ని గురించి మెన్షన్ చేసిన తరువాత ప్రభుత్వం దగ్గర సమాధానం వుంటే సమాధానం చెపుతుంది, లేకుంటే If the Government does not have any answer it will get information. This is what it is. దానిగురించి స్పీకర్‌గారు కూడా అబ్జర్వేషన్ చేశారు. ఈ హౌజ్‌లో కూడా శ్రీ ఆర్ వెంకటేష్ మినిట్స్ చదివి వినిపించారు. ఒక అంశంపై 25 నిమిషాల పాటు మాట్లాడిన తరువాత కూడా ఒక సభ్యుడికి సంతృప్తి లేకపోతే ఏం చేయాలి? ఇటువైపు టెక్నికల్ బెంచెస్‌లో వున్న గౌరవ సభ్యులకు ఏమనిపిస్తుంది? వారు కూడా శాసనసభ సభ్యులే; వారు కూడా కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి, సభ దృష్టికి, తీసుకురావడానికి ప్రయత్నిస్తే వారికి అడ్డు తగలడం, కంటిన్యూయస్‌గా వారి రైట్‌ను మిస్‌యూజ్ చేస్తున్నారు. ఇది ఒక రోజు కాదు, ప్రతి రోజు ఇదే. ఏం చెప్పాలి అధ్యక్ష? తమరు విశాల హృదయంతో అవకాశాన్ని ఇస్తుంటే తమరి విశాల హృదయాన్ని మేమంతా మిస్‌యూజ్ చేస్తే ఇది మంచి పద్ధతి కాదు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నా విశాల హృదయాన్ని గురించి కొంతా చెపుతున్నారు. At the same time, allegations are also made.

Sri P.Ashok Gajapathi Raju:- Allow the Member to make Zero-Hour mention. Let the proceedings go on.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎలిగేషన్స్ వచ్చిన తరువాత నాకు కూడా కోపంగా వుంటారు..

శ్రీ పి.రామస్వామి:- టెక్నికల్ బెంచస్‌వారే అడ్డు తగులుతున్నారు. ఒక గౌరవ సభ్యురాలిమీద ఎలిగేషన్ చేసినప్పుడు ఆమెకు చెప్పుకొనే అవకాశం ఇవ్వండి అని మేము ప్రార్థిస్తున్నాం. కాని వారు అడ్డు తగులుతున్నారు....

శ్రీ పి.కేశవ:- కనీసం ఇప్పుడైనా కరువు జిల్లా పరిస్థితి గురించి చెప్పడానికి నాకు అవకాశం ఇవ్వవలసిందిగా మీద్వారా శాసన సభ్యులను అభ్యర్థిస్తున్నాను.

2.00 మ. | మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వాళ్లు కూడా మెంబర్సే కదా? మాట్లాడనివ్వండి.

శ్రీ పి.రామస్వామి:– అధికారు అధ్యక్షా, పర్సనల్ ఎలిగేషన్స్ చేస్తున్నారు. అది మంచిది కాదు. సభ్యురాలికి అవకాశం ఇవ్వాలి కదా? ఇదేం అన్యాయం?

శ్రీ పి.కేశవ్:– అధ్యక్షా, నేను చెప్పేది ఒక వ్యక్తికి సంబంధించిన సమస్య కాదు. నియోజక వర్గ సమస్య. కష్టమైన కిష్టమైన సమస్యను జిల్లాకు సంబంధించి రెయిజ్ చేసే అవకాశం ఇవ్వాలి. ఈ రోజు శాసన సభలో ప్రజలకు న్యాయం చెయ్యగలము అంటే ఇతర సభ్యులు కూడా నాతో సహకరించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి.రామస్వామి:– అధ్యక్షా, ఆమెకు అవకాశం ఇవ్వండి.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వాలి. మైక్ ఇవ్వండి సార్.

శ్రీ పి.కేశవ్:– చిత్తశుద్ధితో న్యాయం చెయ్యాలని, సహకరించాలని సోదర శాసన సభ్యులకు మనవి చేస్తున్నాను. దయచేసి నేను మాట్లాడేందుకు సహకరించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, నాకు మైక్ ఇవ్వండి.

శ్రీ పి.కేశవ్:– లక్షలాది మంది రైతుల సమస్యకు ఒక మార్గాన్ని చూపడానికి అవకాశం ఇవ్వాలని తోటి శాసన సభ్యురాలిని కూడా కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, మైక్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రొటెస్ట్ చేస్తారా? చేస్తే చెయ్యండి.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– ఎప్పుడూ కూడా శాసన సభ చరిత్రలో ఇంత అన్యాయం ఏ రోజు చూసి ఉండరు.

(అధికార పక్షం నుండి ఆక్షేపణ)

ఏకపక్షంగా ఇంత అన్యాయం జరగలేదు. శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రిగారు...

శ్రీ పి.అశోక్‌గజపతి రాజు:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– నన్ను చెప్పనివ్వండి. మేము మాట్లాడేది రూల్ కాదు. వారు మాట్లాడేదే రూలా?

శ్రీ పి.రామస్వామి:– జీరో అవర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి?

శ్రీ ఎం.ఎ.గఫూర్:అధ్యక్షా, ఆమెకు అవకాశం ఇవ్వండి.

శ్రీ పి.అశోక్‌గజపతి రాజు:– ఇదేం పద్ధతి?

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– ఆయనను కూర్చోమనండి సర్. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అన్యాయాల మీద నేను నోటీసు ఇచ్చాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒక నిమిషం. వారిని పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పనివ్వండి.

(అంతరాయం)

Sri P.Ashok Gajapathi Raju:- Speaker Sir, my submission to the Chair on a point of order is that the Hon'ble Member has castigated the Chair and has castigated this House. Neither our rules nor the parliamentary practices permit it. I request the Chair to give a ruling on this because unfortunately if this type of behaviour of the Hon'ble Member is allowed to go on, the whole House is belittled, Sir. We together do not place a bright picture to our people, Sir. So I request the Chair to please give a ruling, disconnect the mike and not to allow her to say anything more, otherwise parliamentary democracy will become a mockery, Sir. This is all my submission to the Chair, Sir.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– సర్, శాసన సభా వ్యవహారాల మంత్రిగారు రూల్స్ చెప్పారు. పాటించటానికి సిద్ధంగా ఉన్నాము. నేను నోటీసు పంపాను. స్పీకర్‌గారి పర్మిషన్ తీసుకున్నాను. వారికి లెటర్ వెళ్లింది. దాని మీద మాట్లాడడం జరిగింది. ప్రభుత్వంలో ఉన్నప్పటికీ ఆ డిపార్ట్‌మెంట్ మీద ఎలిగేషన్స్ వస్తే దానికి నైతిక బాధ్యత ఆ మంత్రిగారు వహించాలి. ఆక్రమంగా , డిపార్ట్‌మెంట్‌లో వచ్చింది. వారి దృష్టికి తెస్తున్నాను. మంత్రిగారు ఆ రకంగా మాట్లాడడం భావ్యం కాదు. ఎన్.టి.ఆర్.గారి భార్యను ఈ విధంగా అవమానం చెయ్యడం భావ్యం కాదు....

(అధికారపక్షం నుండి అంతరాయం)

సర్ మర్యాద నేర్పండికొందరికి. నేను చెబుతున్నాను. వారు వ్యక్తిగత ఆరోపణలు చేశారు. ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా ముందు కానీ తరువాత కానీ ఎప్పుడయినా కానీ ఈ శాసన సభ్యులు లేదా బయటి వారు లేదా ఇండస్ట్రియలిస్టుల నుంచి ఒక్క రూపాయి అయినా తీసుకున్నట్లు ప్రూవ్ చెయ్యగలిగితే నేను నా శాసన సభ సభ్యత్వానికి రిజైన్ చేస్తాను. నేను కెడేగా ఉన్నాను. ప్రభుత్వ దృష్టికి ఒక డిపార్ట్‌మెంట్‌లో ఉన్న లోపాన్ని తెచ్చాను. ఈ రకంగా ఆయన మాట్లాడుతారా? ఆయనతో క్షమాపణ చెప్పించండి. వ్యక్తిగతంగా ఒక మహిళా శాసన సభ్యురాలిని అవమానించినందుకు ఆయనను క్షమాపణ చెప్పమనండి. తరువాత నేను వాకౌట్ చేస్తాను. వ్యక్తిగత ఆరోపణలు చేసినందుకు నేను వాకౌట్ చేసి వెళ్లిపోతాను.

Sri P.Ashok Gajapathi Raju:- Speaker Sir, the Hon'ble Member has raised a marital problem. Where will be this House if every member starts raising the problems of their spouses? This is not good, Sir.

డా.ఎన్.జనార్ధనరెడ్డి:- నేను వాస్తవాలే చెప్పాను.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- సర్, సమాధానం రాలేదు.

శ్రీ పి.కేశవ్:- లక్షలాది మంది రైతాంగానికి సంబంధించిన విషయం చెప్పాలి. సభ్యులు సహకరించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- మంత్రిగారిని ఆ మాటలు ఉపసంహరించుకోమనండి.

శ్రీ పి. కేశవ్:- అనంతపూర్ జిల్లాకు సంబంధించినది.

(అంతరాయం)

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- ఆయన మాటలను ఉపసంహరించుకోమనండి. చెప్పండి.

శ్రీ పి.కేశవ్:- మీ ద్వారా సభ్యురాలిని కోరుతున్నాను. ముఖ్యమైన అంశం సభ దృష్టికి తెచ్చే అవకాశం కల్పించమని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- రూల్ ప్రకారం అడుగుతున్నాను అధ్యక్షా. వ్యక్తిగత ఆరోపణలను ఉపసంహరించుకోమనండి. సర్...

శ్రీ పి.కేశవ్:- గౌరవ సభ్యులు నాకు సహకరించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- డిపార్ట్‌మెంట్‌తో ఎంక్వయిరీ చేయిస్తానని చెప్పవలసింది పోయి, నా మీద వ్యక్తిగత ఆరోపణలు చెయ్యడం ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారూ, మీరు వ్యక్తిగత ఆరోపణలు చేశారా?

డా.ఎన్.జనార్ధనరెడ్డి:- పర్సనల్ ఎలిగేషన్స్ ఏమీ లేవు. అవసరంగా మాట్లాడుతున్నారు. నేను ఉన్న వాస్తవాలే చెబుతున్నాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఇదేమిటి? ఒక్క దానిని అని ఈ రకంగా మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ బి.సి.గోవిందప్ప (కల్యాణదుర్గ):- అమె సభ్యత నేర్చుకోవాలి.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- నేను ప్రొటెస్ట్ చేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆల్‌రెడీ మీకు అవకాశం ఇచ్చాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- వ్యక్తిగత ఆరోపణలు చేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పర్సనల్‌గా ఏమీ చెయ్యలేదని అంటున్నారు.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- ఎందుకు సర్ ఇట్లా మాట్లాడుతారు? ఎలిగేషన్ చేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీడ్ కూర్చోండి.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- లేదు సార్. వారిని ఆ మాటలు ఉపసంహరించుకోమని చెప్పండి.

శ్రీ పి.కేశవ్:– అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చారు. జిల్లాకు సంబంధించిన సమస్య చెప్పనివ్వండి. జీరో అవర్ కోసం మేము రెండు గంటల నుంచి వెయిట్ చేస్తున్నాము. అనంతపురం జిల్లాకు సంబంధించిన సమస్య. లక్షలాది రైతాంగానికి సంబంధించిన సమస్య. ప్రస్తావించడానికి అవకాశం ఇవ్వవలసిందిగా నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను.

2.10 pm

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– స్పీకర్ సర్. మీరు నాకు అన్యాయం చేస్తారా? మంత్రి గారిని నా పై వేసిన ఆరోపణలను ఉపసంహరించుకోమని చెప్పండి. లేకపోతే నేను వాకౌట్ చేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జనార్దనరెడ్డి గారు మీరేమయినా పర్సనల్ ఎలిగేషన్స్ వారి పైన చేశారా?

డా.ఎన్.జనార్దనరెడ్డి:– పర్సనల్ ఎలిగేషన్స్ ఏమీ చేయలేదు. ఉన్న వాస్తవ విషయాలను చెప్పాను. అవాస్తవాలు చెప్పలేదు.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– అయన అన్నారు సర్. నాకు అవకాశం ఇవ్వండి. నేను వాకౌట్ చేస్తాను.

(నిలబడే ఉన్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు అవకాశం ఇచ్చాను. వాకౌట్ చేస్తామని అన్నారు. మీరు చేయలేదు. మిస్టర్ కేశవ్ మాట్లాడండి.

శ్రీ పి.కేశవ్:– సంతోషం అధ్యక్షా, ఇప్పటికైనా నాకు అవకాశం వస్తున్నది. మీ ద్వారా తోటి శాసన సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వారిని కూర్చోమనండి. లక్షలాది ప్రజలకు సంబంధించిన సమస్య.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– నా పర్సనల్ విషయం కాదు. ఇస్యూ మీద కరక్టు సమాధానం రాలేదు. చెప్పమనండి. లేకపోతే నేను వాకౌట్ చేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వాకౌట్ చేయండి.

శ్రీ పి కేశవ్ – మీ ద్వారా శాసన సభ్యులకి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు కూడా అనంతపురం జిల్లాతో అవినాభావ సంబంధం కలిగి ఉన్నారు. అనంతపురం జిల్లా గురించి వారికి తెలుసు. ఇప్పుడు చెప్పుకునే దానికి అవకాశం వచ్చింది. కనుక నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. నన్ను మాట్లాడనివ్వండి. అందరూ కూడా దీని మీద స్పందించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

(అంతరాయం)

దయచేసి లక్షలాది ప్రజలకు సంబందించిన విషయాలు ప్రభుత్వ దృష్టికి తేసుకువస్తున్న సమయంలో వారిని శాంతంగా సహకరించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– నేను వాకౌట్ చేస్తాను. నాకు అవకాశం ఇవ్వండి. సర్. హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో మినిస్టరు గారు మరో ముగ్గురు – నలుగురు కలసి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు. దాని మీద ప్రభుత్వాన్ని జుడిషియల్ ఎంక్వయిరీ చేయమని రిక్వెస్ట్ చేయడం జరిగింది. కాని మంత్రిగారు సరిగా స్పందించలేదు. ఈ విధంగా రాష్ట్ర ప్రజల డబ్బు కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతోంది. అధికార పార్టీకి చెందిన కొంతమంది మంత్రులు, శాసన సభ్యులు, అధికారులు కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు సర్.

(అంతరాయం)

శ్రీ పి.అశోకగజపతి రాజు:– వాటీజ్ దిస్ సర్? షీ ఈజ్ మిస్ యూజింగ్ ది మైక్. వారు జీరో అవర్ మెన్షన్ చేస్తామన్నారు. చేశారు. జీరో అవర్ మెన్షన్ చేసిన తరువాత గౌరవ మంత్రి గారు సమాధానం ఇచ్చారు. ఇంకా ఏమిటి సర్? స్వీపింగ్ రిమార్క్స్ చేయడం న్యాయమా? క్వెండ్లీ డిస్‌కనెక్ట్ ది మైక్.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– అవినీతిని అంతమొందిస్తానని చెప్పిన ముఖ్యమంత్రిగారు ఏం చేస్తున్నారు సర్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు వెళ్లిపోతామని చెప్పారు కదమ్మా. ఎన్ని సార్లమ్మా? ఏం మాట్లాడతారు?

డా.ఎన్.జనార్ధనరెడ్డి:– వారి మానసిక పరిస్థితి మీద నాకు అనుమానంగా ఉంది. ఈనాడు రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రిగా గౌరవ శాసన సభ్యురాలి ఆరోగ్య పరిస్థితి నేను తెలుసుకోవాలనుకుంటున్నాను. మానసిక ఆరోగ్య పరిస్థితి బాగోలేదేమో? లేకపోతే ఏమిటి అధ్యక్షా, మాట మారుస్తున్నారు. నాకు ఎవరో చెప్పారని ఇందాక అన్నారు. ఇప్పుడేమో ఇట్లా అంటున్నారు. నా రూమ్‌కి వారిని రమ్మనండి. మాట్లాడతాము. తప్పుంటే ఖచ్చితంగా యాక్షన్ తేసుకుంటాము. ఎన్నిసార్లు ఇలా మాట మారుస్తారు. ఆమె చరిత్ర అందరికీ తెలుసు. ఏ విధంగా టి.డి.పి. పార్టీలోకి వచ్చిందీ, ఎందుకోసం వచ్చిందీ యావత్ ఆంధ్ర రాష్ట్రానికి తెలుసు. ఈ విధంగా ఎలిగేషన్స్ చేయడం మంచిది కాదు. మాకూ మనసు ఉంది. ప్రూఫ్ ఉంటే చెప్పమనండి. ఏమీ లేదు. రు.6.00 కోట్ల మందులకు ఆర్డర్ ఇచ్చారన్నారు. ఇచ్చింది కేవలం రు.4 లేక 5 కోట్ల లోపే, మీరు రండమ్మా మేము ఫైల్స్ చూపిస్తాము.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– అది ఇచ్చారు సర్. ఒకసారి ఎంక్వయిరీ చేయించండి.

డా.ఎన్ జనార్ధనరెడ్డి:– అధికారుల ముందు చూపిస్తాను రండి. ఐ వీల్ నెవర్ గో బ్యాక్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు రికార్డులు చూపిస్తామన్నారు.. రూముకు రమ్మన్నారు. వెళ్లి చూడండి. అంతకన్నా ఏం కావాలి?

శ్రీ పి.కేశవ్:– సర్. రెండు గంటలు శ్రమ పడితే ఇప్పటికి అవకాశం వచ్చింది. కేవలం రెండు నిముషాలలో చెబుతాను. ప్రభుత్వం వారు, ముఖ్యమంత్రిగారు గత మూడు సంవత్సరాలుగా నెలకొన్న తీవ్రమైన కరువు పరిస్థితులకు స్పందించి గతంలో ఎన్నడూ లేని విధంగా హెక్టారుకు రు.1000 లు చొప్పున రైతులకు ముఖ్యంగా వేరుశనగ వేసిన వారికి నష్టపరిహారం చెల్లించడం జరిగింది. ఇప్పటికే జిల్లా యంత్రాంగం రైతులకు దాదాపు రు.30 కోట్లు పంపిణీ చేయడం జరిగింది. అయితే ఇంకా రావలసిన చిన్న, సన్నకారు రైతులు చాలామంది మిగిలిపోయారు. వారందరికి కూడా పంపిణీ చేయడానికి కావలసిన మొత్తాన్ని ప్రభుత్వం వారు తక్షణమే విడుదల చేసి, మిగిలిపోయిన రైతులకు కూడా నష్ట పరిహారం అందించవలసిందిగా సత్వరమే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే నష్టపోయిన రైతులకు లభించవలసిన క్రాప్ ఇన్యూరెన్స్ అనంతపురం జిల్లాకు దాదాపు రు.40.00 కోట్లకు అంచనా వేసినట్లు తెలిసింది. సంబంధించిన ఫైలు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. అనంతపురం జిల్లా పరిస్థితి దృష్టిలో ఉంచుకొని రైతాంగాన్ని ఆదుకోవడం కోసం అవసరం అయితే ప్రభుత్వం ప్రత్యేక అధికార బృందాన్ని ఢిల్లీకి పంపించి తక్షణమే ఫైల్ క్లియర్ చేసుకుని వీత్తనాల సీజన్‌లోనే రైతుకు డబ్బు అందించేలా చేస్తే రైతాంగం ఊరట చెందుతుంది. కరువుతో నష్టపోయిన జిల్లాకు సంబంధించి స్పందించి ప్రభుత్వం వారు ప్రకటన చేస్తే మంచిదని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(శ్రీ పి.చంద్రశేఖర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ టి.దేవేందర్ గౌడ్:– గౌరవ శాసన సభ్యులు అనంతపురం జిల్లాలో అక్కడ రైతాంగం ఎదుక్కుంటున్న సమస్యల గురించి తెలియజేశారు. ప్రభుత్వ పరంగా ఇదివరకు ఎన్నడూ చేయని విధంగా రమారమి రు.30 కోట్లు రిలీజ్ చేశాము. అయినా ఇంకా కొంతమంది సన్నకారు చిన్నకారు రైతులకు అందించ వలసి ఉందని వారు మా దృష్టికి తీసుకు వస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి తగిన విధంగా వారికి సహాయం చేసేట్లు ప్రయత్నం చేస్తానని చెబుతున్నాను. అదే విధంగా క్రాప్ ఇన్యూరెన్స్ ఎమౌంట్ రు.40 కోట్లు రావలసి ఉంది. వాటిని త్వరగా క్లియర్ చేసేట్లుగా ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. వాటిని త్వరగా క్లియర్ చేయించి తప్పనిసరిగా రైతాంగాన్ని ఆదుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ జి.శ్యామ్‌సుందర్ శివాజి (సోంపేట):– అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ఆరోగ్య శాఖామంత్రి గారికి సంబంధించినది. వారు బయటకు వెళ్లినట్లు ఉన్నారు. వేరే ఎవరయినా నోట్ చేసుకుని తరువాత వారి దృష్టికి తీసుకువెళ్లవలసిందిగా కోరుతున్నాను. ఉత్తరాంధ్ర జిల్లాలకు కె.జి.హెచ్ హాస్పిటల్ ప్రధానమైనది. అక్కడ నిత్యం కొన్ని వందల మంది పేద వారు చేరుతుంటారు. అందులో క్యాన్సర్ ట్రీట్‌మెంట్ గురించి కె.జి.హెచ్ కు వస్తున్న పేద ప్రజలు ఉపయోగం కోసం గతంలో కోబాల్ట్ యూనిట్ లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రారంభిస్తే కొన్ని నెలల నుంచి అది కావాలని మూలన పెట్టారో లేక విషయం తెలియదు కాని అది పని చేయడం లేదు. 1991 అక్టోబరు నుంచి కోబాల్ట్ యూనిట్ పని చేయడం లేదు. అంటే ఎనిమిది సంవత్సరాల నుంచీ కోబాల్ట్ యూనిట్ పని చేయడం లేదు. దాని కారణంగా క్యాన్సర్ ట్రీట్‌మెంట్ కొరకు కె.జి.హెచ్.కి వస్తున్న పేద రోగులను ప్రయివేట్ హాస్పటల్స్‌కు డైవర్ట్ చేస్తున్నారు. వాళ్లు వేలాది రూపాయలు ఈ విధంగా ప్రయివేట్ హాస్పటల్స్‌కు వెచ్చించి ఎలా ట్రీట్‌మెంట్ పొందగలుగుతారో నాకు అర్థం కావడం లేదు. ఈ కోబాల్ట్ యూనిట్ విషయం గురించి నేను స్వయంగా విచారిస్తే దాని రిపేరీ గురించి ఢిల్లీ నుంచి రావాలి కాబట్టి అలస్యం అవుతుందని సిన్నటికి సిన్న డి.ఎం.గారు కూడా చెప్పడం జరిగింది. ఎనిమిది సంవత్సరాల సుధీర్ఘ కాలం ఒక హాస్పిటల్‌లో వున్న కోబాల్ట్ యూనిట్‌ను మరమ్మత్తు చేయడానికి సమయం చాలలేదంటే దాని తాలుకు పరిస్థితులను అర్థం చేసుకోవాలి. అందులోని లోటుపాట్లు కూడా గమనించాలి. అసలు ఆ యూనిట్ బాగానే వున్నదనేది మా అనుమానం ఆరోపణ కూడా. ఆ యూనిట్ విషయం పర్యవేక్షించి పేద రోగుల గురించి ఆ వైద్య సౌకర్యం కల్పించాలనేది నా మొదటి విజ్ఞప్తి రెండవది ఫోర్డ్ ట్రస్ట్ వాళ్లు కొన్ని లక్షల ఖరీదు చేసే జనరేటర్‌ను కె.జి.హెచ్.కి డొనేట్ చేశారు. జనరేటర్ నడవడానికి అవసరమైన డిజిల్‌కు గ్రాంటు లేదని చెప్పి అది ఐడల్‌గా వుండడంతో తప్పు పడుతున్నది. ఆ డిజిల్ గురించి గ్రాంటు ఇప్పించి, ముఖ్యంగా కోబాల్ట్ యూనిట్‌ను నడిచే ఏర్పాటు చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

2·20 మ·

డా.జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, అక్కడ వుండే కాన్సర్ రోగుల చికిత్స నిమిత్తం కోబాల్ట్ యూనిట్‌ను వెంటనే బాగు చేయించడానికి చర్యలు తీసుకుంటాము. డీజిల్ గ్రాంటు విషయం పరిశీలించి వెంటనే నిధులు మంజూరు చేస్తాము.

శ్రీ వై.కిష్టారెడ్డి (కల్యకుర్తి):– అధ్యక్షా, గౌరవనీయ మంత్రివర్యులు దేవేందర్‌గౌడ్ గారికి సంబంధించిన విషయం. నా నియోజక వర్గంలో ఈ సంవత్సరం ముగ్గురు పిడుగుపడి చనిపోయారు. దాదాపు ఏడుమంది సన్న, చిన్నకారు రైతులకు సంబంధించిన 14 పశువులు చనిపోయాయి. చోరకొండ గ్రామానికి సంబంధించిన చిన్ని రంగమ్మగారు ఏప్రిల్ నెల 21వ తారీఖు నాడు పిడుగుపడి చని పోయింది. ఆమె వితంతువు. ఆమెకు 13 మరియు 6 సంవత్సరాల వయస్సు కలిగిన ఇద్దరు అమ్మాయిలు ఒక కుమారుడు వున్నారు. ఆ తరువాత జూన్ నెల 16వ తారీఖు నాడు కంసాన్‌పల్లి గ్రామంలో పిడుగుపడి 50 సంవత్సరాల వయస్సు వున్న గౌలి రంగయ్యగౌడు మరియు 18 సంవత్సరాల వయస్సు వున్న కుమారి యాదమ్మ చనిపోవడం జరిగింది. 5 మంది

మహిళలు రైతు కూలీలు తీవ్రంగా గాయపడి కల్వకుర్తి హాస్పటల్‌లో 10 రోజులు చికిత్స పొంది ఇప్పటికి నెల రోజులు అవుతున్నప్పటికి కూడా కూలి చేసుకునే పరిస్థితిలో లేరు. ఎక్స్‌గ్రేషియా గురించి మొరపెట్టుకొనుటకు ముఖ్యమంత్రిగారికి కూడా నేను వ్రాత పూర్వకంగా అందజేయడం జరిగింది. ఇంతకు క్రితం పిడుగుపడి చనిపోయిన వారికి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇచ్చిన సందర్భాలు వున్నాయి. అందుచేత తమ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారు హౌస్‌లో లేరు. మా ఇండిపెండెంట్ సభ్యులకు న్యాయం జరగడం లేదు. జీరో అవర్‌లో 10, 15 నిమిషాలు మాట్లాడుతున్నారు. ఇప్పుడేమో మాకు సమయం ఇవ్వలేదు. సంబంధించిన మంత్రిగారు హౌస్‌లో లేరు. పితంతువు అయిన పిన్ని రంగమ్మగారికి, గౌలి గంగయ్యగారికి, కుమారి యాదమ్మగారికి పిడుగుపడి చనిపోయిన ఈ వ్యక్తులకి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. గాయపడి ఈనాటికి కోలుకోలేని పరిస్థితిలో వున్న శ్రీమతి పుష్ప, లింగమ్మ, చంద్రకళ, కుమారి ఎన్నమ్మ, కుమారి భారతమ్మలకు కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మనవిచేస్తున్నాను. మనుషులు చచ్చిపోతే ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారు. కానీ పశువులు చనిపోతే ఆ రైతుకు కూడా ఏదయినా సహాయం చేయాలి. ఇద్దరు గిరిజన రైతులు ముగ్గురు బి.సి. రైతులు, ఒక ఓ.సి. రైతుకు సంబంధించిన పశువులు మొత్తం పిడుగుపడి చనిపోయాయి. ఆ పశువులు చనిపోయిన రైతులకు ప్రభుత్వం సహాయం చేసి వారు వ్యవసాయం చేసుకునే అవకాశం కల్పించాలని వినయపూర్వకంగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందులకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు:– అధ్యక్షా, ఇండిపెండెంట్ సభ్యులకు తగిన అవకాశాలు ఇక్కడ రావడం లేదని అన్నారు. తమ ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వారు స్పీకర్ ఛేంబర్‌లోకి వెళ్లి స్పీకర్‌గారితో మాట్లాడితే స్పీకర్‌గారికి ప్రత్యేకంగా విశాల హృదయం వున్నది కాబట్టి వారికి కావలసిన అవకాశాలు కల్పిస్తారని మనవిచేస్తున్నాను. చాలా మంది వ్యవసాయదారులకు నష్టం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పశువుల ప్రాణాలు కూడా పోయాయని ఎక్స్‌గ్రేషియా గురించి డిమాండ్ లేవనెత్తడం జరిగింది. ఆ విషయంలో ఖచ్చితంగా ఆలోచిస్తాము. తగిన చర్యలు తీసుకొంటాము.

అర్జీల సమర్పణ

శ్రీ పాటూరు రామయ్య:– శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం వరిశాం గ్రామం వద్ద సాంక్రిన్ పిస్టల్స్ రింగ్స్ పరిశ్రమ వున్నది. అందులోని కార్మికులకు ఎలాంటి చట్టాలు వర్తింపచేయడం లేదు. కనీస వేతనాలు చెల్లించడం లేదు. అప్పాయింట్‌మెంట్ ఆర్డర్స్ జారీ చేయడం లేదు. ప్రావిడెంట్ ఫండ్ చెల్లించడం లేదు. అడిగితే వేధింపులు. వాళ్లు దాదాపు 170 రోజుల నుంచి సమ్మెలో వున్నారు. ప్రభుత్వంలోని లేబర్ ఆఫీసర్లు మేనేజ్‌మెంట్ తొత్తులుగా పని చేస్తున్నారు. ఏమీ పాటించడం లేదు. ఇప్పుడు మంత్రిగారి దృష్టికి తెచ్చాము. లేబర్ కమీషనర్ దృష్టికి తెచ్చాము. సమస్య పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ను ఛైర్మన్‌గారికి అందజేయడం జరిగింది)

శ్రీ డి.చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, నా నియోజక వర్గంలో శ్రీరాంసాగర్ లోయర్ మానేరు డ్యాంలో మునిగిపోయిన సంఘం గ్రామస్థుల ఇళ్లు నోటిఫికేషన్ మరియు రిక్విజేషన్‌లో అంచనాలు వుండి కొలతలు లేని 450 మంది ఇళ్లకు నష్టపరిహారం యివ్వలేదు. 18 సంవత్సరాలుగా బాధపడుతున్న వెతాంగం అంతా రేపు ఇక్కడకు వస్తున్నారు. వారికి 16 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించవలసినదిగా నేను పంపే పిటిషనను పిటిషన్ కమీటికి పంపించి విచారణ జరుపవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్‌ను ఛైర్మన్‌గారికి అందజేయడం జరిగింది)

శ్రీ కె.సుబ్బరాజు:- అధ్యక్షా, ఇది చేనేత సహకార సంఘం పెట్టుకున్న పిటీషన్. చేనేత రంగంలో పవర్ లూమ్ రంగాన్ని ప్రోత్సహించిన కారణంగా చేనేత రంగం అనేది క్రమంగా నష్టపోతున్నది. అలాగే చేనేత సహకార సంఘం కొనుగోలు అలాగే అప్‌కోకు ఇచ్చిన పద్ధతిలో సహకార సంఘాలకు కూడా 20 శాతం రిబేట్ ఇస్తూ ఈనాడు సంక్షోభంలో వున్న చేనేత రంగాన్ని ఆదుకోవలసిందిగా సహకార సంఘం పెట్టుకున్న పిటీషన్‌ను తమ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నాను.

(పిటీషన్‌ను ఛైర్మన్‌గారికి అందజేయడం జరిగింది)

శ్రీ ఎం.అంజనేయులు (పెందుర్తి):- అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో 25 సంవత్సరాల దళిత మహిళకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేస్తే ఆమె చనిపోయింది. ఆ కుటుంబం చాలా దారిద్ర్యంలో వున్నది. అందుకని ఆ కుటుంబం కోసం ఎక్స్‌గ్రేషియా యివ్వవలసిందిగా కోరుతూ వాళ్లు పంపించిన పిటీషన్‌ను పిటీషన్ కమిటీకి పంపవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్‌ను ఛైర్మన్‌గారికి అందజేయడం జరిగింది)

శ్రీ ఆర్.చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా,.....

శ్రీ కె.రామకృష్ణ:- అధ్యక్షా, పిటీషన్స్ ఇచ్చేప్పుడు కూడా వీళ్లది ఏమిటి? చంద్రశేఖరరెడ్డిగారు మీరు కొద్దిసేపు ఊరుకుంటే మేము ప్రశాంతంగా పిటీషన్స్ ఇచ్చుకునే అవకాశం వుంటుంది. రాష్ట్రవ్యాప్తంగా పది సంవత్సరాలుగా ల్యాబ్రేరియన్స్‌కు ఉద్యోగాలు
2-30 | యివ్వడం లేదు. వారు ముఖ్యమంత్రి దగ్గరకు కూడా వెళ్లారు. ల్యాబ్రేరియన్స్
మ. | పోస్ట్స్ ఫిలప్ చేస్తామని అన్నారు. మన రాష్ట్రంలో ల్యాబ్రేరియన్స్‌గా ట్రైనింగ్ మనవారు నిరుద్యోగులుగా వున్నారు. దయచేసి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్‌ను ఛైర్మన్‌గారికి అందజేయడం జరిగింది)

శ్రీ వి.నారాయణరావు:– అధ్యక్షా, నల్గొండ జిల్లాలోని సర్వేల్ గ్రామంలో గురుకుల విద్యాలయం వుంది. 350 మంది విద్యార్థులకు 1991 నుండి యిప్పటి వరకు రోజుకు రు.7 చొప్పున మాత్రమే భోజనసదుపాయాల కొరకు డబ్బు కేటాయిస్తూ వున్నారు. ఆ డబ్బు కూరగాయలకు కూడా సరిపోవడం లేదు. క్వాలిటీ భోజనం విద్యార్థులకు పెట్టడం లేదు. నేడు యిస్తున్న రు.7 రు.14 కి పెంచవలసిందిగా గురుకుల పాఠశాల విద్యార్థులు కోరుతున్నాను. వారి పిటిషన్‌ను పంపుచున్నాను.

(పిటిషన్‌ను ఛైర్మన్‌గారికి అందజేయడం జరిగింది).

శ్రీ జె.రంగారెడ్డి:– అధ్యక్షా, అటవీ శాఖలో 1100 మంది ఫారెస్ట్ వర్కర్స్ పని చేస్తున్నారు. వారు గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ వారిని పర్మనెంట్ చేయకపోగా 1997లో వీరిని పదవినుండి తొలగించడం జరిగింది. వీరిని గురించి శాసనసభలో ప్రస్తావించినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి రెండు, మూడు రోజుల్లో వీరిని తీసుకుంటామని చెప్పడం జరిగింది. కానీ యింతవరకు వీరిని తీసుకోలేదు. ఆ వర్కర్స్ చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు యిచ్చిన హామీ ప్రకారం వారిని పనిలోకి తీసుకోవాలని, వారిని పర్మనెంట్ చేయాలని కోరుతూ తమ ద్వారా పిటిషన్ పంపుతున్నాను.

(పిటిషన్‌ను ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది)

శ్రీ ఎన్.నరసింహారెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని వోకేషనల్ పార్ట్‌టైమ్ జూనియర్ లెక్చరర్స్ ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినప్పటికీ రెగ్యులరైజ్ చేయలేదు 600 గంటలు పని చేసిన వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ పిటిషన్ పెట్టుకున్నారు. తమ ద్వారా పిటిషన్స్ కమిటీకి పంపుతున్నాను.

(పిటిషన్‌ను ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది)

శ్రీ కె.నూకరాజు:– అధ్యక్షా,

శ్రీ ఎం.కోదండరెడ్డి:– అధ్యక్షా, ఏడు రిప్రజెంటేషన్స్ వున్నాయి. పేర్లు మాత్రమే చదువుతాను.

1. ఆంధ్రప్రదేశ్ కిరోసిన్ హోల్‌సేల్ డీలర్స్ అసోసియేషన్ వారి సమస్యలు
2. నాన్ ఫార్మల్ ఎడ్యుకేషనల్ సూపర్‌వైజర్స్ సమస్యలు
3. క్వాలిఫైడ్ క్యాండిడేట్స్ అసోసియేషన్ వారి సమస్యలు
4. సెకండరీ గ్రేడ్ టీచర్స్ అసోసియేషన్స్ వారి సమస్యలు.

5. వోకేషనల్ యిన్‌స్ట్రక్టర్స్ సమస్యలు.

6. ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ వారి సమస్యలు.

7. గ్రంథాలయ సిబ్బంది పోరాట సమితి వారి సమస్యలు.

(పిటీషన్స్ ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది)

ఛైర్మన్:– 304 నిబంధన క్రింద ప్రస్తావించదలచిన అంశాన్ని ప్రోస్‌పోన్ చేయడమైనది.

శ్రీ కె.నూకరాజు:– అధ్యక్షా, నాకు అవకాశం యివ్వరా?

శ్రీమతి ఎస్.లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రిలో అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేస్తున్న దళిత మహిళను అనేక యిబ్బందులకు గురి చేస్తూ, ఆమెకు రావలసిన జీతం కూడా రాకుండా అపు చేయడం జరిగింది. ఆమెకు న్యాయం జరపవలసిందిగా కోరుతూ విజ్ఞాపన పత్రం పంపుతున్నాను.

(పిటీషన్ ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది)

శ్రీ ఆర్.చంద్రశేఖర్ రెడ్డి:– అధ్యక్షా, చాలా రోజుల క్రిందటనే బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో స్పీకర్ గారి అధ్యక్షతన ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. మా పార్టీ తరుపున ముగ్గురికి జీరో అవర్‌లో అవకాశం వుండాలనేది ఆ నిర్ణయం సారాంశం. లేనట్లయితే మాకు అన్యాయం జరుగుతుంది. మా పార్టీ తరపున ముగ్గురం జీరో అవర్‌లో మాట్లాడేందుకు పేర్లు యిచ్చాము. నూకరాజుగారు తమ కాన్‌స్టిట్యుయెన్సీ గురించి మాట్లాడాలనుకుంటున్నారు.

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్:– మీరు స్పీకర్ గారిని క్వశ్చన్ చేస్తున్నారు?

(అంతరాయం)

శ్రీ ఆర్.చంద్రశేఖరరెడ్డి:– ఈ హౌస్‌కి యిద్దరు స్పీకర్స్ అవసరం లేదు. నువ్వు కూర్చో. ఒక్క స్పీకర్ వుండడం మంచిది. మా రిక్వెస్టు ఏమంటే మేము 216 మంది సభ్యులం వున్నందున మా నియోజకవర్గ సమస్యలను కూడా ప్రస్తావించవలసిన అవసరం వుంది. మా సభ్యుల ఆవేదన తమరు అర్థం చేసుకోవాలి. ప్రతిపక్షాలు మాట్లాడేది వినిపోవడానికేనా మేము సభకు వచ్చేది అని చాలామంది సభ్యులు అడుగుతున్నారు. అధ్యక్షా, నూకరాజుతో మాట్లాడించండి.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– ఛీఫ్ విప్ గ్గారూ, అందరూ సభ్యులే కదా.

శ్రీ ఆర్.చంద్రశేఖర రెడ్డి:– అధ్యక్షా, అన్ని పార్టీల ప్రయోజనాలను కాపాడుతూనే వున్నాను. నాడ్యూటీస్ గురించి నాకు బాగా తెలుసు.

ఛైర్మన్.– నాకు అభ్యంతరం లేదు. మీ మాట మీద గౌరవంతో నేను నూకరాజుగారికి అవకాశం యివ్వడానికి ఒప్పుకుంటున్నాను

శ్రీ కె.నూకరాజు:– అధ్యక్షా, నా నియోజక వర్గంలో 1995–96 సంవత్సరంలో దాదాపు 30 కిలోమీటర్ల జడ్పి రోడ్డు చేసే పనిని ఆర్ అండ్ బి కి హ్యాండ్ ఓవర్ చేయడం జరిగింది కానీ కాంట్రాక్టర్ల డిలే వల్ల రోడ్డు ఎగ్జిక్యూషన్ జరగలేదు. పాయకరావుపేట నుంచి అరట్లకోట, మంగవరం, సత్యవరం, మాచయ్యపేట మీదుగా పెంటకోటకు ఒక రోడ్డు, పాయకరావు పేట నుండి పాల్తేరు, శ్రీరాంపురం నుండి కుమారపురం వరకు ఒక రోడ్డు ఆర్ అండ్ బి వారు టేకప్ చేయడం జరిగింది. కాంట్రాక్టర్ల డిలే వల్ల మూడు సంవత్సరాలు గడిచినా రోడ్ల ఎగ్జిక్యూషన్ జరగడం లేదు. ప్రజలు, రైతులు యిబ్బందులు పడుతున్నారు. సత్యవరం గ్రామంలో తమలపాకు, చెరకు అరటి తోటలు ఎక్కువ. తుని మార్కెటింగ్ సెంటర్‌కు తీసుకువెళ్లవలసి వుంటుంది. పాయకరావుపేట షుగర్ ఫ్యాక్టరీకి వెళ్లడానికి రైతులు యిబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఆ కాంట్రాక్టర్‌ను తొలగించి, ఆల్టర్‌నేటివ్ సొల్యూషన్ ఆలోచించి ఆర్ అండ్ బి రోడ్స్‌ను టేకప్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు నాబార్డ్ గ్రాంట్ నుండి ఈ రోడ్డు కొరకు కోటి రూపాయలు యిచ్చారు. ఆర్ అండ్ బి వారు ఈ రోడ్డుకు యివ్వకుండా యితర రోడ్లకు యిచ్చారు. ఆ పనులు సక్రమంగా జరుగుతున్నాయి. ఆర్ అండ్ బి కి నిధులను ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం లేదు. ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌ను ఆదేశించి అయిక్కడిలే చేసిన కాంట్రాక్టర్‌ను తొలగించి ఆల్టర్‌నేటివ్ స్కెప్ తీసుకొని, తక్షణమే ఆ రోడ్డును ఎగ్జిక్యూట్ చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

Shri P.Ashok Gajapathi Raju:- Sir, I had noted down the points raised by the Hon'ble Member. We will go into the matter, get it examined and we will try to see that the works on these roads would start as early as possible.

(Mr. Speaker in the Chair)

ప్రభుత్వ ప్రతిపాదన:
శ్రీమతి కే.జ్యోతిదేవి సస్పెన్షన్ ఉపసంహరణ గూర్చి.

Sri Gade Venkata Reddy:- Sir, one unfortunate incident had happened in the forenoon and an Hon'ble Lady Member was suspended for the rest of the session. Being a new Member, she is not aware of the Rules. Sir, we hope hereafter, the rules will be followed. Hence, I request you to revoke her suspension.

2.40 మ. Sri P.Ashok Gajapathi Raju:- I feel it is very funny. My friend Sri Gade Venkat Reddy is saying that "we hope that the rules will be followed".

Sri Gade Venkat Reddy:- If not hope, we shall follow the rules.

Sri P.Ashok Gajapathi Raju:- If it is shall, I am the first person to feel happy about it. Speaker Sir, it is never our pleasure to recommend for suspension of any Member of this August House.

Sri Gade Venkat Reddy:- Atleast you accept.

Mr.Speaker:- Let us follow the system. O.K. I will revoke the suspension.

Sri Gade Venkat Reddy:- Thank you Sir.

Smt. N.Laxmi Parvathi:- Thank you sir.

Sri P.Ashok Gajapathi Raju:- Minister for Finance & Legislative Affairs):- Sir, under proviso to sub-rule 2 of Rule 300 of the Rules of Procedure, I beg to move:

"That the suspension of Smt. K. Jyothi Devi be revoked with immediate effect".

Mr.Speaker:- Motion moved. Now the question is:

"That the suspension of Smt. K.Jyothi Devi be revoked with immediate effect."

(Pause)

The Motion was adopted and the suspension was revoked.

ప్రభుత్వ బిల్లులు:
1998 ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛనుల చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (మూడవ సవరణ) బిల్లు.

Deputising the Chief Minister, Minister for Finance and Legislative Affairs (Sri P.Ashok Gajapathi Raju:- Sir I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Third Amendment) Bill, 1998".

Mr.Speaker:- Motion moved. The question is:

"That leave be granted to intrcduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Third Amendment) Bill, 1998".

(Pause)

The Motion as adopted and the Bill was introduced.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- అధ్యక్షా, తమరి దృష్టికి ఒక విషయం. తమరి ముందే ఒకటి రెండు సార్లు చర్చ జరిగింది. సి.ఎం.గారు కూడా అంగీకరించేరు. అయినప్పటికీ. ఎక్స్ లెజిస్లేచర్స్ మెడికల్ ఫెసిలిటీ అన్న మాట తీసుకోలేదు మళ్ళీ.

మిస్టర్ స్పీకర్:- ఫస్టు పాయింటు ఏమిటంటే, మీరంతా కన్సిడరేషనుకు ఒప్పుకుంటున్నారా? ఇంట్రడ్యూస్ చేశారు.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- రేపు అన్నారు కదా సార్?

మిస్టర్ స్పీకర్:- రేపు టైము ఉండక పోవచ్చు.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- లేకపోతే ఈవేళ పెట్టండి.

Sri P.Ashok Gajapathi Raju:- Even if the House does not pass this Bill, I have no objection.

మిస్టర్ స్పీకర్:- ఎక్స్ ఎమ్మెల్యేలకు మెడికల్ ఫెసిలిటీస్ గురించి సజెస్టు చేశారు, అది కూడా కలిపితే బాగుంటుందని అంటున్నారు.

Sri P.Ashok

Sri P.Ashok Gajapathi Raju:- they know my views on that.

Mr.Speaker:- O.K. Move the bill for consideration.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Third Amendment) Bill, 1998 be taken into consideration."

Mr.Speaker:- Motion move:

Sri P.Ashok Gajapathi Raju:- Sir During the last Session a ceiling was fixed for 30000 kilometers for the Legislators' travelling purpose. The Railways have calculated at 5000 kilometers journey at one go. No. Legislator will travel 5000 kilometers continuously at one go from the capital city of Hyderabad to any place in Andhra Pradesh. Therefore, it is fixed at 800 kilometers for the purpose of calculation and for issuing coupons by the Railways.

Mr.Speaker:- The question is:

"That Andhra Pradesh payment of Salaries and Pension and Removal of Disqualifications (Third Amendment) Bill, 1998 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES

Mr.Speaker:- There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title.

The Question is:

"That the Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and the Clause 2, Clause 1, Enacting Forumula and Long Title were added to the Bill.

2.50 pm | శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఎక్స్ లెజిస్లేటర్స్ విషయం చేర్చమని చెప్పండి సార్.

మిస్టర్ స్పీకర్:- అడిగేను. ఆల్రెడీ అడిగేను.

శ్రీ కె.పుట్టరాజు:- సి.ఎం.గారు కూడా ప్రామిస్ చేశారు.

Sri P.Ashok Gajapathi Raju:- They all know my personal views on that.

Mr.Speaker:- In the Business Advisory Committee meeting held on 16th July, 1998, the Chief Minister has agreed for that.

Dr.D.Sivaram:- The Hon'ble Chief Minister has also assured to consider the matter.

Sri Ch.Rajeswara Rao:- When the Hon'ble chief Minister has agreed for it why.....

Mr.Speaker:- It is a very simple thing.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- అధ్యక్షా, మీరు తప్ప ఎవరూ వేదులేరు.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- అధ్యక్షా, దీని విషయంలో ఎమెనిటీస్ కమిటీలో కాకుండా బి.ఎ.సిలో ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు. దయచేసి మంత్రి గారిని ఒప్పుకోమని చెప్పండి. మినిస్టరు గారిని కూడా కోరుతున్నాను. చాలా కాలం నుంచి యిది పెండింగులో వుంది. ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. దయచేసి ఫైనాన్సు మినిస్టరు గారిని ఒప్పుకోమని మా పార్టీ తరపున రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ సివాచ్- రాజేశ్వరరావు:- అధ్యక్షా,-ఇంకా ఈ బిల్లులో మంత్రిగారు దానిని చేర్చ లేదు. ఈ బిల్లుకు, మేము అడుగుతున్నదానికి సంబంధం లేదు. ఈ బిల్లును ఆమోదించడానికి మాకు అభ్యంతరం లేదు. సందర్భం వచ్చింది కాబట్టి మంత్రి గారికి మనవి చేస్తున్నాను. వారి వ్యక్తిగత అభిప్రాయాలు అందరికీ తెలుసునని వారే చెబుతున్నాడు, యిక్కడ వ్యక్తిగత అభిప్రాయం కాదు. సభలో మనం పర్మిషన్ ముఖ్యమంత్రి గారు దానిని ఆమోదించేక, ఎక్స్ ఎమ్మెల్యేలకు, ఎక్స్ ఎంపీలకు సంబంధించినంతవరకూ ఆ సౌకర్యం కల్పించేందుకు సూత్రబద్ధంగా చర్చ తర్వాత అంగీకరించేరు. ఇప్పుడు ఉన్నా లేకపోయినా, దానిని దృష్టిలో వుంచుకుని మరొక అవకాశం తీసుకుని రేపే ఆ బిల్లును తీసుకువచ్చి, అవసరమైతే ఆర్డినెన్సు తీసుకువచ్చి, చట్టబద్ధం చేయండి. చాలా మంది ఎక్స్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల భార్యలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. అందరూ ఆస్తిపరులు కారు. గతంలో వేదవాళ్ళు, గిరిజనులు, హరిజనులు వచ్చారు. వారికి సమస్యలున్నాయి. యితర రాష్ట్రాలలో వున్నది. కొత్తదీ కాదు. యావద్భారతదేశంలో ఎక్స్ లెజిస్లేచరుకు ఈ సౌకర్యాలు యిచ్చిన మేరకు మనకు యివ్వకపోవడం మంచిది కాదు. ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. తప్ప, ఈ బిల్లు పట్ల వ్యతిరేకించడం గాని, అడ్డుకోవడం గాని మా ఉద్దేశం కాదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మీకు కూడా తెలుసు. బి.ఎ.సి.లో గౌ. ముఖ్యమంత్రి గారు ఉన్నపుడు ఈ చర్చ జరిగింది. కాని ఫైనాన్సు మినిస్టరు గారంటారు, నావద్ద డబ్బెక్కడుంది ఎక్స్ ఎమ్మెల్యేలకు యివ్వడానికి అని. తెల్లకార్డులున్న వారికి ఇస్తామంటారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు తెల్ల కార్డులెందుకుంటాయి. వుంటే నిజానికి దేశం ఎప్పుడో అభివృద్ధి చెంది వుండేది. కాబట్టి దయచేసి మానవతాదృక్పథంతో అశోకగజపతిరాజు గారు మరొకసారి ఆలోచించి ఎక్స్ లెజిస్లేటర్సుకు ఆరోగ్య సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, పోయినసారి శాసనసభలో చర్చకు వచ్చినపుడు నేను యిదే విషయం గురించి చేశాను. శాసనసభకు ఒకసారి కంటెస్టు చేస్తే, వారు ఉన్న ఆస్తినంతా పోగొట్టుకుని పేదవాళ్లు అవుతారని నేనంటే నవ్వడం కూడా జరిగింది. వారు చెప్పారు. మెడికల్ క్రింద యిస్తే పెద్ద కష్టం కాదని ముఖ్యమంత్రి గారు కూడా ఒప్పుకున్నారు. బి.ఎ.సి.లో కూడా అంగీకరించేరు. దయచేసి ఎక్స్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వైద్య సదుపాయాన్ని అందించి, వాళ్లను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, this Bill is being interpreted in different ways. Last time this was worked out, 30000 K.ms. was sought to be reasonable, and that is why we have brought this amendment. Moreover, the Railways have different rates for different stages and no Legislator can travel five thousand kilometers at a stretch continuously. The maximum distance, a Legislator can travel anywhere in Andhra Pradesh at one go, is upto 600 to 800 kilometeఇందుకోసం ఈ లెజిస్లేషను తీసుకురావడం జరిగింది. గౌరవ సభ్యులు సలహాలు యిచ్చారు. సలహాలు స్వీకరిస్తాము. కాని సలహాలు యిక్కడే ఈ వేదికమీదనే తీసుకుని సోల్యూషను యివ్వలేము.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- మంత్రిగారు అనుములకు తోవ ఎక్కడ అంటే ఉలవలు అలుకుతున్నాను. అని చెప్పినట్లు వుంది. మేము అడిగింది ఒకటైతే వారు చెప్పేది మరొకటి. అప్పుడు కూడా యిట్లానే జేసి ఈ బిల్లును మరల ఎమెండుమెంటుకు తెచ్చారు. ముఖ్యమంత్రిగారు తమ ముందే హౌసులో వాగ్దానం చేశారు. బి.ఎ.సి. లో కూడా యిస్తామని ఒప్పుకున్నారు. మంత్రి గారి ముందే ఒప్పుకున్నారు. అయినా నేను ఫైనాన్సు మినిస్టరును అని బుజువు చేసుకోవడానికి కావలసిన పని అంతా చేస్తున్నారు. నాకు అర్థం

కావడం లేదు. ఈ బిల్లును ఈయన ఎందుకు తెచ్చుకుంటున్నాడో. అందరూ అంగీకరించేక, అధికారపక్షం సభ్యులు కూడా కోరుతున్నాక, ఒక్క ప్రతిపక్షం వాళ్లే కోరడం లేదు, అందరికీ ఉపయోగపడే పని అని అందరూ అండుగుతూవుంటే మినిస్టరు గారు ఎందుకు దీనిని బిర్ర పట్టుకుంటున్నారు? పోయినసారి యిట్లానే చేసి 20 వేలు యిచ్చేదానిని పెంచుతామని 17 వేలకు దించారు. మినిస్టరు గారు యిప్పుడు మళ్లీ సవరణ తేవాల్సిన పని వచ్చింది. అయన వినే పరిస్థితిలో లేరు

శ్రీ పి. అశోక గజపతిరాజు:- పిన్నమండీ. అర్థం కూడా చేసుకున్నాం. వారొక రకంగా అర్థం చేసుకున్నారు. నాకు ఎలాగ అర్థం అయిందంటే, పేదవాడు ఎవర్నైనా ఎక్స్‌ఎమ్మెల్యేగా వుండి, వెల్ట్ కార్డు హోల్డరుగా వుంటే అతడికి చేద్దామన్నట్టుగా నాకు అర్థం అయింది. చాలా మందికి చాలా రకాలుగా అర్థమయ్యింది. నేను మనవి చేసేది, యిది ప్రస్తుతానికి విడిచిపెట్టి, ముఖ్యమంత్రిగారు రాగానే అయన దగ్గర క్లారిఫికేషను తీసుకుని, దాని ప్రకారం చేద్దాము.

Mr.Speaker:- O.K. I will verify the records and see that it will be done atleast in the next Session. Minister for Finance to move the Motion for passing the Bill.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That the Andhra Pradesh payment of Salaries and Pension and Removal of Disqualifications (Third Amendment) Bill, 1998 be passed".

Mr.Speaker:- Motion moved. The Question is:

"That the Andhra Pradesh payment of Salaries and Pension and Removal of Disqualification (Third Amendment) Bill, 1998 be passed".

(Pause)

The Motion was adopted and the Bill was passed.

Mr.Speaker:- All papers are deemed to have been laid on table of the House. The report of Committee on Library is deemed to have been presented

సభాసమక్షంలో ఉంచిన పత్రములు

[illegible] in each of the following Notifications with which certain Rules and Amendments to Rules have been made as required under Section 268 (4) of the Andhra Pradesh Panchayat Raj Act, 1994:

Sl.No.	G.O.Ms.No.	Date
1.	247, PR&RD (Mdl.III) Dept.,	28-6-1997
2.	289, PR&RD (Pts.I) Dept,	1-8-1997
3.	443, PR&RD (Elec.) Dept.,	24-11-1997
4.	27, PR&RD (Mdl.I) Dept.,	26-1-1998
5.	28, PR&RD (Mdl.I) Dept.,	16-1-1998
6.	29, PR&RD (Mdl.I) Dept.,	16-1-1998
7.	188, PR&RD (Mdl.III) Dept.,	21-4-1998
8.	200, PR&RD (Mdl.I) Dept.,	28-4-1998
9.	253, PR&RD (Mdl.I) Dept.,	6-6-1998
10.	277, PR&RD (Mdl.I) Dept.,	20-6-1998
11.	2789, PR&RD (Mdl.I) Dept.,	20-6-1998
12.	279, PR&RD (Mdl.I) Dept.,	20-6-1998

లైబ్రరీ కమిటీ నివేదిక సమర్పణ

"Three copies of the Second Report of the Committee on Library (1998-99)."

సభాకార్యక్రమము

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సార్, తేదీ 23 జులై 1998న స్టార్ క్వశ్చన్ 4554లో స్కేమ్ ఇన్‌సెస్ పేరుతో డిస్కషన్ జరిగింది. ఆరోజు ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో ఏం చెప్పారంటే , రూ.3.50 కోట్లు మేము యిచ్చామని.

Mr.Speaker:- I am not giving my consent. What is your point. Only after....

Sri Gade Venkat Reddy:- He the Hon'ble Chief Minister gave a statement that the Government gave an amount of Rs.3.50 crores to NIMS.

Mr.Speaker:- On that what you done?

Sri Gade Venkat Reddy:- It is completely breach of privilege.

Mr.Speaker:- It is under examination. I have received your notice. I will get it re-examined.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, I would like to draw your attention.....

Mr.Speaker:- As per the rules, it cannot be discussed.

Sri P.Ashok Gajapathi Raju:- To set the records straight, I would like to draw your attention to the page No.193 of Kaul and Shekdher. There is a general principle which governs....

Mr.Speaker - There is no need to refer to that here now.

Sri P.Ashok Gajapathi Raju:- I am not going into the issue. There is a general principal which.....

Mr.Speaker:- I have received his notice. I will get it examined.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ఇంకోక ప్రివిలేజ్ మోషను యివ్వడం జరిగింది సార్.

Mr.Speaker:- Yes, that also, I have received. But discussion cannot be allowed now.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సార్, 23వ తేదీనాడు ఒక అటెండరు 'హోల్స్' బాల్లెట్స్ తీసుకువచ్చి డిస్ట్రిబ్యూట్ చేస్తూవుంటే తమరు అడిగితే మా డెప్యూటీ లీడరు దివాకరరెడ్డిగారు గొంతు నొప్పి వస్తోందని, అందుకొరకు హోల్స్ బాల్లెట్స్ తీసుకుంటున్నామని చెప్పడం జరిగింది.

Mr.Speaker:- I have not given consent.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి :- అసెంబ్లీని కించపరిచే విధంగా, ఒక కుక్కను తీసుకువచ్చినట్లు, బోసీలు వేసి, పచ్చ బొక్కాలు వేసి ఒక కార్యాన్ను న్యూస్‌పేపరులో వచ్చింది అసెంబ్లీలోకి కుక్కను ఎలవ్ చేసినట్లు అయితే స్పీకరు గారిని కించపరిచినట్లు. న్యూస్ పేపరులో అటువంటి కార్యాను చేయడం, అసెంబ్లీ లోపల యిది చాలా విచారకరం.

Mr.Speaker:- I have received your notice. I will examine it.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- దీనిని మేము గట్టిగా ప్రొటెస్టు చేస్తున్నాము. దీనిని ప్రివిలేజి కమిటీకి రిఫర్ చేయండి.

Mr.Speaker:- I will examine it.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అసెంబ్లీలోకి కుక్కను తీసుకురావడం ఏమిటి సార్?

Mr.Speaker:- I will examine it. I will take it seriously.

Sri P.Ashok Gajapathi Raju:- The general principle ...

Mr.Speaker:- I have not given the consent.

Sri P.Ashok Gajapathi Raju:- With your permission, my intention is to bring to the notice of the House what the general principle says, otherwise everbody is raising issuing of breach of privilege.

Mr.Speaker: They are not raising. I have told them that it is under examination.

శ్రీ పి.జానార్ధన్‌రెడ్డి:- బిల్లు రేపు తీసుకుని, ఈరోజు అగ్రికల్చర్ తీసుకోండి.

Sri M.A.Gafoor:- you please take Bills tomorrow.

Mr.Speaker:- Let me take the opinions of the House, as to whether agricultural policy can be taken-up for discussion. Now If we take it up, we can adjourn the House at 4.00 p.m.

3.00 Sri P.Ashok Gajapathi Raju:- Sir, normally the House sits from 9.00 a.m. to 2.00 p.m. and today we are sitting beyond 2.00 p.m. with a view to pass the Bills and if we don't rise to the occasion, we will be failing in our constitutional duties. As the Legislative Assembly is the supreme constitutional body, it is our primary duty to pass the Bills, otherwise, the August House may be questioned. I request that let us not expose ourselves. Let us complete the Bills.

Mr.Speaker:- Since there is only one Bill, let us complete it.

ప్రభుత్వ బిల్లులు

(ii) 1998, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు (ఎల్·ఎ·బిల్లు 23/98)

Sri N. Raghuram:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 1998 be taken into consideration".

Mr.Speaker:- Motion moved.

Now the salient features of the Bill.

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:- సర్, ఈ బిల్లు క్రిమంలో లేదు·

మిస్టర్ స్పీకర్:- అది ఇంట్రడక్షన్ టైమ్‌లో చెప్పాలి·

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:- ఇందులో ఆర్థికమైన వివరణ లేదు· ఎందుకంటే డబ్బులు వాపసు ఇవ్వాల్సి వుంది· ఎన్ని డబ్బులు ఇవ్వాల్సి వుందనే వివరణ లేదు· ఎన్ని లైసెన్సులు క్యాన్సిల్ చేసారనే వివరణ లేదు· అవేవీ లేకుండా ఇది మాకు ఎట్లా అర్థమవుతుంది? ఆర్థిక సంబంధమైన వివరణ లేకుండా ఆర్థిక సంబంధమైన బిల్లు తీసుకోవడానికి వీలు లేదు·

Mr.Speaker:- He wants to clarify something.

శ్రీ పి·జనార్థన్‌రెడ్డి:- సర్ 23వ తారీఖున జరిగింది ఈ ఇన్సిడెంట్ ఈనాడు పేపర్లో ఒక కార్టూన్ వచ్చింది· పచ్చ చొక్కాలు, తెల్ల చొక్కాలు వేసుకున్న కొందరు వ్యక్తులను అందులో వేయడం జరిగింది· "అరచి అరచి అలసిపోయి అరవడానికి కుక్కను తీసుకెళుతున్నారు" అని దాని క్రింద వ్రాయడం జరిగింది·

Mr.Speaker:- It is under examination. Mr.Raghava Reddy gaur what is your point?

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:- ఇందులో ఆర్థిక వివరణ లేదు· రద్దు చేసిన లైసెన్సుల విషయంలో లైసెన్సుదారులకు డబ్బు వాపసు ఇవ్వాల్సి వుంది· అసలు రద్దు చేసినవి ఎన్ని, వాపసు ఇచ్చే డబ్బు ఎంత అనేది వివరణ లేకుండా ఈ బిల్లు ఎట్లా పెట్టారు? ఆర్థిక వివరణ వుండాలి·

Mr.Speaker:- What is your answer?

శ్రీ ఎన్.రఘురాం:- ఈ విషయం పోయిన అసెంబ్లీలో కూడా వర్చకు వచ్చింది.

మిస్టర్ స్పీకర్:- మీరు బిల్లు పెట్టేటపుడు, గవర్నమెంట్ ఎక్స్చెకర్ నుంచి డబ్బు ఖర్చు పెట్టేటపుడు ఆర్థిక వివరణ ఇవ్వాలి. అది లేదనే పాయింట్ రెయిజ్ చేసారు. దానికి రిప్లయి కావాలి. ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ కావాలి. because you have to pay back some money to the Licencees. డైసెన్స్‌కి ఎంత ఇవ్వాలి అనేది చెప్పాలి. షాపుల సంఖ్య ఎన్ని, విత్‌డ్రా అయినవి ఎన్ని అనేది లిస్టు వుందా? It is a technical objection. అది క్లారిఫై చేయండి. అసలు ఎంత అమౌంట్ ఇవ్వాలి?

శ్రీ ఎన్ రఘురాం- దాదాపు సమారుగా రు. 60.00 కోట్లు వెనుకకు ఇవ్వాలి వుంటుంది. అల్‌రెడీ.....

మిస్టర్ స్పీకర్:- ఫైనాన్షియల్ మెమోరాండం వుండాలి కదా?

శ్రీ ఎన్.రఘురాం:- అది ఎన్‌క్లోజ్ చేయ్యలేదు.

మిస్టర్ స్పీకర్:- అది మీరు క్లారిఫై చేయగలిగితే ఇస్తాను If you can be able to clarify it, I will allow you.

శ్రీ ఎన్.రఘురాం:- ఇప్పుడు దాదాపుగా 2,500 షాపులు విత్‌డ్రా అవుతున్నాయి. ఇవి కొన్ని వాలంటరీగా విత్‌డ్రా చేసుకున్నందువల్ల...

Mr.Speaker:- The point is very clear. మీరు రు.60.00 కోట్లకు పైన రిపోర్ట్ చేయాలంటున్నారు. అదీ గవర్నమెంట్ ఎక్స్చెకర్ నుంచి రిపోర్ట్ చేయాల్సి వుంటుంది. ఆ ఇచ్చేటపుడు ఫైనాన్షియల్ మెమోరాండం పెట్టాలి. బిల్లులో ఇంత అమౌంట్ రిపోర్ట్ చేయాలని చెప్పాలి. అలా పెట్టకపోవడానికి కారణం ఏమిటి?

శ్రీ ఎన్.రఘురాం:- ఈ విషయంలో కోర్టులో చాలా కేసులు వేయడం జరిగింది. కోర్టుయొక్క జడ్జిమెంట్ ఆధారంగా ఇవ్వడం అనేది. దానిని విత్‌డ్రా చేయడం అనేది జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- ఈ డబ్బు వారు డిపాజిట్ చేసుకున్నారా, లేక గవర్నమెంటు నుంచి ఇస్తున్నారా?

శ్రీ ఎన్.రఘురాం:- ఏదైతే లైసెన్సు ఫీజు తీసుకోబడిందో, ఆ షాపులు రద్దు చేయబడ్డాయి కాబట్టి వారికి రిటర్న్ ఇస్తున్నాము.

మిస్టర్‌స్పీకర్:- వారి డబ్బు వారికే ఇస్తున్నారా? అంటే గవర్నమెంటు డబ్బు కాదు. Then there is no need of finance statement. When you are refunding their amount, it is not necessary to enclose a statement.

శ్రీ ఎన్.రఘురాం:- అధ్యక్షా, 1998-99 సంవత్సరానికి...

Sri Gade Venkat Reddy:- Sir, you have rightly pointed out that the financial statement is necessary for this Bill.

Mr.Speaker:- Since it is licencees amount and not the Government money, there is no need of a statement.

Sri Gade Venkat Reddy:- You have also pointed out Sir, but the point for consideration is that when once the amount of the licencess' has entered into the Government Treasury, automatically it required.....

మిస్టర్ స్పీకర్:- వాళ్ల డబ్బే కదా?

శ్రీ గాదె వెంకట రెడ్డి:- వాళ్ల డబ్బు అయినా, గవర్నమెంటుకు ఒకసారి ఇచ్చిన తరువాత the financial memorandum is quite essential. Let it be enclosed. Let us not commit any mistake.

మిస్టర్ స్పీకర్:- అది వాళ్ల డబ్బే కాబట్టి ఫైనాన్షియల్ మెమోరాండం అక్కరలేదంటున్నారు. It is not Government amount.

Sri Gade Venkat Reddy:- Inspite of that, it is necessary.

Mr.Speaker:- I will invoke residuary powers. I will waive it.

Sri Gade Venkat Reddy:- Procedure cannot be waived Sir.

Mr.Speaker:- Their money is being returned

Sri Gade Venkat Reddy:- why the Government is refunding it.

శ్రీ బి.దేవేందర్ గౌడ్:- సర్, ఒక్క విషయం మనవి చేస్తున్నాను. This is only an enabling provision. రేపు ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ ఇచ్చినా సబ్జక్ట్ లిటిగేషన్‌లో వుంది. ఎంత ఫైనాన్స్ ఫోర్ట్ అవుతోందనేది చెప్పడం సాధ్యం కాదు. and that has been rightly pointed out. వాళ్ళ ఓన్ అమౌంట్ వాళ్ళకు రిటర్న్ చేయడానికి ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ అక్కరలేదు. గవర్నమెంటు డబ్బు సాంప్రదాయం. పిటిషనర్స్ యొక్క లైసెన్సు డబ్బు. వారి స్వంత డబ్బు. మొత్తం కోర్టులో ఉంది.
3.10 మ.

మిస్టర్ స్పీకర్:- ఎంతో కొంత ఎమౌంట్‌కి ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ పెట్టాలి కదా? Even if it is an amendment, statement has to be enclosed.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- రేపటికి పోస్ట్‌పోన్ చెయ్యండి.

Mr.Speaker:- I have permitted him, because I satisfied. I can't take it up tomorrow.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- రేపు పెట్టండి.

Mr.Speaker:- The Government is saying that the statement is not required. Once clarification nas been given, it is enough.

శ్రీ ఎన్.రఘురాం - అధ్యక్షా, 1998-99వ సంవత్సరం ఎక్సైజ్ పాలసీ అమలు చేసే విధానంలో ఇది ఓపెన్ లైసెన్స్ సీస్టమ్. పోయిన శాసన సభలో ఇది వర్కుకు వచ్చింది.

ఈ సిస్టమ్‌లో విస్తృతంగా షాప్స్‌కి పరిమిషన్స్ ఇచ్చిన కారణంగా రూల్ 6ని డిస్టెన్స్ రూల్స్‌ని వయొలేట్ చెయ్యడం జరిగింది. చాలా షాప్స్‌కి లైసెన్సులు ఇచ్చారు.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, అగ్రికల్చర్ తీసుకున్న తరువాత మాట్లాడించండి.

మిస్టర్ స్పీకర్:– అట్లా చెబితే బాగుండదు. డిస్కషన్ లేకుండా పాస్ చేసుకుందాం.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– మేము డిస్కస్ చేస్తాము. మేము మాట్లాడాలి ఆ బిల్లు మీద.

మిస్టర్ స్పీకర్:– ఇది ఇంపార్టెంట్ బిల్లు. 10 నిముషాల తరువాత అగ్రికల్చర్ తీసుకుందాము. ఇది కానివ్వండి.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– 10 నిమిషాల వరకూ ఎందుకు వెయిట్ చెయ్యాలి ముందు అగ్రికల్చర్ తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:– రఘురాం గారూ చెప్పండి.

శ్రీ ఎన్.రఘురాం:– అధ్యక్షా, అవసరమైన సంఖ్య కంటే విస్తృతంగా అక్కడక్కడా పరిమిషన్స్ ఇచ్చారు. ఆ కారణంగా ప్రజలలో ఎక్కువ ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చినందు వల్ల, ఆ విషయం వ్యక్తుల ద్వారా, ఇతర సమాచార సాధనాల ద్వారా ప్రభుత్వ నోటీసుకు వచ్చినందు వల్ల షాప్స్ సంఖ్యను తగ్గించాలనే ఉద్దేశంతో ఎవరయితే ఈ షాపులను తగ్గించకుంటారో వారికి అవకాశం కల్పించడానికి 31 సెక్షన్ క్రింద ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఆ మేరకు 1404 షాప్స్‌వారు స్వయంగా రిప్రజంటేషన్ మీద విత్‌డ్రా చెయ్యడం జరిగింది. రూల్ (6) వయొలేట్ చేసింది ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దాదాపు 900 షాపులు డిస్టెన్స్ మెయిన్‌టెయిన్ చెయ్యలేదు. టెంపుల్స్, విద్యాసంస్థలకు, మసీదులకు దగ్గరలో షాప్స్ ఇచ్చారు. వాటిని రద్దు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రకంగా చెయ్యడానికి 1963 ఎక్సైజ్ యాక్ట్‌లో సరైన ప్రొవిజన్ లేని కారణంగా రూల్ 28 క్రింద అమలు చెయ్యడంతో పాటు రూల్ 31 క్రింద లైసెన్సు రుసుము వాపస్ చెయ్యడానికి లేనందున, రద్దు చేసిన షాపులకు లైసెన్సు రుసుమును వాపస్ చేసేందుకు వీలుగా రూల్ 31 (1)లో (ఇ)ని వేరుస్తూ, 21వ రూల్‌లో విభాగము (2)ను సవరించవలసిన అవసరం అయిందని తెలియచేస్తున్నాను. దీనిని అందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

(గౌ. ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఒక వివరణ ఇవ్వలేదు. మొత్తం షాప్స్ ఎన్ని? వాటికి గాను వచ్చిన డబ్బు ఎంత? రద్దయిన వాటికి సంబంధించి రు.60 కోట్లు అన్నారు. మొత్తం ఎన్ని షాపులు, వచ్చిన ఆదాయం ఎంత అనే వివరం చెప్పాలి.

శ్రీ ఎన్·రఘురాం:– అధ్యక్షా, మొత్తం లైసెన్సులు ఇచ్చిన షాపులు 9461 అందులో రూల్ (6) వయొలేట్ చేసినవి 930 రుకాణాలలో లూజ్ అమ్మకాలపై సస్పెండ్ అయినవి 310 లైసెన్సులు స్వయంగా వారు ఉపసంహరించుకున్నవి 1404· 2500 షాపులు సూమారుగా సస్పెండ్ అయినాయి· ప్రస్తుతం కొనసాగుతున్న షాపులు 6,925, లైసెన్సు ఫీజు వాపస్ చెయ్యవలసిన మొత్తం రు·60 కోట్లు· మొత్తం రు·360 కోట్లు లైసెన్సు ఫీజు ద్వారా వసూలయింది·

శ్రీ కె·రామకృష్ణ:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పారు· హైకోర్టులో కబ్జలు, కట్టలుగా కేసులు ఉన్నాయి· ఎన్ని కేసులు ఉన్నాయో చెదితే బాగుంటుంది·

శ్రీ ఎన్·రఘురాం:– మొత్తం హైకోర్టులో లూజ్ సేల్స్ అమ్మకాల వల్ల రద్దయినవి 310 షాపులు· వారంతా కోర్టుకు వెళ్ళారు· రూల్ (–) వయొలేట్ చేసినందున సస్పెండ్ అయినవి 930 షాపులు· మొత్తం కలిపి 700 మంది లైసెన్సుదారులు కోర్టుకు వెళ్ళడం జరిగింది·

శ్రీ టి·జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు అబ్కారీ చట్టానికి మార్పు చెయ్యాలని ప్రవేశపెట్టారు· ఒక విధంగా చెప్పాలంటే ఇది తెలుగుదేశం ప్రభుత్వం యొక్క వైఫల్యానికి శాసనసభ జనరల్ ఎలక్షన్స్‌లో ఇనాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోని అడపదుచుల కన్నీరు తుడవడమే తమ ధ్యేయం అని చెప్పి·····

(అధికార పక్షం నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ టి·సి· గోవిందప్ప:– దానికి· దీనికి సంబంధం ఏమిటి?

3·20 మ· శ్రీ టి·జీవన్‌రెడ్డి:– సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని ఇనాడు చెప్పింది· అడపడచుల కన్నీటిని తుడవడం కోసం ఏర్పాటు చేసిన ఈ బిల్లును ఇప్పుడు సవరించి తిరిగి మళ్ళీ ఈ రాష్ట్రంలో మద్యాన్ని ప్రవహింపచేయడం కోసం చేసినట్లుగా వుంది· ముందుగా సవరణ ప్రవేశపెట్టి ఐ·ఎం·ఎఫ్·ఎల్‌కు మాత్రమే అనుమతి యిచ్చిన విషయం తమకు తెలుసు· ఆ విషయమై రాష్ట్రంలోని వారంతా, మేము కూడా వ్యతిరేకించాము· కేవలం సారా మాత్రమే నిషేధించి ఐ·ఎం·ఎఫ్·ఎల్‌కు అనుమతి యిస్తే బాగుంటుందని, 1994 కంటే ముందు రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం గూర్చి ఆలోచిస్తున్నప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం కూడా చెప్పింది· రాష్ట్రంలో సంపూర్ణ మద్య పాన నిషేధం ఏక పక్షంగా సాధ్యం కాదని, అందుకు ప్రజలు ఏవిధంగా సహకరించాలో విశదీకరించి, ముందుగా సారాను నిషేధించడం జరిగింది· తదుపరి విదేశీ మద్యాన్ని నిషేధిస్తే బాగుంటుందని చెప్పడం గూర్చి కూడా తమకు తెలుసు· కానీ ఈ తెలుగుదేశం పార్టీ తాము అధికారంలోకి రావడమే ముఖ్యమైన ధ్యేయంగా పెట్టుకుని,

సంపూర్ణ మద్యపాన నిషేదానికి తాము అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టడం కోసం బిల్లు తెస్తామని ప్రజలను మధ్య పెట్టి వారి నుండి మహిళల నుండి ఓట్లను వేయించుకోవడం జరిగింది. ఓట్ల కొరకు చేసిన వాగ్దానాన్ని నిలుపుకుంటున్నాం అంటూ స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు అధికారంలోకి రాగానే బిల్లునే ప్రవేశ పెట్టారు. అయితే ఎన్.టి.రామారావుగారు పదవి నుండి తొలగించబడిన తరువాత, అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు రామారావుగారు యిచ్చిన పర్మిట్లను కూడా రద్దు చేసి రాష్ట్రంలో ఎక్కడా, ఏమాత్రం త్యాగము అన్న పదం లేకుండా, మద్యపానం వాసన కూడా లేకుండా, . . వేస్తామని వాగ్దానం చేశారు. అయితే సంపూర్ణ మద్యపాన బిల్లు ప్రవేశపెట్టిన సంవత్సరం కూడా తిరక్కుండానే తాము ప్రజలకు యిచ్చిన వాగ్దానాన్ని విస్మరించడమే కాకుండా, ఏవిధంగా మధ్యపానాన్ని తిరిగి రాష్ట్రంలో ప్రవేశపెట్టిందీ. తన అనుచరులకు లైసెన్సులను కట్టబెట్టి కోట్లాది రూపాయల అక్రమ ఆర్జనకు పాల్పడిందీ, తమందరికీ ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. గత శాసన సభలో స్వయంగా ముఖ్యమంత్రిగారు అక్రమ మద్య వ్యాపారం చేస్తున్న ప్రముఖుల లిస్టును ఈ శాసన సభలో ప్రవేశపెట్టారు. ఆ లిస్టులో ఈనాడు శాసన సభలో వున్న పార్టీ ప్రముఖులు టి.డి.పి. నాయకుల పేర్లు కూడా వున్నాయి. నిజంగా మీకు మద్యపాన రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలన్న ఆలోచన వుంటే ఇలా చేయరు. మీరు ప్రకటించిన ఈ అక్రమ మద్యపాన వ్యాపారులపై తీసుకున్న చర్యలు ఏమిటో ఈ సందర్భంలో తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధలేదు. రాష్ట్ర ఖజానా నిండుకుంది అంటూ చెపుతున్నారు. నిజానికి ఈ ప్రభుత్వం కేవలం కాలం వెళ్లబుచ్చడానికి మాత్రమే చూస్తున్నది. అందుకోసమే సరవణలను, చేస్తున్నది. కేవలం మండలానికి ఒక ఐ.ఎం.ఎఫ్.ఎల్ మద్యానికి లైసెన్సు యివ్వడం జరుగుతుందని వాగ్దానం చేశారు. 1997-98 ఆర్థిక సంచత్సరానికి అబ్కారీ సంవత్సరానికి గాను అక్షను పెట్టి ప్రతిమండలానికి, ఒక లైసెన్సు యిస్తామని పేరుకు చెప్పి ప్రకటించారు. కానీ నేడుగ్రామ గ్రామాన అక్రమ మద్య దుకాణాలు వెల్లివిరుస్తున్నాయి ఈ విషయం తమకు తెలియంది కాదు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, వారికి అంత ఓపిక లేక పోవడం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. మీరు సరవణ గూర్చి మాత్రమే చెప్పమన్నారు. దాని గూర్చే చెపుతున్నాను. మీరు సవరణ పేరిట చేస్తున్న ఘన కార్యాలను గూర్చి చెపుతున్నాను. మీరు ముందుగా సవరణలంటూ చెప్పి, సంపూర్ణ మద్యపాన నిషేదాన్ని చేయలేక పోతున్నాము అంటూ సవరణలు తేవడం జరిగింది. అనాడు ఆవిధంగా, ఈనాడు ఈవిధంగా మరి రేపు ఏవిధంగా చేస్తారో మాకు తెలియడంలేదు. 1997-98 ఆర్థిక సంవత్సరానికి ప్రతి మండలంలోనూ ఒక మద్యపాన షాపుకు లైసెన్సు యిస్తున్నామని, అర్హరు ఇష్యూ చేస్తూన్నామని అన్నారు. కానీ గ్రామ

గ్రామానికి దీనిని ప్రవేపింపజేస్తున్నారు. గ్రామగ్రామాలలో ఈ మద్యం షాపులను ఏర్పాటు చేసి ఈ టి.డి.పి. నాయకుల అక్రమ ఆర్జనకు ఒక తోవగా ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేయడం జరిగిందని తమకు గుర్తు చేస్తున్నాను. అది సరిపోదని కొత్తగా ఈ దుకాణాలకు లైసెన్సుల కొరకు దరఖాస్తులు పెట్టుకుంటే వారికి లైసెన్సులు యివ్వడం జరుగుతుందని ప్రకటించారు. మన అబ్కారీ శాఖా మంత్రిగారు ఈ రూల్‌ను అతిక్రమించిన వారిపై ఎటువంటి చర్యలూ తీసుకోకపోగా, లైసెన్సులు యివ్వని వారికి తిరిగి వారు యిచ్చిన ఫీజులు వాపస్ చేయడం కోసం చట్టం పెట్టడం జరిగిందని కూడా తమకు మనవిచేస్తున్నాను.

గౌరవనీయ మంత్రివర్యులు తెలిపిన ప్రకారం 900 సారా దుకాణాలు దేవాలయాలకు పమీపంలోనూ, దర్గాలకూ, మసీదులకు సమీపంలోనూ గల ప్రాంతంలో లైసెన్సులు యివ్వకూడదని రూల్ వున్నప్పటికి, అక్కడ వాటిని ఏర్పాటు చేయిస్తున్నారు. గత శాసన సభలో ఈ విషయమ్మె తమ దృష్టికి తేవడం జరిగింది. అప్పుడు వాటిని రద్దు చేయడం జరిగింది అన్నారు. చాలా సంతోషం శాసన సభకు మీరు ఈ మాత్రం గౌరవం యిచ్చినందుకు సంతోషం కానీ అక్రమలపై లైసెన్సులు జారీ చేయడానికి కారకులు అయిన వారిపై, అబ్కారీ అధికారులపై మీరు ఏమి చర్యలు తీసుకున్నారని మీ ద్వారా అడుగుతున్నాను. అబ్కారీ చట్టంలో రూల్ 31 ఎక్కడయితే డివియేట్ చేయబడి మద్యం షాపులకు లైసెన్సులు యివ్వబడ్డాయో అక్కడ వాటిని రద్దు చేసి అధికారం ఈ ప్రభుత్వానికి వుదా అలాగే అబ్కారీ అధికారులకు, ప్రభుత్వ అధికారులకు కూడా వుంది. కానీ ఈనాడు ప్రవేశపెట్టబడిన ఈ చట్టం దుకాణాలను రద్దు చేయడానికి కాదు, దుకాణాలను రద్దుచేయడం అనే నెపంతో వారికి ప్రభుత్వ ఖజానా నుంచి కోట్ల రూపాయలు తీసి లైసెన్సు ఫీజులు వాపసు చేయడం అనే సవరణ చేశారు. అసలు మీ దగ్గరకు లైసెన్సులు సరెండరు చేసే వారు వస్తున్నారాఅన్నది ఒక్కసారి ఆలోచన చేయండి. లైసెన్సులు వున్నా దుకాణం నడిచే అవకాశం లేని చోట్ల, లేక ఏడ్నెనా గ్రామంలో 2 లైసెన్సులు వున్నట్లయితే ఆ ఇద్దరు కుమ్మక్కయి అందులో ఒక లైసెన్సును రద్దు చేస్తూ, వున్న ఒక లైసెన్సు ద్వారా పలు దుకాణాలు నడిపిస్తూ, అక్రమ ఆర్జనకు పాల్పడే వారే వున్నారు. ఈ విధంగా వారంతా ఈనాడు రాష్ట్ర ఖజానాకు తూట్లు పొడిచేందుకు ప్రయత్నిస్తున్న వారేనని తెలియజేస్తున్నాను. ఈనాడు రాష్ట్ర ఖజానాను కాపాడవలసినబాధ్యత అవశ్యకత మనకు వుంది. కానీ దానిని విస్మరించి లైసెన్సుల రద్దు నెపంతో ఖజానా నుండి తమ శిష్యులకు డబ్బును చెల్లించడం జరుగుతోంది. దయచేసి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టిలో పెట్టుకోవాలని సూచిస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో వున్న 23 జిల్లాలలో 1150 మండలాలలో 10 వేల పైన గ్రామాలలో ప్రతి గ్రామంలో కూడా అక్రమంగా మద్యం దుకాణాలు వెలిసారని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి అక్రమ మద్యాన్నీ అరికట్టే చిత్త శుద్ధిలేదు. ఎంతవరకూ అక్రమ ఆర్జనే తప్ప మద్యపానాన్ని అరికట్టాలనే ఆలోచన, మద్యపాన రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలన్న ధ్యాస, చిత్త శుద్ధి లేదని తమకు తెలియజేస్తున్నాను.

ఈనాడు బార్డర్ నుంచి గమనించినట్లయితే ఏ జిల్లాలో చూసినా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకు వస్తే ఒక మధ్యం సీసా 300 రూపాయలకు వస్తుంది. మన రాష్ట్రంలో మాత్రం దాని విలువ 600 రూపాయలుగా వుంటోందన్న విషయాన్ని తమరు దృష్టిలో పెట్టుకోవాలి. దీనిని గమనించినట్లయితే మన రాష్ట్రంలో తక్కువ మద్యపానం ఎంత వుందో అర్థం అవుతుంది. ఈ అక్రమ మద్యపాన వ్యాపారస్తులు బయటకు రాకపోగా, అబ్కారీ అధికారులతో కుమ్మక్కై, ఈ రాష్ట్రంలోకి అక్రమ మద్యాన్ని చేర వేసి లక్షల కోట్లాది రూపాయలను గడిస్తున్నారు. ఇది వాస్తవమా కాదా చెప్పండి. ఐ.ఎం.ఎఫ్.ఎల్ దుకాణాలు తెరుస్తున్నామని చెప్పి లైసెన్సులు లేకుండా సారాను అమ్మిస్తున్నారు. ప్రతి గ్రామంలో ఈనాడు అక్రమసారా ప్రవహిస్తున్నది. ఒకప్పుడు సంపూర్ణ మద్యపాన నిషేధం వుంది కనుక గీత కార్మికులు తమ వద్ద చెట్ల నుండి గీయబడిన కల్లు అమ్ముడు అవుతుంది, తమకు ఉపాధి దొరుకుతుంది అనుకున్నారు. అయితే ఈనాడు ఐ.ఎం.ఎఫ్.ఎల్ పేరిట సంపూర్ణ మద్యపాన నిషేధం మాటలా వుంచి, అక్రమ సారా అమ్మకాలు పెరిగి, అవి గ్రామగ్రామాన వెల్లువలై పారడంతో గీత కార్మికులు అంతా నిరుద్యోగులయ్యారని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

3.30 మ. | మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బిల్ మీద మాట్లాడండి. బిల్ మీద క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను బిల్ మీద మాట్లాడుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బిల్ మీద క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ టి.జీవన్‌రెడ్డి - అధ్యక్షా, 1400 మందికి పైగా లైసెన్సుదారులు, వారు పొందిన లైసెన్సును ప్రభుత్వానికి సరండర్ చేసి, వారు చెల్లించిన లైసెన్సు ఫీజును తిరిగి పొందడానికి దరఖాస్తు పెట్టుకున్నారు. కాబట్టి వారి విజ్ఞప్తిని కన్సిడర్ చేసినట్లయితే లైసెన్సు ఫీజును వారికి తిరిగి చెల్లించి, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించిన వారెవరని మీ ద్వారా తెలుపుతున్నాను. ఈనాడు రు.60 కోట్ల పైన రాష్ట్రప్రభుత్వం తిరిగి చెల్లించవలసి ఉంటుంది. రాష్ట్రప్రభుత్వం దివాలా తీసిందని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం వద్ద నిధులు లేవని, ప్రపంచబ్యాంకు ముందు చేతులు చాపుతున్నారు. మరొకవైపు జన్మభూమి పేరుతో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సామాన్య ప్రజానీకం నుండి ప్రజా విరాళాల పేరుతో, వారిపై భారం వేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో సామాన్య ప్రజానీకంపై భారం వేస్తూ ప్రభుత్వానికి వచ్చిన లైసెన్సు ఫీజు రు.60 కోట్లు తిరిగి చెల్లించాలని చూడడం అసమంజసంగా ఉంటుంది. ప్రభుత్వం బార్ లైసెన్సులు ఇవ్వ చేయడం లేదని చెప్పారు, చాలా సంతోషం. కాని స్టార్ హోటల్స్‌లో టూరిజమ్ లైసెన్సు పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం లైసెన్సు ఇవ్వడం ద్వారా విచ్చలవిడిగా

ఓపెన్‌గా త్యాగించడం జరుగుతుంది. కరీంనగర్ నుండి హైదరాబాద్ వచ్చేటప్పుడు మధ్యలో సిద్దిపేట వస్తుంది. ఇక్కడ చంద్రశేఖర్‌గారు లేరు. నేను 15 రోజులు క్రింద ఆర్.టి.సి. బస్సులో వస్తూనాను. సిద్దిపేట 100 కి.మీ రాయి దగ్గర రాత్రి 12 గంటలకు దాబాలో టేబుల్‌పై నాలుగు బీర్‌బాటిల్స్ పెట్టుకొని ఓపెన్‌గా సేవిస్తున్నారు. ఎక్కడ ఉన్నది ప్రభుత్వం? ఆబ్కారీ యంత్రాంగం ఏమి చేస్తుంది? పోలీసులకు అధికారం ఇచ్చామని చెబుతున్నారు. కాని ఈ ప్రభుత్వం వద్ద చిత్తశుద్ధి లేదు. ప్రభుత్వ ఖజానాకు నష్టం తెస్తూ, తమ అనుంగ శిష్యులకు అక్రమార్జన చూపించి పెట్టడానికి, వారికి తోడ్పడాలనే భావనతో, ఈ చట్టానికి సవరణ తీసుకురావడం జరుగుతుంది. ప్రభుత్వ ఖజానాను ఏ విధంగా రక్షించాల్సో ఏ విధంగా పెంపొందించాలనే ఆలోచన, ఈ ప్రభుత్వం దగ్గర లేదని తెలియచేస్తున్నాను. వారు ప్రభుత్వం మీద ప్రేమతో లైసెన్సులు సరెండర్ చేయడం లేదు. పలువురు లైసెన్సు కలిగి ఉన్నవారు కుమ్మక్కై వారు ఆబ్కారీ అధికారులతో సిండికేట్ అయి, వారికి ఉన్న ఆరు లైసెన్సులలో మూడు లైసెన్సులను సరెండర్ చేసి, ఒక్కో లైసెన్సు మీద నాలుగు దుకాణాలు నడుపుకోవడమే థ్యేయంగా పెట్టుకొని ఈనాడు పని చేస్తున్నారు. ఈ విధంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం వచ్చే విధంగా ఈ చట్టాన్ని గౌరవ మంత్రివర్యులు ప్రవేశ పెట్టారు. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపి, పరిశీలించండి. కృష్ణా జిల్లాలో కాని, ఏ జిల్లాలో కాని, మండలాలలో కాని అక్రమ మద్యం దుకాణాలు వెల్లివిరుస్తున్నాయి మీకు చిత్తశుద్ధి ఉంటే అక్రమ మద్యం దుకాణాలను అరికట్టడానికి చర్యలు తీసుకోండి. ప్రతిపక్ష పార్టీలు కూడా సహకరిస్తాయి. ఈ బిల్లు పూర్తిగా ప్రజావ్యతిరేక బిల్లుగా ప్రకటిస్తూ దీనిని ఉపసంహరించాలని తెలియజేస్తున్నాము.

శ్రీ డి.చిన మల్లయ్య:– అధ్యక్షా, ఈ బిల్లు తిరిగి అసెంబ్లీకి తీసుకురావడమనేది, మన ప్రభుత్వ ఫెయిల్యూరీకి నిదర్శనమని వస్తుంది. చట్టాలు అనేవి ఒక శాశ్వతమైన పద్ధతులలో, ప్రజామోదం పొందే విధంగా, వాటిని పకడబ్బందీగా అమలు చేసే విధంగా ఉంటేనే, ఆ చట్టాలకు విలువ ఉంటుంది. ఇది అలా కాకుండా, ఎప్పటికప్పుడు ఏదో ఒక పద్ధతిలో దీనిని మార్చుకొని, అనుకూలంగా ఉపయోగించుకొనే పద్ధతులలో చట్టాలను చేయడం జరుగుతుంది. దీని యొక్క ప్రభావం ప్రభుత్వానికే కాకుండా, ప్రభుత్వంలో బాధ్యస్వాములైన శాసనసభ్యులమైన మాకు కూడా వీటి మంచిచెడులు అంటుతున్నవి. ఈ విధంగా ప్రభుత్వం వైఫల్యాలకు దారితీసేదిగా ఉంటుంది. ఒకసారి చూస్తే మూడు అడుగులు ముందుకు, నాలుగు అడుగులు వెనుకకు పోతున్నాము. ఇన్ని విధాల చక్కగా ఆలోచించవలసిన పరిస్థితి ఉన్నా, సవ్యంగా ఆలోచించకుండా సక్రమంగా చేయకుండా, ఏదో ఒడుదొడుకులతో కూడుకున్న చట్టాలను చేసినందు వల్ల వచ్చిన, వచ్చే ఫలితాలని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఒకసారి మద్యం పూర్తిగా నిషేధం అన్నారు. అప్పుడే మనం అనేకమైనవి ఆలోచించవలసి ఉండింది అనుకున్నాం కాబట్టి చేశారనే పద్ధతులలో చేస్తామని మరియు దీనిని చాలా పకడ్బందీగా అమలు చేస్తామని అనుకున్నాము. పకడ్బందీగా అమలు చేసే విధానంలో మనమే వైఫల్యం చెందాము. అంటే అధికార పార్టీ ఎమ్.ఎల్.ఎలు

ఇంకా అనేకమంది అందులో వైఫల్యానికి కారకులు అయ్యారు· అటువంటి దానిని మరల చేసేటప్పుడు ఆలోచించి, చాలా జాగ్రత్తగా విమర్శలు రాకుండా చేయవలసిన అవసరం ఉంది· అంతేకాకుండా, దీనిని ఆషామాషీగా చట్టం చేయడం జరిగితే ఇబ్బందులు వస్తాయి· షాపులకు లైసెన్సు ఇచ్చేటప్పుడు దేవాలయాలు, పారిశ్రామిక వాడలు, మసీదులు ఉన్న చోట్ల అనుమతి ఇవ్వకూడదు· ఈ విధమైన కఠినమైన నిబంధనను ఉల్లంఘించిన వారెవరు? చట్టం మనం చేసేత, మన యంత్రాంగం ఉల్లంఘించి, అవినీతిపరులైన అధికారులు చేస్తున్న తప్పులను సవరించడానికి,మరల దానిని మన మీద వేసుకుని సరిదిద్దడం ఈ పద్ధతి కొనసాగుతూ ఉంటే ఈ చట్టం నిలుస్తుంది అని నమ్మకం లేదు· దీనికి గ్యారంటీ లేదు· ఈ చట్టం నిలుస్తుందనే విశ్వాసం లేకుండా, చెప్పినా వినకుండా, దానిలో మార్పులు చేర్పులు చేసుకునే పద్ధతి ఏ మాత్రం సమంజసం· కాదని ఈ సందర్భంగా గుర్తు చేయవలసి వస్తుంది· ప్రతి మంగళవారము మధ్యం షాప్స్ మూసి వేయాలని నిబంధన పెట్టారు· షాప్స్‌ని ఎవరైనా తనిఖీ చేస్తున్నారా? లేదు· దానిని తీసివేశారు· పాఠశాలలు, దేవాలయాలు ఉన్న చోట్ల లైసెన్సులు ఇవ్వం అన్నారు· కానీ ఇచ్చారు· ఇప్పుడు వాటిని రద్దు చేయాలని అంటున్నారు· రద్దు చేసిన షాప్స్‌కి తిరిగి సొమ్ము ఇవ్వాలని నేడు అంటున్నారు· అసలు పాఠశాలల వద్ద, దేవాలయాల వద్ద లైసెన్సులు ఇవ్వమని చెప్పి ఎందుకు ఇచ్చారు? నేడు ఎందుకు పే చేయబోతున్నారు· ప్రభుత్వం వద్ద వీటిని పరిశీలించడానికి నిపుణులు ఉన్నారా? లేదు· కర్నూలు, అనంతపూర్ తదితర చోట్ల మేము వెళ్లినప్పుడు ఎక్సైజ్ శాఖ వారిని అడిగితే వంకర, టింకర సమాధానాలు చెప్పారు· ఏ మాత్రం దీనిని అమలు చేసే విధంగా చేయకపోవడం వల్లనే ఇబ్బందులు ఏర్పడుతున్నాయి· అవినీతి పరులైన అధికార్లు ఈ చట్టాన్ని నీరుగారుస్తున్నారు· మనలను అవమానపరిచే విధంగా చట్టాలకు తిలోదకాలిస్తున్నారు· ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి· దీనిని ఇప్పటికైనా చక్కగా సవ్యంగా అలోచించి ఫ్లోర్ లీడర్స్ ద్వారా గానీ, లేక అన్ని పార్టీలతో ఉన్న సభ్యుల ద్వారా సెలక్ట్ కమిటీకి పంపి ఇకముందైనా పకడ్బందీగా అమలయ్యే విధంగా చూడాలి· మీరు కొన్ని చోట్ల షాప్స్ ఓపెన్ చేశారు· కొన్ని చోట్ల బంద్ పెట్టారు· వేలన్నిటి ద్వారా అవినీతిని ప్రోత్సహించ అధికార్లను పెంచడానికి ఉపయోగపడే విధంగా చేస్తున్నారని తెలియజేస్తున్నాను· ఏదేమైననప్పటికీ ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలయ్యేటట్లు చూడాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్·నరసింహారెడ్డి:– అధ్యక్షా, మొట్టమొదట మధ్యపాన నిషేధం తీసుకు వస్తామని ప్రభుత్వం అనేక పద్ధతులలో ప్రజలకు చెప్పడం జరిగింది· మధ్యనిషేధం పెట్టారు· మళ్లీ ఐ·ఎం·ఎఫ్·ఎల్ ని తీసుకువచ్చారు· కాంగ్రెస్ పార్టీ వారు అధికారంలో ఉండగా 3200 షాప్స్ పెడితే వీపుల విడిగా మద్యం అమ్ముడౌతోందని అనేక పర్యాయాలు మీరు చెప్పారు· ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఐ·ఎం·ఎఫ్·ఎల్· షాప్స్ దాదాపు 9400 వరకు ఇచ్చారు· ఈ విషయాన్ని గత శాసనసభ సమావేశాల్లో మేము చెప్పడం జరిగింది· మహిళలలో వ్యతిరేకత వస్తోంది· మద్యనిషేదం సంపూర్ణంగా అమలు

చేయమని వారంటుంటే వారిపై దాడులు చేస్తున్నారు. నేడు ఈ పట్టం తెస్తున్నారు. ఇదెట్లా సమంజసమని అడుగుతున్నాను. ప్రభుత్వం దీని ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని అనుకొంటున్నారు. దీని ప్రభావము మహిళలపై ఏ విధంగా పడుతోందో ఆలోచించడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా దేవాలయాలకు పాఠశాలలకు దూరంగా షాప్స్ ఉండాలని నిబంధన చేశారు. దగ్గరగా ఉన్నాయని తీసివేస్తామని నేడు అంటున్నారు. మరి ఆ రోజు లైసెన్సులు ఏ విధంగా ఇచ్చారు? కొత్తగా దేవాలయాలు పాఠశాలలు రాలేదు కదా, లైసెన్సులు మంజూరు చేసే సమయంలో అధికారులు ఏమిచేస్తున్నారని అడుగుతున్నాను. ప్రజల నుండి విమర్శలు వచ్చిన పిదప ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం, ప్రభుత్వం యొక్క తొందరపాటు చర్యలకు నిదర్శనమని తెలియజేస్తున్నాను. లైసెన్సులు మీరు మంజూరు చేసినప్పుడు ఎంతో ప్రచారం చేశారు. కలెక్టర్ ద్వారా లైసెన్సు హోల్డర్స్‌కి ఇచ్చే పద్ధతి ప్రచారం చేశారు. ప్రజలలో ఏహ్య భావం షాప్సుని తగ్గిస్తామని ఇప్పుడు అంటున్నారు. ఎందుకు తొందరపాటుతో లైసెన్సులు ఇచ్చారో ఇప్పుడు ఎందుకు రద్దు చేస్తున్నారో అందరికీ తెలుసు. ప్రజలు మహిళలు వ్యతిరేకించారు. వారి విమర్శలకు మీరు గుర్తైనారు గత ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ వాగ్దానాలు చేసింది. వాటిని అమలుచేయలేదు. అమలుచేసినట్లయితే బాగుండేది. ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలు ఎక్కడా అమలుకావడం లేదు. డ్రై డే అమలుకావడం లేదు. అనేక షాప్సుని నియాన్ బల్బులతో అలంకరించి ప్రజలను అట్రాక్ట్ చేస్తున్నారు. ప్రతి నేషనల్ హైవే వేలో ఈ విధంగానే కనిపిస్తాయి. అక్కడ ఓపెన్‌గా అమ్మే పరిస్థితి తెచ్చారు. రీటేల్ షాప్స్ ప్రక్కన పకోడీలు తదితర ఆహార పదార్థములు పెట్టి అక్కడ ట్యాగేట్లు చేస్తున్నారు. అరాచకశక్తులతో యువకులు చెడిపోయే అవకాశం ఉంది. ఈ పట్టాన్ని ఇంతవరకు సరిగా అమలు చేయలేదు. భవిష్యత్తులో ఇటువంటివి జరుగకుండా ప్రభుత్వం చూసుకోవాల్సిన అవసరం ఉంది. వచ్చే సంవత్సరానికైనా దీనిపైన తగు చర్యలు జాగ్రత్తలు తీసుకొనే విధంగా చేయాలి. ప్రజలకు నష్టం కల్గకుండా దీనిని కంట్రోల్ చేసి పరిశీలించండి. విమర్శలు పొందకుండా ఉంటే మంచిది. ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మద్యపాన నిషేధం ఎందుకు నిషేధించారో, ఎందుకు అమలు చేస్తున్నారో అర్థం కావడం లేదు. మధ్య నిషేధం విధించినప్పుడు సక్రమంగా అమలు జరుగలేదన్న విషయం అందరికీ తెలుసు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యింది విఫలమయ్యి తరువాత ఏ విధంగా సరిదిద్దుకోవాలన్న ఆలోచనకు వచ్చింది. మద్యనిషేధానికి పాక్షిక సడలింపు చేసింది. సడలింపు తీసుకువచ్చిన తరువాత షాప్స్ ఎక్కడ పడితే అక్కడ పెట్టుకోవచ్చిని లైసెన్సులు ఇచ్చింది. లైసెన్సులు ఇచ్చిన పిదప క్రమబద్ధీకరణ చేయాలని ప్రయత్నం చేస్తోంది ప్రభుత్వ ఆలోచన ఎట్లా వచ్చిందంటే బలవంతముగా వీటిని క్లోజ్ చేయించాలనే తలంపుతో ఏదో సాకుతో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నది. కల్లు చేశారనో, లేదా రూల్స్‌ని ఉల్లంఘించారనో, దేవాలయాల దగ్గర వారశాలల దగ్గర షాప్స్ ఉన్నాయనో చెప్పి క్లోజ్ చేయించడానికి ప్రయత్నిస్తున్నారు.

వీటికి తోడుగా ఎవరైతే మద్యం షాప్ లైసెన్సు పొందారో వారికి నష్ట వస్తుందని భావించి వారు తప్పించుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈబిల్లు వల్ల 360 కోట్ల రూపాయలు లైసెన్సు తీసుకొన్న వారికి చెల్లించాల్సి ఉంటుంది. లైసెన్సుదారుల్లో కొంతమంది కోర్టుకి వెళ్ళారు. తాము కట్టిన లైసెన్సు ఫీజుని ఇంట్రస్ట్‌తో సహా ఇవ్వాలిసినదిగా వారు కోరుతున్నారు ఇంట్రస్ట్ విషయం ఈ బిల్లులో చెప్పలేదు. లైసెన్సునీ రద్దు చేస్తున్నాం జరుగుతోంది. కోర్టు ఆదేశం లైసెన్సు తీసుకొన్న వారి వైపు వస్తే అప్పుడు ఇంట్రస్ట్ కూడా చెల్లించాల్సి ఉంటుంది. దానికి సంబంధించి మీ ఆర్థిక విధానమేమిటని ప్రశ్నిస్తున్నాను. ఈ మద్యనిషేధం అన్న ప్రక్రియ ఎట్లా ఉందంటే తుగ్లక్ రాజ్యం లాగా ఉంది. తుగ్లక్ తన రాజ్యాన్ని దౌల్తాబాద్ నుండి ఢిల్లీకి ఢిల్లీ నుండి దౌల్తాబాద్‌కి అన్న పందంగా ఉంది. మద్యనిషేధం కోసం త్యాగాలు చేసిన మహిళలను మాత్రం ప్రభుత్వం మర్చేపోయింది.

శ్రీ కె.రామకృష్ణ:– మరి వాజ్‌పేయి ప్రభుత్వం విరి సపోర్ట్ తీసుకొంది కదా.

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సామెతలకు దీనికి పొంతన ఏమిటి? రాఘవరెడ్డి గారు సామెతలు చెపుతారు. దానికీ దీనికి అర్థం పర్థం లేకుండా రామకృష్ణ గారు మాట్లాడితే ఎట్లా? దేనికైనా ఒక పద్ధతి ఉండాలి. మధ్యనిషేధాన్ని అన్ని వీధాల నష్ట పరుస్తున్నది. ఇది మంచి పద్ధతి కాదు. మహాత్మాగాంధి సంపూర్ణ స్వరాజ్యం కావాలని అన్నారు. ఆ తరువాత మద్యనిషేధం చేయమన్నారు. నిషేధించారా? లేదు. ఎందుకు మీరు అట్లా మాట్లాడతారు. అధ్యక్షా, ఓట్ల గురించి కక్కుర్తి తో అధికారం చేపట్టడానికి చేస్తున్న చేష్టలే ఇవి. అధికారం వచ్చిన తరువాత ఆవరణలో మనం విఫలమౌతున్నాము. ఇకముందైనా అధికారులు చట్టాలను అమలు పర్చేప్పుడు శ్రద్ధ వహించి చేయాలని కోరుతున్నాను. మందిరాల దగ్గర పాఠశాలల దగ్గర ఉన్న షాప్స్‌ని క్యాన్సిల్ సరిగా చేయండి. మందిరాల దగ్గర, పాఠశాలల దగ్గర ఉన్న షాప్స్ వారు లాభాలు గడిస్తుంటే అట్టి వాటికి ఈ రూల్స్ అవేవి అడ్డు రావు. కానీ ఎక్కడైతే లాసెస్ వస్తాయో అప్పుడు వాటిని తీసివేయడానికి వీరు ఉద్యుక్తులౌతున్నారు. అధికారుల అవినీతికి పాల్పడుతున్నారు.. ఈ ఎక్సైజ్ శాఖలో అవినీతిని నిర్మూలించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. కేవలం ఒక్క లైసెన్సు ఊర్లో ఇస్తారు. కానీ వారు ఊరంతా అమ్ముకొంటున్నారు. దీనిని ఫీరు అరికడుతున్నారా? అని అడుగుతున్నాను. ఇకముందైనా ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలు సరిగా ఉండాలి లేపు కోర్టుకి వెళ్ళినా తిరిగి తిరిగి చట్టాలు మార్చడానికి ప్రయత్నం చేయకుండా ఉంటే బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. మధ్య నిషేధం సడలించి మహిళలకు మీరు అన్యాయం చేశారు. వారు మహోన్నత ఉద్యమం చేసినా ఫలితం దక్కలేదని నేను భావిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

3·50 మ· | శ్రీమతి ఎన్·లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, రాష్ట్రంలో శ్రీ ఎన్·టి·రామారావు మధ్యపాన నిషేధాన్ని మహిళల కోసం సామాజిక శాంతి భద్రతలను కాపాడడం కోసం ప్రవేశపెట్టారు· ఎవర్నైనాసరే ఆ మహాను భావుడిని స్మరించుకోక తప్పదు· ఎన్నికల కోసం వేసింది కాదు· శ్రీ ఎన్·టి·రామారావుగారు పూర్తిగా సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని మహిళల సుఖసంతోషాలను దృష్టిలో పెట్టుకొని మహిళలకు హామీ ఇచ్చిన మేరకే దానిని తీసుకురావడం జరిగింది· రెండుల కొరకు 14 డిస్టలరీస్‌కు పర్మిషన్ ఇవ్వడానికి అధికారులతో చర్చలు జరిపినపుడు, ఆయన ఇంగ్లాండులో ఉన్నప్పుడు ఇదే ముఖ్యమంత్రి దాని మీద గందరగోళం లేవనెత్తారు· ఈమె ప్రజాద్రోహి అని ఈ ముఖ్యమంత్రి విమర్శించడం కూడా జరిగింది· ఈ విషయం కూడా ఒక పత్రికా వ్రాసింది· కాంగ్రెస్ వాళ్లు అన్యాయం చేస్తున్నారు మధ్యనిషేధం రావాలని రాష్ట్రంలో తిరిగారు· ఈరోజు ఇంత దారుణంగా విపరీతంగా ఇంటికో షాపు వీధికో బట్టీ లెక్కన రాష్ట్రి వ్యాప్తంగా మద్యం ఏరులాగా ప్రవహిస్తూవుంటే బాధ్యత కల్గిన వ్యక్తులు ఎందుకు దీని గురించి ప్రభుత్వానికి తెలియచెప్పడం లేదు· శ్రీ ఎన్·టి·రామారావు మీద అనేక అభండాలు వేసి ఆయన తప్పు చేస్తున్నారు నిరూపిస్తాను అన్న ఈ ముఖ్యమంత్రి ఇంత దారుణంగా ఎందుకు దిగజారిపోయి ఎందుకు ఈ మద్యం చట్టం తీసుకోచ్చారు· ఆ నాడు 1300 కోట్ల రూపాయలు బడ్జెటు లోటుతో మధ్యనిషేధాన్ని అమలులోకి తీసుకురావడానికి ఆదనపు భారం భరించడానికి ప్రస్తుత ముఖ్యమంత్రి అప్పటి రెవిన్యూ, ఫైనాన్సు మంత్రిగా ఒప్పుకోవడం జరిగింది· పార్లమెంటు ఎన్నికల ముందు ఇవి అన్నీ అమలుచేస్తామని చెప్పారు· ఎన్నికల తరువాత వాళ్ల అవసరం తీరిపోయింది కనుక మళ్లీ వాళ్లు తీసుకతీసుకొచ్చారు· శ్రీ ఎన్·టి·రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు మట్టిలోకలసిపోయాయి· ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 9 కోట్ల మంది ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు మట్టిలో కలిపివేశారు. పళ్లు అన్నీ ఊడగొట్టి వాళ్ళా పెట్టినట్లు ఈ బిల్లుకు చిన్న సవరణ తీసుకొచ్చారు· ఎందుకు విపరీతంగా మద్యం షాపులకు లైసన్సు ఇవ్వాలి? ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చేటప్పటికి తప్పు చేశామని గ్రహించి మళ్లీ లైసెన్సులు రద్దు చేశామని అంటున్నారు· వాళ్లు అందరూ కోర్టులకు వెళ్లడం జరిగింది· ఎవర్నైనా ఇస్తామని అంటే తీసుకొంటారు తప్ప రద్దు చేస్తామని అంటే ఎవరు ఒప్పుకొంటారు· బడ్జెటు లోటు ఉన్నందువల్లనే సమస్యలు ఎదుర్కొనేందుకు సవరించక తప్పదని ముఖ్యమంత్రిగారు చెప్పారు· శ్రీ ఎన్·టి·రామారావు ప్రభుత్వం కూలిపోయడానికి వాళ్లు మధ్యం వికియదారులతో ఒప్పందం చేసుకొన్న ప్రకారం ముఖ్యమంత్రి ఈ నాటకం ఆడారని రాష్ట్రి వ్యాప్తంగా అందరికి తెలుసు· ముఖ్యమంత్రిగారు మండలానికి 2 లేక 3 షాపులకు పర్మిషన్ ఇస్తామని చెప్పారు· మధ్యనిషేధాన్ని నమ్మకంగా అమలుచేస్తామని అపరగాంధేయవాది అని ముఖ్యమంత్రిగారు మీటింగ్‌లో స్వయంగా చెప్పించుకొన్నారు· పబ్లిసిటీ కోసం 60 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది· ఆర్థిక లోటును పూడ్చడం కోసం ఈ రోజు సవరించకతప్పడం లేదని అన్నారు· రాష్ట్రంలో మద్యం మాఫియా గాంగ్స్ ఎక్కువగా ఉన్నందువల్ల అక్రమ మద్యం వ్యాపారం జరుగుతున్నందువల్ల ఈ చట్టాన్ని సవరణ చేయక తప్పడం లేదు·

మధ్యనిషేధాన్ని సడలించి కేవలం మండలానికి 2, 3 షాపులకు పర్మిషన్ ఇస్తామని ముఖ్యమంత్రిగారే స్వయంగా చెప్పడం జరిగింది. 6,925 షాపు పనిచేస్తున్నాయని చెప్పారు. అంటే మండలానికి 6,7 షాపు వస్తున్నాయి. ఇన్ని షాపులు ఒక మండలంలో వుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏవిధంగా వుంటాయి? ఒకసారి ఆలోచించండి. ఈ నాడు ఆంధ్రప్రదేశ్‌లో క్రైమ్ రేటు 159.4 శాతానికి పెరిగింది. సమాజాన్ని రక్షించవలసిన రక్షణ వ్యవస్థ బక్ష వ్యవస్థగా మారడానికి అవకాశం ఉన్నది దానికి కారణం మధ్యనిషేధం సడలింపు అనే విషయాన్ని ఒకసారి గుర్తు చేసుకోవాలి. లీగర్‌గా ఉన్న షాపులకు, ఇల్లీగల్‌గా ఉన్న షాపులకు సమస్య అనే విషయం పోయిన సారి వార్తా పేపర్లో ప్రకటించడం జరిగింది. దాని మీద ఇంతవరకు ఎంక్వైరీ లేదు. ప్రభుత్వం తాను చెప్పినటువంటి నియమాలను కూడా ఉల్లంఘించి ఇష్టం వచ్చినట్లు మద్యం షాపులకు లైసన్సులు ఇవ్వడం జరిగింది. మద్యం షాపు దగ్గరే పబ్లిక్‌గా గూండాలు నిలబడి త్యాగి ఆడపిల్లలు కాలేజీకి వెళుతూవుంటే వాళ్లను అసభ్యకరమైన మాటలతో వారిపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. చెన్నైలో కుర్రాళ్లు త్యాగి వచ్చి ఒక ఆడపిల్లను అల్లరి చేస్తే ఆ పిల్ల అక్కడక్కడే ఆత్మహత్య చేసుకొని చనిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో అత్యాచారాలు జరగడానికి మహిళలను అవమాన పర్చడానికి, మహిళలు ఆత్మహత్యలు చేసుకోడానికి రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించడానికి, పోలీసు వ్యవస్థ చిన్నాభిన్నం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువగా మధ్యం షాపులకు లైసన్సు ఇవ్వడమే అని ఈ సభ ముఖంగా నేను తెలియచేస్తున్నాను. ఈ బిల్లుకు సవరణ చేయడం తప్ప ఏమీ కాదు. సవరణను నేను కూడా హర్షిస్తున్నాను. ప్రభుత్వం మండలానికి 2 షాపులకు పర్మిషన్ ఇస్తామని చెప్పారు అదే విధంగా చేయండి అక్రమ మద్యం వ్యాపారులను కష్టడిలోకి తీసుకోండి. పూర్తిగా మేము నిషేధించమని చెప్పడం లేదు ఎక్కడా అక్రమ మద్యం వ్యాపారం లేకుండా చేయగల్గితే మేము కొంత సహకారం కూడా చేస్తాము. లేకపోతే రేపు ఎన్నికల్లో పేరు కూడా మిగలనటువంటి పరిస్థితి ప్రభుత్వం ఎదుర్కొంటోతుందని ఇది వాస్తవం అని చెబుతున్నాను.

శ్రీ డి.రమేష్‌బాబు (వరంగల్):– అధ్యక్షా, మధ్యం లైసన్సులు వద్దు అని చెప్పి వాలంటరీగా ఎవర్నైతే ముందుకు వస్తారో వాళ్లకి డబ్బు వాపస్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. మొదటిసారిగా టెండర్లు పెట్టినాము. టెండర్లు పెడితే చాలా తక్కువ మందికి లైసెన్సులు ఇచ్చినాము. టెండరు విధానం వల్ల ఎన్‌డిపి బాగా వస్తుందని ఉద్దేశ్యంతోటే ఫ్రీ లైసెన్సు ఇవ్వాలని అనుకొన్నాము. ఈ ఫ్రీ లైసన్సువల్ల వాస్తవంగా కొన్ని షాపు ఎక్కువ అయినాయి. ఈ విషయం ప్రభుత్వం గుర్తించి వాలంటరీగా ముందుకు వచ్చి లైసన్సు రద్దు చేసుకొంటారో వాళ్లకి మళ్లీ డబ్బు తిరిగి ఇచ్చివేస్తామని ఈ సభలో ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. కొంతమంది వాలంటరీగా డ్రాపు చేసుకొంటామని అంటే వాళ్లకి డబ్బు ఇవ్వాలని దాని మీద ఇవాళ చర్చ. దీనివల్ల గతంలో కంటే ఇప్పుడు కూడా ఎన్‌డిపి చాలా తగ్గింది. మనం గమనిస్తే నాన్ డ్యూటీ పెయిడ్‌కు సంబంధించి అక్రమ లిక్కర్ ఆంధ్రప్రదేశ్‌కు రాకుండా మనం అరకట్టగలిగాము ఇప్పటికైనా ఎవర్నైనా వచ్చి మాకు లైసెన్సు అక్కర లేదు సరండర్ చేస్తామని అంటే డబ్బు వాపస్ చేయడం ప్రభుత్వం యొక్క ధర్మం అని చెప్పి ఈ సందర్భంగా మనవి

చేస్తున్నాను· చాలా మంది నిరుద్యోగులు తెలియక లాభం వస్తుందని ఉద్దేశ్యంతోకి షాపు పెడితే లాస్ వస్తుంది· అట్లాండి వాళ్లకి ఈ సవరణ చాలా ఉపయోగంగా ఉంటుంది· దాని వల్ల ప్రభుత్వం మళ్లీ వాళ్లకు డబ్బు తిరిగి ఇస్తే వారు వేరే వ్యాపారం చేసుకొనేదానికి అవకాశం ఉంటుంది·

డా·జి·విజయరామారావు:– అధ్యక్షా, ఈ బిల్లు చాలా సింపుల్‌గా ఉన్నది· ప్రజల మనోభావాలకు, అభిష్టానికి అనుకూలంగా ఈ బిల్లు తీసుకురావడం జరిగింది· దేవాలయాలు స్కూల్సు ఉన్నచోట మద్యం షాపు ఎత్తివేయాలని ప్రజలు అడిగిన సందర్భంలో అక్కడ మద్యం షాపు కాన్సిల్ చేసి డబ్బు వాపసు· చేయడానికి ఈ బిల్లు ఉద్దేశించింది· ఈ రోజు మద్యనిషేధాన్ని పోడిగించడమా? లేదా? అనే విషయం మీద చర్చ జరగడంలేదు· ప్రభుత్వం నిజంగా ప్రజలు ఏది కావాలని అనుకొంటున్నారో వాళ్ల అభిష్టానికి కోర్కెలకు అనుకూలంగా ఈ బిల్లు తీసుకురావడంలో ప్రభుత్వం యొక్క నిస్పక్షపాతి వైఖరి కనపడుతోంది· కాని వచ్చిన ఇబ్బంది ఏమంటే ప్రజలు దేవాలయాల దగ్గర మసీదుల దగ్గర స్కూల్సు దగ్గర మద్యం వ్యాపారం వద్దు అంటున్నారు·

4·00 సా· | కాంగ్రెస్ పార్టీ సభ్యులు గాని, లేకపోతే మిత్రపక్షాల వాళ్ళుగాని, మద్య నిషేధం కంటిన్యూ చేద్దామంటే యిబ్బందికరంగా వుందని అన్నారు లైసెన్సు ఫీజు వాపసు యిస్తున్నామంటే అదీ యిబ్బందిగా వుందని అంటున్నారు· పూర్తిగా నిషేధం వద్దని, లేకపోతే లైసెన్సులను క్యాన్సిల్ చేస్తే బాగుంటుందా? ఏదీ చెప్పలేని పరిస్థితి వుంది· అధ్యక్షా, ఈ బిల్లులో చర్చించేందుకు ఏమాత్రం స్కోపు లేదు· ఇది చాలా సింపుల్ బిల్లు, గవర్నమెంట్‌యొక్క పని తీరును ప్రతిబింబించే విధంగా వుంది· కాబట్టి అందరూ ఏకగ్రీవంగా దీన్ని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ డి·నాగేందర్:– స్పీకర్ సార్, గతంలో మీరు ఈమద్య నిషేధ బిల్లును పెట్టే సమయంలో, దీనివల్ల కొన్ని యిబ్బందులు వస్తాయని మాపార్టీ తరపున అదేవిధంగా మీ మిత్ర పక్షాలు కూడా చెప్పడం జరిగింది· అదే పొరపాటు యిపుడు చేస్తున్నారని చెబుతున్నాం· గతంలో కొన్ని సందర్భములో మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఏది ఏమైనా సరే మేము త్యాగాలు చేయడానికి సిద్ధంగా వున్నాం, ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని కొనసాగిస్తామని స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది· ఓపెన్ లైసెన్సింగ్ నిస్పంను పెట్టి అదరాబాదరాగా షాపులను అనుమతించారు· గతంలో బిల్లును సభలో పెట్టేటపుడు దేవాలయాలు· మసీదులు, చర్చీలు లేదా కళాశాలలు పాఠశాలల దగ్గర షాపులను పెట్టడానికి అనుమతించమని స్పష్టంగా చెప్పడం జరిగింది· మీపార్టీతానికి సంబంధించి (డెప్యూటీ స్పీకర్ ఉద్దేశించి)

నంద్యాలలో కొన్ని విషయాలు మాదృష్టికి వచ్చాయి, ఈపాటికి మీదృష్టికి కూడా వచ్చివుంటాయి అక్కడ ల్సెసెన్సులు వుండి నడిపిస్తున్నారో లేకుండా నడిపిస్తున్నారో మాకు తెలియదు. ఇటీవల నంద్యాల ఏరియాలో 30 షాపులకు సంబంధించి ల్సెసెన్సులను రద్దు చేయడం జరిగింది. దేవాలయాలు, మసీదులు అదేవిధంగా కళాశాలల ప్రక్కన వున్నాయనే ఉద్దేశ్యంతో ఆవిధంగా ల్సెసెన్సును రద్దు చేశారు. అయితే ఒక మూడు, నాలుగు షాపులకు సంబంధించి కోర్టు ఆర్డర్స్ ద్వారా తిరిగి ల్సెసెన్సులను తెచ్చుకున్నారు. మిగతా షాపుల విషయం మీదృష్టిలో వుండవచ్చు.

ఎక్సైజ్ వాళ్ల పరిశీలన లేకుండా దేవకుమార్ అనే వ్యక్తి అక్రమంగా కార్యకలాపాలను కొనసాగిస్తున్నాడు, అధికారులను తన సొంత విషయాలకు వాడుకుంటున్నాడు. మీకు కూడా ఈ విషయం గురించి తెలిసే వుంటుంది. అక్కడ జోషఫ్ అనే సబ్ ఇన్స్పెక్టర్ వున్నారు, అతను పూర్తిగా, విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాడు. ఎక్సైజ్ వాళ్లు పరిశీలన్ యిచ్చినా, యివ్వకపోయినా మాకు అభ్యంతరం లేదు. నిరుద్యోగుల్సెన యువకులకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో ఈ విధంగా ల్సెసెన్సులు యిస్తున్నామని ఒక సందర్భంలో మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చారు. నా నియోజకవర్గంలో కాలేజీ దగ్గర ఒక వైన్ షాపు వుంది. ఈ విషయం గురించి ఎక్సైజ్ కమిషనర్‌కు చెప్పాను. మంత్రిగారి దృష్టికి కూడా తీసుకొచ్చాను, అయితే ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నేను మంత్రిగారిని రిక్వెస్ట్ చేసేదేమంటే బిల్లు పెట్టే సమయంలో సముచితమ్సెన నిర్ణయాలు తీసుకోకుండా ఆదరాబాదరాగా ప్రవేశపెడితే మీకు చెడ్డపేరు వస్తుంది, కేవలం అధికారులు లాభం పొందడానికె మీరు బిల్లులను పెడితే మాకెటువంటి అభ్యంతరం లేదు. మీకున్నటువంటి మంచి పేరును పోగొట్టుకుంటామంటే కూడా మాకు అభ్యంతరం లేదు. ఈ బిల్లును మీరు ఉపసంహరించుకోవాలి. బిల్లులను ప్రవేశపెట్టేముందు సమగ్రంగా ఆలోచించి పెట్టాలి. ఈ బిల్లును ఎవరిని ఉద్ధరించడానికి పెట్టారో మాకు అర్థం కావడం లేదు. మీరు మొట్టమొదటిసారిగా సంపూర్ణ మద్యనిషేధాన్ని పెట్టినపుడుగాని, తర్వాత సడలించినపుడుగాని ఎంతోమంది ఇబ్బందులు పడ్డారు. కాబట్టి ఆదరాబాదరాగా నిర్ణయాలు తీసుకోకుండా ఆలోచించి చేయండి, లేకపోతే మీకు చెడ్డపేరు వస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.సుబ్బరాజు:- అధ్యక్షా, మేము మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని అమలుచేయాలని చేపట్టిన ఉద్యమాలలో వున్నాము, తర్వాత మీరు నిషేధాన్ని సడలించినపుడు కూడా ఆ విషయాన్ని మేము వ్యతిరేకించాం. ఈ బిల్లులో ఒక ప్రత్యేకమ్సెన అంశం ఒకటి వుంది. ఇందులోని కొన్ని అంశాలను అభినందించవలసిన అవసరం వుంది. అక్రమంగా వైన్ షాపులను నిర్వహించకుండా చర్యలు తీసుకుంటున్నామని అంటున్నారు. అయితే యింకా పెద్ద సంఖ్యలో అటువంటి షాపులున్నాయి, వాటిమీద కూడా చర్యలు తీసుకోండి. దేవాలయాలు, విద్యాసంస్థలు మసీదుల సమీపంలో షాపులను పెట్టకూడదని

చెప్పారు. కొన్ని వందల షాపులను ఈకారణంగా రద్దు చేయడం జరిగిందనీ చెబుతున్నారు చట్టానికి విరుద్ధంగా కొన్ని షాపులకు అనుమతి యిచ్చారు, ఏకారణం చేత అవెధంగా అనుమతి ఇవ్వడం జరిగింది? వివరాలు తెలుపవలసిన అవసరం వుంది.

4.10 సా. | భవిష్యత్తులో కూడా దానిని ఖచ్చితంగా పాటిస్తారా అని అడుగుతున్నాను. ఇప్పుడు దామాషా మీద లైసెన్స్ రుసుమును వాపసు చేయాలని నిర్ణయించారు. దామాషా అంటే ఎంత శాతమో స్పష్టం చేయలేదు. ఎక్సయిజ్ పోలీసులు ఎక్కువ షాపుల దగ్గర అనేక రకాలైన అవినీతికరమైన కార్యకలాపాలు చేస్తున్నారు. ఎక్సయిజ్ పోలీసులే కాదు కొన్ని పట్టణాలలో, నగరాలలో పోలీసు శాఖ వారు విచ్చలవిడిగా షాపుల దగ్గర నెలకింత అని వసూలు చేస్తున్నారు. దీనిని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నేషనల్ హైవేల మీద మూస్తున్నాము. అక్కడ బార్ షాపు ఉండదు. కాని అక్కడ చిన్న చిన్న హోటళ్లలో కూడా డబ్బు తీసుకుని మద్యం సరఫరా చేసే పరిస్థితి ఉంది. అటువంటి అక్రమ పద్ధతులను అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె.హరీశ్వర రెడ్డి:– అధ్యక్షా, ఈ బిల్లులో పొందుపరిచిన ప్రకారం ఎవరైనా స్వచ్ఛందంగా లైసెన్సు వాపసు చేస్తే వారికి డబ్బు వాపసు చేయవచ్చు. మద్య నిషేధం గురించి కొంతమంది మాట్లాడారు

(అంతరాయం)

రెండు సంవత్సరాల తరువాత, సాయంత్రం కాగానే ఫీర్స్ చెప్పేవారు మధ నిషేధం గురించి మాట్లాడుతున్నారు దేవాలయాల దగ్గర కాని, మసీదుల దగ్గర కానీ మద్యం దుకాణాలు ఉంటే వాటి లైసెన్సులు రద్దు చేస్తామని అన్నారు. అది మంచిదే అయితే కొన్ని ఫైవ్ స్టార్, త్రీ స్టార్ హోటల్స్‌కు టూరిజం డెవలప్‌మెంట్ పేరుమీద లైసెన్సులు ఇచ్చారు. ఆ హోటల్స్ దేవాలయాలకు, మసీదులకు, స్కూళ్లకు దగ్గరగా ఉంటే అటువంటి వారిని బలవంతంగా లైసెన్సులు రద్దు చేయకుండా వారికి నచ్చ చెప్పాలి. వారు ఎంతో డబ్బు ఖర్చుపెట్టి ఆ హోటళ్లను పెట్టివుంటారు. అటువంటి వాటిని బలవంతంగా రద్దు చేయడం సమంజసం కాదు. నిజానికి మద్యం దుకాణాలు ఎక్కువైన మాట వాస్తవం వాటిని తగ్గించాలి. మేము దీనిని బలపరుస్తున్నాము. ఎక్సయిజ్ అధికారులు కొలతలు పెట్టి షాపువారిని ఇబ్బంది పెడుతున్నారు. ఫైవ్‌స్టార్, త్రీస్టార్ హోటళ్లవారిని కూడా ఇబ్బంది పెడుతున్నారు. అవి టూరిజం క్రిందకు వస్తాయి కాబట్టి, స్వచ్ఛందంగా వాపసు చేస్తే అటువంటి వాటికి డబ్బు వాపసు చేయండి. ఈ బిల్లును సమర్థిస్తూ దీనిని పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి.గోవింద నాయక్:– స్పీకర్ సర్, మద్య నిషేధ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లును సమర్థిస్తూ షాప్‌హోల్డర్స్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా అమెండ్‌మెంట్ తీసుకువస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. దీనిపై నేను రెండు సూచనలు చేస్తున్నాను. ఏజన్సీ ఏరియాలో షెడ్యూలు 5, 6 ప్రకారం గిరిజనేతరులు గాలి పీల్చుకునే అవకాశం లేకుండా గిరిజనులకు మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింది. దాని ప్రకారం ఏజన్సీ ఏరియాలో డి.ఓ. 30 మేరకు పి.టి.డి.ఎల్. అవ్వల్ కమిటీలో ఏదైనా ఈ షాప్స్‌కు కూడా వారిని నియమించాలని ఉంది. గిరిజనేతర ఏజన్సీ ఏరియాలో షాపులు ఇవ్వడం గిరిజనులకు కొద్దిగా ఇబ్బంది కలుగుతుంది. దీనిని ప్రభుత్వం తప్పకుండా పరిశీలించి, అవకాశం కల్పించాలని కోరుతున్నాను. గిరిజనులకు ఇప్ప పూల సారా కాచుకొని త్రాగే అవకాశం ఉంది. ఈ బిల్లు తరువాత వారికి ఆ అవకాశం పోకుండా గిరిజనుల తాండాలపై ఎక్సయిజ్ పోలీసులు దాడి చేసి ఇబ్బంది పెట్టకుండా చూడాలి. దయచేసి దీనిని తప్పకుండా దృష్టిలో ఉంచుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గిరిజనులకు ఈ అవకాశం కల్పిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– అధ్యక్షా, ఇందులో మళ్లీ అధికారుల అవినీతికి అవకాశం కల్పిస్తున్నారు. ఈ ఎక్సయిజ్ పాలసీ ప్రకారం హైదరాబాదు లాంటి పెద్ద నగరాల నుండి చిన్న చిన్న నగరాలు, పట్టణాలలో స్కూళ్లు, చర్చిలు, గురుద్వారాలు తదితర ప్రాంతాలలో ఇవ్వకూడదని నిర్ణయం తీసుకున్నారు. కాని ఈ మధ్య కాలంలో ఇచ్చారు. మీరు ఏదో తొందరపాటుతో స్పెసిఫిక్ గ్రైడ్‌లైన్స్ ఫిక్స్ చేయకపోతే మళ్లీ ఇవి అవినీతి అధికారులకు అవకాశం కల్పించేవిధంగా ఉంటుంది. కర్నూలు జిల్లాలో అధికారులు కొలతలు పెట్టి విచ్చల విడిగా చేస్తున్నారు. మీరు స్పెసిఫిక్‌గా గ్రైడ్‌లైన్స్ ఫిక్సప్ చేయకపోతే మున్ముందు చాలా ఇబ్బందులు వస్తాయి. అధికంగా లైసెన్సులు ఇచ్చారు కాబట్టి వాపసు తీసుకుంటున్నారు. మేము మంచి నిర్ణయం తీసుకుంటే మీరు తప్పు పడుతున్నారని మమ్మల్ని అంటున్నారు. మీరు రెండుసార్లు పొరపాటు చేశారు. మద్యనిషేధం విధించేటప్పుడు తొందరపడకుండా చేయండి అని మేము చెబితే వినకుండా అప్పుడు తప్పు చేశారు. మా ప్రభుత్వం కాని, మీ ప్రభుత్వం కాని టాడే ట్యాపర్స్ కోపరేటివ్ సొసైటీ విషయంలో ఆదరాబాదరాగా వ్యవహరించి వారికి న్యాయం జరగలేని విధంగా రెండు ప్రభుత్వాలు నిర్ణయం చేశాయి. టాడే ట్యాపర్స్ కోపరేటివ్ సొసైటీల విషయంలో రెండవ సారి 30 శాతం అధికంగా విధించి మీరు అన్యాయం చేస్తున్నారు. దానివల్ల మొత్తం రాష్ట్రంలో ఈరోజు రు.42.84 కోట్ల ఆదాయం వస్తుంది. ఒక్క హైదరాబాదులోనే రు.24.21 కోట్లు వస్తుంది. మీ ప్రభుత్వం 30 శాతం పెంచి వారిని ఇబ్బంది పెడుతున్నారు. కోపరేటివ్ సొసైటీల ద్వారా అమ్మకాలు సాగించడానికి మీ ఖజానా నిండితే చాలని అనుకుంటున్నారు. ఆ సొసైటీల విషయంలో పెంచిన 30 శాతాన్ని ఉపసంహరించాలి. అంతేకాకుండా హైకోర్టు కూడా ఒక సంవత్సరాన్ని దామాషాగా తీసుకోమని చెబితే మీరు తొమ్మిది మాసాలే తీసుకున్నారు.

ఇదివరకు శ్రీ గాదె వెంకటరెడ్డి గారు ఎక్సయిజ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు వారికి నష్టం వచ్చేటట్లు ఆదరాబాదరాగా చేయలేదు. వారి సంసూలను పిలిపించి మాట్లాడారు. మంత్రులతో ఒక ఉప సంఘాన్ని వేసి నిర్ణయం తీసుకున్నారు. కాని మీరు ఎన్నికలప్పుడు ఒక మాట, ఎన్నికలు అయిపోయిన తరువాత ఒక మాట మాట్లాడుతున్నారు. మద్య నిషేధం విషయంలో ఒక మంచి నిర్ణయం తీసుకోండి. కాని మీరు అవినీతికి అవకాశం కల్పించేటట్లు చట్టాలను తీసుకువచ్చారు. చట్టాలను తీసుకువస్తారు. ఉపసంహరించుకుంటారు. మళ్లీ సవరణలు చేస్తారు. మేము ఇచ్చే సూచనలు దయచేసి మనసులో పెట్టుకోండి. దేవేందర్ గౌడ్ గారు కూడా ఎక్సయిజ్ మినిస్టర్‌గా కొంతకాలం పనిచేశారు. గ్రామీణ ప్రాంతాలలో టాడీ షాప్స్ వారిని ఇబ్బంది పెడుతున్నారు. కాబట్టి ఈ ఐ.ఎం.ఎఫ్.ఎల్ విషయంలో గాని, కోపరేటివ్ సొసైటీల విషయంలో గాని, అధికారులు చెప్పినవిధంగా ఇల్లీగల్ యాక్టివిటీస్ పెరిగేటట్లుగా నిర్ణయం తీసుకోవడం మంచిది కాదు. ఈ శాసన సభలోనే ఎంతోమంది తెలుగుదేశం శాసనసభ్యులు ఇల్లిసిట్ వ్యాపారం చేస్తున్నారని పెడితే మీరు కనీసం వారిపైన చర్య తీసుకోలేదు. దానివల్ల ప్రభుత్వం పైన ప్రజలకు నమ్మకం పోతుంది. ప్రజాప్రతినిధులంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. ఈ సవరణ విషయంలో గ్రేడ్‌లెన్స్ సక్రమంగా ఫిక్స్ చేయాలని కోరుతున్నాను. టాడీ కోపరేటివ్ సొసైటీల విషయంలో కూడా ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

4.20 | శ్రీ ఎన్.రఘురాం:– అధ్యక్షా, ఈబిల్లు మీద చాలామంది గౌరవసభ్యులు
ప్రా | మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేషన్‌ను పార్షియల్‌గా లిఫ్ట్ చేసి ఈనాటికి రెండు సంవత్సరాలు అవుతోంది. ఈ పాలసీ గురించి అందరికీ తెలుసు. మొదట విస్తృతంగా అమలు చేశాం, తర్వాత సంపూర్ణంగా నిషేధించడం జరిగింది. ఈ రెండు విధానాలు మంచి ఫలితాలు యివ్వాలనే ఉద్దేశ్యంతో కొంతమేరకు రీస్ట్రిక్ట్ చేస్తూ ఆచరణకు దగ్గరగా వుండే విధానాన్ని తీసుకరావాలనే ప్రయత్నంతో పార్షియల్‌గా లిఫ్ట్ చేయడం జరిగింది. ఈ పద్ధతిలో కొన్ని లోపాలు యిబ్బందులు ప్రభుత్వ దృష్టికి రావడం జరిగింది. వాటిని సవరించాలనే ఉద్దేశ్యంతో ఎన్.డి.పి. మరియు ఐ.డి.ను కంబ్రోలు చేయాలనే ప్రయత్నంతో, అక్రమాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం ఈ ఓపెన్ లైసెన్సింగ్ సిస్టంను తీసుకరావడం జరిగింది ఇందులో ఎ.బి.సి.డి. కేటగిరీస్‌కు సంబంధించి ఇంపోర్ట్స్ బ్యాన్ చేశాం. గతంలో బయటి రాష్ట్రాల నుంచి అథరైజ్డ్‌గా కొన్ని లోడ్లు, అనాథరైజ్డ్‌గా మరి కొన్ని లోడ్లు వస్తున్నాయనే ఉద్దేశ్యంతో లోకల్‌గా ఈ లిక్కర్‌ను తీసుకరావాలనే ఉద్దేశ్యంతో ఈనాడు మేము ఈ పాలసీని తీసుకొని వచ్చాము. అంతేగాకుండా డ్యూటీని కూడా రేషనలైజ్ చేశాం. వీలైనంతవరకు డ్యూటీని రేషనలైజ్ చేయడం ద్వారా ఈ సంవత్సరం ఎన్.డి.పి.ను చాలావరకు అరికట్టగలిగాము. గతంలో వున్నటువంటి లోపాలను సవరించుకుంటూ వచ్చాము. ఓపెన్ లైసెన్సింగ్ సిస్టంలో షాపుల సంఖ్య మనం అనుకున్న దానికన్నా విస్తృతంగా, ఎక్కువగా యివ్వడం జరిగింది.

అక్కడక్కడ చాలా జిల్లాల్లో అభిలషణీయమైన సంఖ్య కన్నా ఎక్కువగా వుండడం జరిగింది· ఈవిషయాన్ని ప్రభుత్వం కూడా గుర్తించింది· గత శాసనసభలో యిది చర్చకు వచ్చింది· ఎప్పటికప్పుడు లోపాలను సవరించుకుంటూ, ప్రజలకు ఉపయోగకరంగా వుండే విధంగా విధానాలను తీసుకరావలసిన బాధ్యత ప్రజాప్రభుత్వం మీద వున్నది· అదిశలోనే మేము ప్రయత్నిస్తున్నాము· ఆ ప్రయత్నంలోని భాగంగానే మేము ఈ సవరణను తీసుకరావడం జరిగింది· పబ్లిక్‌కు అసౌకర్యం కలిగించే విధంగా వుండే షాపులను పబ్లిక్ పీస్‌కు అటంకంగా వుండే ప్రాంతాలలో యిచ్చినటు వంటి షాపులను చాలావరకు తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఈవిధానాన్ని తీసుకున్నాము· ఈ వ్యాపారంపట్ల క్రేజ్ వుండి లైసెన్సులు తీసుకున్నవారుగాని, లేకపోతే వ్యాపారం చేయాలని యిష్టం లేని వారు లైసెన్స్ రద్దుకు ముందుకు వస్తే వారిని అనుమతించడం జరుగుతోంది· ఆవిధంగా 1404 షాపులకు సంబంధించి లైసెన్స్ విత్‌డ్రాకు అనుమతి యివ్వడం జరిగింది· క్రింది స్థాయి అధికారుల వల్ల గాని· వారు చేసిన తప్పుల వల్ల గాని, యింటెన్షనల్‌గా గాని రూల్·6ను ఉల్లంఘించడం జరిగింది· రూల్·6 ను ఉల్లంఘించిన 900 షాపులను గుర్తించడం జరిగింది· దీన్ని పూర్తిగా రద్దు చేయాలనే ఉద్దేశ్యంతో షాపుల లైసెన్స్ ఫీజును దాని దామాషాగా వారు వ్యాపారం చేసిన కాలాన్ని మినహాయించి, బ్యాంక్ గ్యారంటీతో వెనక్కు యివ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది· దానికి అనుగుణంగా ఈరోజు సవరణ తీసుకరావడం జరిగింది· అక్రమ వ్యాపారాలు చేసే వారి మీద ఏమి చర్యలు తీసుకున్నారని అడిగారు· క్రింది స్థాయి అధికారులు సరిగా పట్టించుకోనందున ఈవిధంగా జరిగింది· దీనికి సంబంధించి వారినుంచి ఎక్స్‌ప్లనేషన్ కాల్ ఫర్ చేయడం జరిగింది· ఇప్పటికే ఒక ఇన్స్‌పెక్టర్‌ను సస్పెండ్ చేశాము· యింకా కొన్ని కేసులు ప్రాసెస్‌లో వున్నాయి·

అక్రమ మద్యాన్ని గురించి చాలామంది సభ్యులు అడిగారు· దీన్ని అనుమతించకూడదు· తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఈరోజు మనం ఈ సిస్టంను తీసుకొచ్చాము· పోయిన సంవత్సరానికి ఈ సంవత్సరానికి చాలావరకు తగ్గింది· చాలా జిల్లాల్లో ఎన్·డి·పి·టిక్కర్ వస్తున్న మాట నిజమే· దాన్ని అరికట్టడానికి అధికారులను ఆదేశాలు యివ్వడం జరిగింది· కమీషనర్‌గాని, నేనుగాని చాలా జిల్లాలకు వెళ్లాం, యిటీవల రాయలసీమకు వెళ్లాను· కమిషనర్‌గారు చాలా జిల్లాలకు వెళ్లడం జరిగింది· ప్రతి జిల్లాలో అధికారుల పరిస్థితిని సమీక్షించి, అక్రమ మద్యాన్ని నిరోధించాలనే ఉద్దేశ్యంతో చర్యలు తీసుకోవడం జరుగుతోంది·

గౌరవసభ్యులు నాగేందర్‌గారు మాట్లాడుతూ నంద్యాలలో అధికారులు వారి యిష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ రూల్స్‌ను ఆధారం చేసుకొని చాలా ఇబ్బందికరమైన పరిస్థితులను సృష్టిస్తున్నారని చెప్పారు· ఈవిషయం గురించి ఎంక్వైరీ చేయమని నేను కమిషనర్ గారిని ఆదేశిస్తాను·

కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతూ, దేవాలయాలకు, కాలేజీలకు పాఠశాలలకు 100 మీటర్ల లోపున్న షాపులకు సంబంధించి అడిగారు· కొంతమంది రూల్–6ను ఉల్లంఘించడం జరిగింది· అవిధంగా ఉల్లంఘించిన షాపులు దాదాపు 930 వున్నాయి· జిల్లాల్లో క్రింది స్థాయి అధికారులు సరిగా మెజర్ చేయలేదని సర్కిల్ ఇన్స్పెక్టర్స్, ఎక్సైజ్ సూపరింటెండెంట్స్ సరిగా మెజర్ చేయలేదని లైసెన్స్దారులు విజ్ఞప్తి చేస్తే మళ్లీ వాటిని మెజర్ చేయడం జరిగింది· రీమెజర్ చేసిన షాపులు 71 దాకా వున్నాయి· రీమెజర్ చేసిన సమయంలో అక్కడ రూల్–6 ఉల్లంఘించబడలేదని నిర్ధారణ అయితే ఆ షాపులను తిరిగి అనుమతించడం జరుగుతోంది· ఇంకా ఏవయినా పర్టిక్యులర్ ఇష్యూస్ వుంటే, వాటిని నాదృష్టికి తేసుకొచ్చినట్లయితే ప్రత్యేకంగా అసిస్టెంట్ కమిషనర్ను పంపి రీమెజర్ చేసి యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను·

శ్రీ ఆర్·దామోదర్రెడ్డి (తుంగతుర్తి):– నంద్యాల విషయంలో ఏమి చర్యలు తీసుకున్నారో మంత్రిగారు స్పష్టంగా చెప్పలేదు·

శ్రీ ఎన్·రాఘురాం:– నేను చాలా స్పెసిఫిక్గా చెబుతున్నాను· నంద్యాలలో వున్నటువంటి ఎక్సైజ్ అధికారుల్లో ఎస్·ఐ·ఎ·ఇ·ఎస్·లుగాని ఇ·ఎస్·లుగాని ఎవర్నైనా సరే, రూల్స్కు విరుద్ధంగా లేకపోతే రూల్స్ను అడ్డం పెట్టుకొని వారి యిష్టం వచ్చినట్లు ప్రవర్తించివుంటే, వెంటనే ఎంక్వైరీ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను· ఎంక్వయిరీ మేరకు వారి తప్పు ప్రూవ్యితే వారిని 4·30 | వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుంది· వారేశ్వర రెడ్డిగారు స్టార్ హోటల్స్కు సా· || సంబంధించి అడిగారు· త్రీస్టార్, 4 స్టార్, ఫైవ్స్టార్ హోటల్స్కు అనుమతించడం జరుగుతోంది· దీనికి ఈ సంవత్సరం తేసుకొన్న పాలసీలో పొల్యూషన్ నిబంధన ఉన్న కారణంగా కర్నూలు, కడప లాంటి ప్రాంతాలలో ఈ పొల్యూషన్ నిబంధనకు అనుగుణంగా 500 మీటర్ల లోపు టెంపుల్స్ వుండవద్దనే నిబంధన ఉంది· ఆ మేరకు అనుమతించడం లేదని తెలియజేస్తున్నాను· ఈ ఎమెండ్మెంట్ను అందువలననే తీసుకొని రావడం జరిగిందని తెలియజేశాను· దీనివలన సుమారు 1404 షాపులు విత్డ్రా చేసిన కారణంగా రూల్ 6 క్రింద సుమారు 20 కోట్ల వారు కట్టిన లైసెన్సు ఫీజు తిరిగి ఇవ్వడం జరిగిందని సభదృష్టికి తెస్తున్నాను· తప్పుడు కొలతలకు బాధ్యలయిన అధికారులపై చర్య తీసుకోవడం జరుగుతుంది· ఇంకా దీనిని మనం డీటెయిల్డ్గా చర్చించడానికి దీనికి సంబంధించి చాలా కేసులు కోర్టులో పెండింగ్లో వున్నాయి· వాటిపై ఈరోజో రేపో జడ్జిమెంట్ వస్తుంది· ఇంతకుమించి లోతుగా మాట్లాడితే దీని ప్రభావం వాటిపై ఉంటుందని మనవిచేస్తూ, ఈ ఎమెండ్మెంట్ను ఆమోదించవలసిందిగా సభను కోరుతున్నాను·

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి:- స్పీకర్‌సార్, నేషనల్ హైవేల పైన కొన్ని లీక్కర్‌షాపులను అనుమతించడం జరిగింది. దీనివలన నేషనల్ హైవేలపై యాక్సిడెంట్స్ అయ్యే ప్రమాదం ఉంది. వాటికి లైసెన్స్ ఇచ్చినవి క్యాన్సిల్ చేస్తారా? హోటల్స్‌లో గానీ టూరిజం డిపార్ట్‌మెంట్ ద్వారా గానీ షాపులు వున్నవాటిని రద్దు చేస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.రఘురాం:- నేషనల్ హైవే మీద విలేజ్ ద్వారా, పట్టణం ద్వారా వెళ్లే ప్రాంతం కాకుండా మిగిలిన చోట వుంటే తీసివేయడం జరుగుతుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- గౌరవ మంత్రిగారికి తెలుసు. స్కూల్స్ మందిరాలు, మసీదులు, ఇతర పవిత్ర స్థలాల వద్ద లైసెన్సులు ఇవ్వడం జరిగింది. వాటికి రికమెండ్ చేసిన వ్యక్తులను గుర్తించి ఎందుకు చర్య తీసుకోలేదు? ఇప్పటివరకు ఈ విషయంలో ఎంతమంది అధికారులను సస్పెండు చేశారు? ఇది 4 నెలల నుండి జరుగుతోంది. ఇప్పటివరకు ఎంతమందిపై చర్య తీసుకొన్నారు?

శ్రీ ఎన్.రఘురాం:- నేను ఇది సభదృష్టికి తెచ్చాను. లైసెన్సుల విషయంలో రూల్ 6ను అతిక్రమించి కొలతలు తప్పు వేసి చూపించిన వారిపైన యాక్షన్ ఇనిషియేట్ చేశాము ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరును సస్పెండ్ చేశాము. మిగిలిన వారిపై కమీషనర్‌గారు చర్య తీసుకొంటున్నారు అని సభదృష్టికి తెస్తున్నాను.

Mr. Deputy Speaker:- The Question is:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 1998" be taken into Consideration.

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Clause-

Mr.Deputy Speaker:- I will put the Clauses to vote. There are no amendments to clause - 2, 1, Enacting formula and long title and they are before the House.

Now, the Question is:

"Clauses 2,1, Enacting formula and long title do stand part of the Bill".

(Pause).

The Motion was adopted and Clauses 2,1 Enacting Formula and long title were added to the Bill.

Sri N.Raghuram:- Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 1998", be passed.

Mr.Deputy Speaker:- Motion moved.

Now, the Question is:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 1998", be passed.

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- అధ్యక్షా, జనాభా ప్రాతిపదికగా షాపులు పెట్టామని చెబుతున్నారు. జనాభా ఎక్కువ ఉన్నచోట ఒక షాపు తీసుకొని దానికి దగ్గరగా వున్నచోట మరొక షాపు తీసుకొని ఆదాయం తక్కువ వచ్చే షాపును మూసివేస్తున్నారు. దీనివలన ప్రభుత్వ బొక్కసానికి నష్టం వచ్చే అవకాశం ఉంది కాబట్టి పరిశీలిస్తారా?

శ్రీ డి.రాజగోపాల్:- సార్ 4.00 గంటలకు సెమినార్ వుంది. హౌస్ ఎడ్జర్న్ చేయండి.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, పంచాయతీ రాజ్, మునిసిపాలిటీ బిల్స్ వున్నాయి. దాని తరువాత హౌస్‌ను ఎడ్జర్న్ చేయండి.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సెమినార్‌కు పోవాలి సార్. ఎడ్జర్న్ చేయండి.

డా. కోడెల శివప్రసాద్ రావు:- అధ్యక్షా, ఈ బిల్లు 5 నిముషాల కంటే మించదు. చాలా చిన్న బిల్లు. రేపు ఇంకా చాలా బిజినెస్ ఉంది. ఇందులో కాంట్రవర్సీ లేదు. డిస్కషన్ కూడా పెద్దగా వుండదు.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- రేపు కూర్చొని అన్నీ పాస్ చేసుకొందాము

శ్రీ సిపాచ్· రాజేశ్వరరావు:- కృష్ణ అయ్యర్‌గారు సెమినార్‌కు వచ్చారు· మర్యాదగా ఉండదు· ఎడ్జర్న్ చేయండి·

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- కావాలంటే సెమినారు అయిన తరువాత కూర్చుందాము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అయితే ముందు మోషన్స్ మూవ్ చేయించుదాము· వారిని మూవ్ చేయనివ్వండి·

1998, ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ (రెండవ సవరణ) బిల్లు

(ఎల్·ఎ·బిల్లు 25/1998)

Dr.Kodela Siva Prasada Rao:- Sir, with your permission, I beg to move;

"That the Andhra Pradesh Panchayat Raj (Second Amendment) Bill, 1998", be taken into Consideration."

Mr.Deputy Speaker:- Motion Moved.

Sri Kodela Siva Prasada Rao:- Sir, may I permitted to brief about the Bill.

(Interruption)

Dr.D.L. Ravindra Reddy:- Sir, we have already exceeded 4.30 PM. We have already exceeded Seminar time by half-an-hour. Please adjourn the House.

Mr.Deputy Speaker:- The House is adjourned to meet again at 9.00 AM tomorrow.

(The House then adjourned at 4.37 PM to meet again at 9.00 AM on Tuesday, the 28th of July, 1998)

పేజి.

10. ప్రభుత్వ బిల్లు: 306
(i) 1998, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛనుల చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు(మూడవ సరవణ)కమోదించబడినది)

11. సభాసమక్షంలో ఉంచిన పత్రములు 312

12. లైబ్రరీ కమిటీ నివేదిక సమర్పణ 313

13. సభాకార్యక్రమము: 313

14. ప్రభుత్వ బిల్లులు : 316
(ii) 1998, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 23/98) (ఆమోదించబడినది)
(iii) 1998, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (రెండవ సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 25/1998).